సూర్య 19వ వసంతంలోకి ...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ https://www.suryaepaper.com
మంగళవారం | 10 ఫిబ్రవరి 2026 | హైదరాబాద్
సంపుటి 19 | సంచిక 111
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, మాఘ మాసం బహుల పక్షం, అష్టమి ఉ.7.27 విశాఖ ఉ.8.15, వర్జ్యం మ.12.39 నుంచి 2.26 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.51 నుంచి 9.36 వరకు తిరిగి రా.10.57 నుంచి 11.48 వరకు

## సాంకేతికతకు బానిసలు కావద్దు



- ఏఐతో ఉద్యోగాలు పోతాయన్న భావన సరైనది కాదని హితవు
- సరిగ్గా వినియోగించగలిగితే ఏఐతో ఎన్నో అద్భుతాలు
- మన సమీపంలో ఉన్న ప్రాంతాల విశిష్టతను తెలుసుకోవాలి
- అది మీ భవిష్యత్తులో ఎంతో ఉపయుక్తం-అత్యవసరం
- దేశ భవిష్యత్ గురించి ఆలోచిస్తున్న నేటి తరం విద్యార్థులు
- విధేయత, నిబద్ధతతో పనిచేయాలి నిలకడగా సరైన పని చేయడమే నిజమైన నాయకత్వం
- పరీక్ష పే రెండో ఎడిషన్‌లో విద్యార్థులతో ముచ్చటించిన ప్రధాని మోడీ

టెక్నాలజీ మనం పనిచేసే విధానాన్ని మారుస్తుందని, దాన్ని అర్థం చేసుకుని అవసరానికి తగినట్లుగా వినియోగించుకోవాలని ప్రధాని మోదీ తెలిపారు.
అంతేగానీ, సాంకేతికతనే మిమ్మల్ని బానిసలుగా మార్చుకునే పరిస్థితికి వెళ్లొద్దని సూచించారు. 'పరీక్షా పే చర్చ' రెండో ఎడిషన్‌లో భాగంగా పలువురు విద్యార్థులతో ప్రధాని ముచ్చటించారు. ఈ సందర్భంగా కెరీర్ పురోగతికి సంబంధించి వారికి విలువైన సూచనలు చేశారు. విద్యార్థుల సందేహాలు తీర్చారు. ఏఐతో ఉద్యోగాలు పోతాయన్న భయాలు నిజమైనవికావని సాంకేతికత మన పనితీరును మెరుగుపరుస్తుంది. దాన్ని సరిగ్గా వినియోగించుకుంటే ఏఐకి విద్యార్థులు భయపడాల్సిన పనిలేదు. టెక్నాలజీతో ఎలా పనిచేయాలన్నది నేర్చుకోవడం చాలా ముఖ్యమన్నారు.

6లో

## మీ భవిష్యత్ మీ చేతుల్లోనే

- అభివృద్ధి కాముకులు కాంగ్రెస్‌కు ఓటేయాలి
- మన మోరీ తీయడానికి మోడీ రాడంటూ వ్యాఖ్యలు
- పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా చేస్తామన్న మోడీ హామీ ఏమైంది
- తెలంగాణ ప్రచారానికి వచ్చిన ఫడ్నవీస్ మనల్ని అవమానిస్తే ఏంచేసారు
- బిజెపిపై సిఎం రేవంత్ నిప్పులు



3లో

భవిష్యత్‌ను ఆలోచించుకొని మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోరు జరుగుతుందని తెలిపారు. 12 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న బీజేపీ తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేశారా? అడిగారు. పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా చేస్తామని మోదీనే స్వయంగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు.

## మావోయిజంతో వినాశనమే



- మార్చి 31 కల్లా అంతం చేస్తాం
- మావోయిస్టులకు అమిత్ షా డెడ్‌లైన్
- బస్తర్ ముఖచిత్రం మారుస్తామని హామీ
- ఆదివాసీ బిడ్డల చేతిలో ఆయుధాలు చూడలేకపోతున్నామని వ్యాఖ్య

6లో

## ట్రేడ్ డీల్ ఎఫెక్ట్.. లాభాలతో ముగిసిన సూచీలు

- సెన్సెక్స్ 485.35 పాయింట్ల లాభం
- నిఫ్టీ 173.60 పాయింట్ల లాభం



5లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

ప్రజా ప్రభుత్వంలో పట్టణాల్లో
## ప్రశాంత వాతావరణం



3లో

- అభివృద్ధి ముందుకు సాగడానికి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
- ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఆలోచన చేసే ప్రభుత్వం మాది
- అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చాం
- మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఎన్ని వేల కోట్లయినా ఇస్తాం
- మధిర పట్టణంలో మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## అంతా ఇంతే!




కంగారు పడక్కర్లేదు సార్, ఎట్లాగూ గెలిచేది మనమే

## పరిపాలన వికేంద్రీకరణ చేస్తాం

- ఎక్కడా అవినీతి లేకుండా ఎఐ ఉపయోగించి సేవలు అందిస్తాం
- ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆశీర్వదించండి
- కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు ఉమ్మడి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం

ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధిని ఆశీర్వదించాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం కరీంనగర్ డీసీసీ కార్యాలయం ఇందిరా భవన్ లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, మాజీ ఎమ్మెల్యేలు ఆరేపల్లి మోహన్, కోడూరి సత్యనారాయణ, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ , అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఇతర ముఖ్య నేతలతో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు.



3లో


EMI Electronics Mart India Limited

## ELECTRONICS MART INDIA LIMITED

CIN - L52605TG2018PLC126593
**Regd. Office:** D.No: 6-1-91/10, Ground Floor, Telephone Bhavan
Secretariat Road, Saifabad, Hyderabad, Telangana - 500 004
**Email:** communications@bajajelectronics.in, **Ph** : 040-23230244

**Extract of Standalone and Consolidated Financial Results for the Third Quarter and Nine Months ended 31st Dec 2025**
(Amount in millions of ₹ unless otherwise stated)

| Particulars | STANDALONE | | | | | | CONSOLIDATED | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | Quarter ended | | | Nine Months ended | | Year ended | Quarter ended | | | Nine Months ended | | Year ended |
| | 31-Dec-25 (Unaudited) | 30-Sep-25 (Unaudited) | 31-Dec-24 (Unaudited) | 31-Dec-25 (Unaudited) | 31-Dec-24 (Unaudited) | 31-Mar-25 (Audited) | 31-Dec-25 (Unaudited) | 30-Sep-25 (Unaudited) | 31-Dec-24 (Unaudited) | 31-Dec-25 (Unaudited) | 31-Dec-24 (Unaudited) | 31-Mar-25 (Audited) |
| Total Income from Operations | 19,434.44 | 15,926.36 | 18,074.30 | 52,767.30 | 50,740.81 | 67,404.13 | 19,434.51 | 15,926.44 | 18,074.40 | 52,767.46 | 50,741.04 | 67,404.46 |
| Profit / (Loss) before tax, after exceptional items | 394.15 | 216.31 | 442.74 | 899.73 | 1,784.51 | 2,160.78 | 394.09 | 216.27 | 442.67 | 899.34 | 1,784.30 | 2160.43 |
| Profit / (Loss) after tax | 296.51 | 161.46 | 335.11 | 674.43 | 1,338.44 | 1,605.21 | 296.45 | 161.42 | 335.04 | 674.04 | 1,338.23 | 1,604.86 |
| Total comprehensive income for the period | 301.79 | 160.79 | 338.61 | 678.38 | 1,348.95 | 1,602.55 | 301.73 | 160.75 | 338.54 | 677.99 | 1,348.74 | 1,602.20 |
| Equity share capital | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 |
| Other equity | - | - | - | - | - | 11,341.33 | - | - | - | - | - | 11,340.08 |
| **Earnings per equity share (EPES) (Refer Note 7) (Face value of ₹10/- each):** | | | | | | | | | | | | |
| Basic (In absolute ₹ terms) | 0.77 | 0.42 | 0.87 | 1.75 | 3.48 | 4.17 | 0.77 | 0.42 | 0.87 | 1.75 | 3.48 | 4.17 |
| Diluted (In absolute ₹ terms) | 0.77 | 0.42 | 0.87 | 1.75 | 3.48 | 4.17 | 0.77 | 0.42 | 0.87 | 1.75 | 3.48 | 4.17 |

NOTES:
1 The unaudited Standalone and Consolidated financial results for the third quarter ended 31st December 2025 and year to date results for the period 01st April 2025 to 31st December 2025 were reviewed by the Audit Committee and approved by the Board of Directors of the Company at their meetings held on Monday, 09th February 2026.
2 The unaudited Standalone and Consolidated financial results for the third quarter ended 31st December 2025 and year to date results for the period 01st April 2025 to 31st December 2025 presented were subjected to a "Limited Review" by the Statutory Auditors of the Company. An unmodified report was issued by them thereon.
3 These unaudited Standalone and Consolidated financial results have been prepared in accordance with the recognition and measurement principles laid down in Indian Accounting Standards (Ind AS) prescribed under Section 133 of the Companies Act, 2013 ('the Act') read with the relevant rules issued thereunder, other accounting principles generally accepted in India and is in compliance with the presentation and disclosure requirements of Regulation 33 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 (as amended).
4 The Group Company operates in a single reportable segment viz retail and wholesale sales of consumer durables and electronics products through its retail stores and online platforms. The Chief Operating Decision Maker ('CODM') reviews the results as a whole when making decisions about allocating resources and assessing the performance of the Group.
5 Exceptional item:
a) On 29th May 2025, a fire incident occurred at one of the Company's Godowns, resulting in significant damage to inventory valued at ₹81.72 million. The Company lodged an insurance claim for the full amount and recorded the loss as an exceptional item during the quarter ended 30th June 2025. In the previous quarter, the Company received full and final settlement for ₹75.27 million against the claim, which was recognised as an exceptional item in the Statement of Profit and Loss.
b) The Company, during the previous quarter, transferred its four "IQ" retail stores located in the states of Telangana and Andhra Pradesh, along with the related trademarks and certain immovable assets, but excluding inventory, for a total consideration of ₹80 million. The gain on disposal of such assets of ₹76.65 million has been recognized as an exceptional item in the Statement of Profit and Loss.
c) The Government of India has merged various existing labour laws into a unified framework comprising four labour codes, collectively referred to as the "New Labour Code". Accordingly, the Company has recognized a one-time impact of ₹42.63 million in compliance with Ind AS 19, relating to changes in employee benefit obligations, and has presented this amount as an exceptional item in the Statement of Profit and Loss for the third quarter and nine months ended 31st December 2025. The Government(s) are in the process of notifying the corresponding rules under the New Labour Code, and any further impact will be accounted for in the period in which such rules are notified.
6 From the first quarter ended 30th June 2025 onwards, the Company reclassified sell-out scheme incentives and cash discounts received from suppliers from 'Revenue from operations - Other operating income' to reduction from 'Purchases of Stock in Trade' in the Standalone and Consolidated Statement of Profit and Loss in accordance with the applicable accounting standards, since such incentives and discounts are directly associated with inventory purchases and is not in exchange for any distinct goods or services by the Company to such suppliers. The consequent adjustments made to the comparative financial information are not considered material to these financial results.
7 The EPES for quarters and year to date period are not annualized.
8 The detailed Un-Audited Standalone and Consolidated Financial results are available on the websites of the Stock exchanges (www.nseindia.com and www.bseindia.com) and the website of the Company at https://investors.electronicsmartindia.com/financials.

**By Order of the Board of Directors**
**for Electronics Mart India Limited**
**Sd/-**
**Pavan Kumar Bajaj**
Chairman & Managing Director
DIN: 07899635
**Date :** 09th February 2026
**Place:** Hyderabad

BAJAJ ELECTRONICS | KITCHEN STORIES | AUDIO & BEYOND | ELECTRONICS MART | EASY KITCHENS

https://electronicsmartindia.com

# కోదాడలో ఈడీ అధికారుల దాడులు

**ఏకకాలంలో ఆరుచోట్ల సోదాలు**

కోదాడ : సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆకస్మిత దాడులు చేశారు. ఆదాయానికి మించిన ఆస్తులున్నాయనే అభియోగంతో నీలా సత్యనారాయణ అనే వ్యక్తి ఇంట్లో సోమవారం విస్తృతంగా తనిఖీలు చేశారు. ఆయన ఇంట్లో, ఆఫీసుల్లో బంధువుల ఇళ్లలో ఈడీ అధికారులు సోదాలు జరిపారు. నీలా సత్యనారాయణకు చెందిన కోదాడ పట్టణంలోని ఓ రైస్ మిల్లులో, కళాశాలలో, బంధువుల ఇళ్లతోపాటు మొత్తం ఆరు చోట్ల ఏకకాలంలో దాడులు చేపట్టారు. ఆదాయానికి మించి ఆస్తులు, సీఎంఆర్ బియ్యం ఎగవేత, నిబంధనలకు విరుద్ధంగా బ్యాంకు నుంచి రుణాలు పొందటంపై అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. దీనిపై ఈడీ అధికారులను వివరణ కోరగా సోదాలు పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# బీసీల ఓటు బీసీలకే వేయాలి

- బీసీలనే గెలుపించుకోవాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః రాష్ట్రంలో జరిగే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలనే గెలిపించుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం పిలుపునిచ్చారు. రేపు బుధవారం జరిగే మున్సిపల్ ఎన్నికలలో రాజకీయ పార్టీల అతీతంగా జనరల్ స్థానాలలో ఎన్ని కల బరిలో నిలబడిన బీసీలను గెలిపిం చాల ని వెల్లడించారు. సోమవారం గుజ్జ సత్యం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో 116 మున్సిపాలిటీలలో మూడు కార్పొ రేషన్లలో జరుగుతున్న ఎన్నికలలో ఓటు మనదే సీటు మనదేనన్నారు. బీసీల ఓటు బీసీలకే అనే నినాదంతో బీసీ ప్రజలు రాజ కీయ పార్టీలకు అతీతంగా ఓటు వేసి బీసీ బిడ్డలను గెలిపించాలని గుజ్జ సత్యం బీసీలకు పిలుపునిచ్చారు. అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బీజేపీ, బీఆర్ఎస్ బీసీ వ్యతిరేక పార్టీలే అన్నారు. ఈ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా బీసీలను అత్యధిక మెజార్టీతో గెలుపించుకోవాలని గుజ్జ సత్యం పిలుపునిచ్చారు.

# రహ్ వీర్ పథకం

- రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేస్తే రూ.25,000 బహుమతి
- 'గోల్డెన్ అవర్'లో చికిత్స అందించడమే లక్ష్యం
- జిల్లా కమిటీ ద్వారా పారదర్శక ఎంపిక ప్రక్రియ
- గుడ్ సమారిటన్ చట్టంతో సహాయం చేసే వారికి రక్షణ



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః రోడ్డు ప్రమాద బాధితులను ఆదుకోవడంలో ప్రజలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఒక అద్భుతమైన నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా 'రహ-వీర్' పథకాన్ని అమలులోకి తెచ్చింది. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి అత్యవసర సమయంలో సహాయం అందించి, వారి ప్రాణాలను కాపాడే వ్యక్తులకు భారీ నగదు బహుమతిని ప్రకటించింది. సాధారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు చుట్టుపక్కల ఉన్న వారు పోలీసు కేసులు, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందనే భయంతో సహాయం చేయడానికి వెనుకాడుతుంటారు. ఈ భయాన్ని పోగొట్టి, బాధితులకు 'గోల్డెన్ అవర్' (ప్రమాదం జరిగిన మొదటి గంట) లోపు వైద్యం అందేలా చేయడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం. ఎవరైనా వ్యక్తి రోడ్డు ప్రమాద బాధితులను కాపాడి, సరైన సమయంలో ఆసుపత్రికి చేర్చి వారి ప్రాణాలను నిలబెడితే, ప్రభుత్వం వారిని 'రహ వీర్'గా గుర్తిస్తుంది. ఇలాంటి ప్రాణదాతలకు తెలంగాణ రవాణా శాఖ రూ.25,000 నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేస్తుంది. ఈ రివార్డుకు అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు ప్రభుత్వం ప్రతి జిల్లాలో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఉండే ఈ కమిటీలో జిల్లా ఎస్పీ, జిల్లా వైద్యాధికారి , రవాణా శాఖ అధికారులు సభ్యులుగా ఉంటారు. ప్రమాదం జరిగినప్పుడు బాధితులను ఆసుపత్రికి చేర్చిన వ్యక్తి వివరాలను ఆసుపత్రి సిబ్బంది లేదా పోలీసులు నమోదు చేస్తారు. ఆ తర్వాత జిల్లా స్థాయి కమిటీ ఆ వివరాలను , ప్రమాద తీవ్రతను పరిశీలించి, సదరు వ్యక్తికి రివార్డు ఇవ్వాల్సిందిగా రవాణా కమిషనర్‌కు సిఫార్సు చేస్తుంది. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే నగదు నేరుగా వారి బ్యాంక్ ఖాతాలో జమ చేయబడుతుంది. సహాయం చేసే వ్యక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం 'గుడ్ సమారిటన్' చట్టాన్ని పక్కాగా అమలు చేస్తోంది. దీని ప్రకారం, ప్రమాద బాధితులను ఆసుపత్రికి చేర్చిన వ్యక్తిని పోలీసులు బలవంతంగా ప్రశ్నించడం గానీ, సాక్ష్యం చెప్పమని ఒత్తిడి చేయడం గానీ చేయకూడదు. బాధితులను కాపాడటమే పరమావధిగా ఈ పథకం రూపొందించబడింది. కేవలం రివార్డు కోసం మాత్రమే కాకుండా, సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఇలాంటి సమయాల్లో స్పందించాలని ప్రభుత్వం కోరుతోంది.

# గ్లోబల్ ఐకాన్ అవార్డు గ్రహీత డా. అజయ్ కుమార్ అగర్వాల్‌కు ఘన సన్మానం

- ముఖ్య అతిథిగా హాజరైన మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ మిశ్రా
- పబ్లిక్ రిలేషన్స్, సామాజిక సేవల రంగాల్లో విశిష్ట సేవలకు గుర్తింపుగా అవార్డు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ మిశ్రా ముఖ్య అతిథిగా హాజరై గ్లోబల్ ఐకాన్ అవార్డు గ్రహీత డా. అజయ్ కుమార్ అగర్వాల్ ను హైదరాబాద్‌లో ఘనంగా సన్మానించారు. పబ్లిక్ రిలేషన్స్ మరియు సామాజిక సేవల రంగాల్లో అంతర్జాతీయ స్థాయిలో విశేష సేవలు అందించినందుకు గాను ఎన్ఎన్ఎస్ గ్రూప్ ఈ అవార్డును ప్రదానం చేసింది. సోమవారం నాడు జరిగిన ఈ విజయోత్సవ సభకు తెలంగాణ రాష్ట్ర మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ మిశ్రా ఐఏఎస్ (రిటైర్డ్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రజాజీవనం, పరిశ్రమలు, మీడియా, ఆర్థిక రంగాలు, సామాజిక సంస్థలకు చెందిన ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజయ్ మిశ్రా మాట్లాడుతూ "పబ్లిక్ రిలేషన్స్, బ్యాంకింగ్, అకడమిక్స్ మరియు సామాజిక సేవల రంగాల్లో డా. అగర్వాల్ చేసిన సేవలు అనన్యసామాన్యమైనవన్నారు. నైతిక విలువలతో కూడిన కమ్యూనికేషన్ ద్వారా దేశ నిర్మాణానికి ఆయన చేసిన కృషికి అంతర్జాతీయ గుర్తింపు రావడం గర్వకారణం. యువతకు ఆయన స్ఫూర్తిదాయకుడు" అని అన్నారు. అనంతరం ఈ సన్మానానికి స్పందించిన డా. అజయ్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ, "ఈ గ్లోబల్ ఐకాన్ అవార్డు నా వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదు. బాధ్యతాయుతమైన పబ్లిక్ రిలేషన్స్ మరియు సామాజిక సేవల శక్తికి వచ్చిన గుర్తింపు. ఈ అవార్డును దేశానికి, పీఆర్ వృత్తికి, పారదర్శక కమ్యూనికేషన్‌ను నమ్మిన ప్రతి ఒక్కరికీ అంకితం చేస్తున్నాను" అని తెలిపారు. డా. అజయ్ కుమార్ అగర్వాల్ బి.ఎస్సీ, ఎల్ఎల్‌బీ, పబ్లిక్ రిలేషన్స్‌లో పీజీ డిప్లొమా, ఎంఎస్-పీఆర్, పీహెచ్‌డీ అర్హతలు పొందారు. భారతదేశంలో పబ్లిక్ రిలేషన్స్ వృత్తి అభివృద్ధికి ఆయన కీలక పాత్ర పోషించారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా, కార్పొరేట్ కమ్యూనికేషన్స్ విభాగాధిపతిగా సేవలందించారు. ఈ కార్యక్రమంలో అనిరుధ్ గుప్తా, నరేంద్ర గోయల్, ఆర్.ఎన్. గుప్తా, సుభాష్ అగర్వాల్, ప్రకాష్ జైన్, టీవీఎస్ నారాయణ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# అబద్దానికి కేంద్రంగా కాంగ్రెస్




- అవినీతిమయంగా కాంగ్రెస్ పాలన
- ల్యాండ్ మాఫియా పైరవీలకే పరిమితమైన కాంగ్రెస్ ప్రభుత్వం
- కాంగ్రెస్‌తో పాటు ఇండీస్
- తెలంగాణకు కేంద్రం ఎన్నో నిధులు కేటాయించింది
- మున్సిపల్ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలి బిజెపి
- రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వంపై, బీజేపీ తెలంగాణ నాయకులపై విచ్చలవిడిగా తప్పుడు ఆరోపణలు చేయడం, అబద్దాల ప్రచారం చేయడం సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు అన్నారు. ఇందూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాల పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తూ, దేశాన్ని విభజించే రాజకీయాల వైపు ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల ప్రజల్లో అపోహలు సృష్టించేలా కాంగ్రెస్ వ్యవహరిస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీతో పాటు ఇండీ అలయెన్స్‌లో ఉన్న పార్టీలు దేశంలో విభజన రాజకీయాలు చేస్తున్నాయి. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, అస్సాం నుంచి అహ్మదాబాద్ వరకు దేశమంతా ఒక్కటే అన్న భావన ప్రజల్లో ఉంది. భారతదేశ ప్రజలంతా ఏకత్వంతో ముందుకు సాగాలని కోరుకుంటున్నారన్నారు. కేంద్రం తెలంగాణకు ఏం ఇచ్చిందని రేవంత్ రెడ్డి పదేపదే ప్రశ్నిస్తున్నారు. ఇటువంటి అబద్ధపు ఆరోపణలు చేసేముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఏమిచ్చిందో స్పష్టంగా చెప్పాలన్నారు. గత పదకొండేళ్లలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి రూ.12 లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించింది. ఈ నిజం రేవంత్ రెడ్డికి కనపడటం లేదా..? తెలంగాణలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల అభివృద్ధి పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే జరుగుతోందన్నారు. 14వ, 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు, అమృత్ పథకం, స్వచ్ఛభారత్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఉజ్వల పథకం, గరీబ్ కళ్యాణ్ అన్న యోజనల ద్వారా పట్టణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి. అలాగే వందే భారత్ రైళ్లు, అమృత్ భారత్ స్కీమ్ కింద రైల్వే స్టేషన్ల రీమోడలింగ్, రోడ్లు, రోడ్-రైల్ కనెక్టివిటీ వంటి అభివృద్ధి పనులన్నీ కేంద్ర ప్రభుత్వమే చేపడుతోందన్నారు. అదే విధంగా పేదలకు ప్రతి నెల 5 కిలోల ఉచిత రేషన్ బియ్యం, స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు, డ్రైనేజీల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులు పూర్తిగా కేంద్ర నిధులతోనే జరుగుతున్నాయి. మరి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఏమిచ్చిందో చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రాజెక్టులు, నిధులను కొడంగల్ నియోజకవర్గానికి మళ్లించడం కాకుండా, అసలు తెలంగాణ రాష్ట్రానికి మీరు ఏం చేశారో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో కనీసం ఒక్కటైనా అమలు చేశారా..? రైతులు, విద్యార్థులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలకు మీరు ఏం చేశారో సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో రిటైర్డ్ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా వేధించడంతో సుమారు 40 మంది రిటైర్డ్ ఉద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడిన పరిస్థితి కాంగ్రెస్ పాలనలో ఏర్పడిందన్నారు. ల్యాండ్ మాఫియా, కమీషన్లు, అవినీతి, నేరాలు పెరుగుతున్నాయి. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితులు దారుణంగా మారాయన్నారు. బీజేపీ పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను అడ్డుకోవడానికి బీజేపీ నాయకులను బద్నాం చేసేలా అబద్ధపు ప్రచారాలు చేయడం కాంగ్రెస్ పార్టీకి సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ తో పాటు పలువురు సీనియర్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఓటుకు నోటు సాక్ష్యాలను కాల్చేశారు

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణ**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఓటుకు నోటు కేసు సాక్ష్యాలను కాల్చేశారని ఆరోపించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు.

అనుచిత వ్యాఖ్యలు చేసే సీఎం రేవంత్‌రెడ్డికి పోలింగ్ కేంద్రంలోనే బుద్ధి చెప్పాలని అన్నారు. 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. భూపాలపల్లి సింగరేణిని ఆగం చేసేందుకు చూస్తున్నారని ఆరోపణలు చేశారు. తులం బంగారం, రూ.4వేల పెన్షన్ వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయాలని అన్నారు. కేసీఆర్ పథకాలు తీసుకుంటున్న వాళ్లు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఇవ్వాళ, రేపు మద్యం, డబ్బులు పంచి ఓట్లు వేయించుకోవాలని చూస్తారని ఎద్దేవా చేశారు. మరోసారి మోసపోయి భస్మాసుర చేయి లాంటి కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని సూచించారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆగ్రహించారు. 12ఏళ్లలో తెలంగాణకు బీజేపీ నయాపైసా పనిచేయలేదని ఫైర్ అయ్యారు.

**కేటీఆర్ పర్యటనలో ఉద్రిక్తత..**

జయశంకర్ భూపాలపల్లిలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి కేటీఆర్ వచ్చారు. ఆయన పర్యటనలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కేటీఆర్ కార్నర్ మీటింగ్ సందర్భంగా సామాజిక కార్యకర్త, దివంగత రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగించారు. కేటీఆర్ కార్నర్ మీటింగ్ నేపథ్యంలో రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగింపుపై బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ తండ్రి ఫ్లెక్సీని కావాలనే బీఆర్ఎస్ నేతలు తొలగించారంటూ రాజలింగమూర్తి కుమార్తె ఆరోపించారు. ఈ క్రమంలో రాజలింగమూర్తి కుమార్తె రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మా నాన్నను బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, గండ్ర వెంకటరమణారెడ్డి, హరిబాబు కలిసి హత్య చేశారని ఆమె ఆరోపించారు.

# కెవైసీ మోసాలపై ఉద్యోగులకు అప్రమత్తత ఎంతో అవసరం

- ఆర్టీసీ విసి, ఎండీ వై.నాగిరెడ్డి
- కెవైసీ అప్‌డేట్‌పై ఆర్బీఐ అవగాహన ప్రచార పోస్టర్ ఆవిష్కరణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆర్టీసీ సౌజన్యంతో ఆర్టీసీ బస్సులు, టికెట్లపై అవగాహన కల్పిస్తున్న ఆర్బీఐ బ్యాంకు ఖాతాదారులు తమ కెవైసీ వివరాలను సకాలంలో అప్డేట్ చేసుకోవాలని కోరుతూ ఆర్బీఐ రూపొందించిన ప్రజా అవగాహన ప్రచార పోస్టర్ ను సంస్థ వీసీ అండ్ ఎండీ వై.నాగిరెడ్డి, ఆవిష్కరించారు.

సోమవారం బస్ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్బీఐ అధికారులతో కలిసి ప్రచార పత్రాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ కెవైసీ అప్ డేట్ చేసుకోవడం చాలా ముఖ్యమన్నారు. ఆర్బీఐ నిబంధనలకు అనుగుణంగా ఖాతాదారులలో ప్రతి ఒక్కరూ అప్డేట్ చేసుకోవడం ఎంతో అవసరమని, లావాదేవీలు ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగుతాయనే విషయాన్ని ఉద్యోగులు మరవకూడదన్నారు.

కె.వై.సి ప్రాధాన్యతను ఆర్బీఐ అధికారులు వివరిస్తూ ఆన్లైన్, ఏటీఎం, బ్యాంక్ బిజినెస్ కరెస్పాండెంట్ లేదా బ్యాంకు శాఖ ద్వారా కెవైసీ అప్డేట్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆధార్, ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్ వంటి చెల్లుబాటు అయ్యే డాక్యుమెంట్లు సమర్పించవచ్చని తెలిపారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్, హైదరాబాద్ ఫిబ్రవరి 9 నుండి 13, 2026 వరకు -- సురక్షిత బ్యాంకింగ్ కు మీ తొలి అడుగు" అనే థీమ్తో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు 2026ను నిర్వహిస్తోందని తెలిపారు.

ఈ కార్యక్రమం ద్వారా సెంట్రల్ రిజిస్ట్రీ గురించి ప్రజల్లో అవగాహన పెంచడం, అలాగే ఖాతాల నిర్వహణలో క్రమశిక్షణ పాటించాల్సిన అవసరం, కు సంబంధించిన మోసాలు, మనీ మ్యూల్ కార్యకలాపాల పట్ల అప్రమత్తత వంటి అంశాలపై ప్రజలను చైతన్యవంతులను చేయడం ఆర్బీఐ లక్ష్యమన్నారు.

కె.వై.సి ప్రచారానికి సంబంధించిన వివరాలు: ఈ కార్యక్రమంలో భాగంగా, భారతీయ రిజర్వ్ బ్యాంక్ సహకారంతో, వారి విస్తృత ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించి ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందేశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళుతోంది.

బస్సు టిక్కెట్ల వెనుక భాగంలో థీమ్ సందేశాలను ముద్రించడం ద్వారా రోజుకు సుమారు 20 లక్షల మంది ప్రయాణికులకు, వారం పాటు మొత్తం సుమారు 1.4 కోట్ల మందికి ఈ సందేశం చేరుతోంది.

అదనంగా, సుమారు 120 టీ బస్సుల వెనుక భాగంలో (ఫైనాన్షియల్ లిటరసి వీక్) థీమ్ పోస్టర్లను ప్రదర్శించడం ద్వారా విస్తృత ప్రచారం మరియు పునరావృత అవగాహన కల్పించబడుతోందని ఆర్బీఐ అధికారులు వెల్లడించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అర్బీఐ జనరల్ మేనేజర్ ముత్యాల జ్ఞాన సుప్రభాత్, అర్బీఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు యశ్వంత్ సాయి చిట్టెంశెట్టి, రాములు సభావత్ తదితరులు పాల్గొన్నారు.

# నేటితో జిహెచ్ఎంసి క్లోజ్

- ముగియనున్న జిహెచ్ఎంసి పాలకమండలి గడువు
- జిహెచ్ఎంసి 3 భాగాలుగా విభజన
- నేడే ప్రభుత్వం ప్రకటన చేసే అవకాశం
- గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
- గ్రేటర్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్
- గ్రేటర్ సైబరాబాద్ లేదా గ్రేటర్ శేరిలింగంపల్లి మున్సిపల్ కార్పొరేషన్
- మూడు కార్పొరేషన్‌లకు ఆఫీస్‌లను సిద్ధం చేసిన అధికారులు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఇక మూడు కార్పొరేషన్లుగా విడిపోనుంది. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి హయంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గా మారింది. తెలంగాణ రాష్ట్రం విడిపోయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పలు మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా 27 మున్సిపాలిటీ లను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేసి 300 వార్డులుగా విభజించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పదవీకాలం మంగళవారంతో ముగియడంతో ఇక మూడు కార్పొరేషన్లుగా విభజన జరగనుంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, గ్రేటర్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ లు గా అవతరించనున్నాయి. ఇప్పటికే మూడు కార్పొరేషన్లకు ప్రధాన కార్యాలయం సైతం ఏర్పాటు చేసింది. జిహెచ్ఎంసి ప్రస్తుతమున్న కార్యాలయంలోనే కొనసాగుతుండగా గ్రేటర్ సైబరాబాద్ నాక్ బిల్డింగ్ లోకి రానుంది. తార్నాక హుడా కార్యాలయం లో గ్రేటర్ మల్కాజిగిరి కార్పొరేషన్ ఆఫీస్ ఏర్పాటు కానుంది. ఇక వార్డుల విషయానికొస్తే 150 వార్డు లతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, 74 వార్డులతో గ్రేటర్ మల్కాజిగిరి కార్పొరేషన్, 76 వార్డుల తో గ్రేటర్ సైబరాబాద్ కార్పొరేషన్ గా నిర్ణయించారు. నూతన కార్పొరేషన్లుగా ఏర్పాటైన వాటికి ఆరు నెలల లోపు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. అప్పటి వరకు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనుంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఖైరతాబాద్, సికింద్రాబాద్, చార్మినార్, రాజేంద్రనగర్, శంషాబాద్, సనత్ నగర్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాలు రానున్నాయి. గ్రేటర్ సైబరాబాద్ పరిధిలోకి శేరిలింగంపల్లి, కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల పరిధిలోని డివిజన్లు వస్తాయి. మల్కాజ్ గిరి కార్పొరేషన్ పరిధిలోకి మల్కాజిగిరి , ఉప్పల్, ఎల్బీనగర్ నియోజకవర్గాలు వస్తాయి.

గ్రేటర్ హైదరాబాద్ కు ప్రస్తుత జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్, గ్రేటర్ సైబరాబాద్, మల్కాజ్గిరి కార్పొరేషన్ లకు సృజన స్పెషల్ కమిషనర్లు గా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. గతంలో 650 చదరపు కిలోమీటర్లు ఉన్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఓఆర్ఆర్ వరకు విస్తరించడంతో ప్రస్తుతం జిహెచ్ఎంసి విస్తీర్ణం 2050 చదరపు కిలోమీటర్లు ఉండగా జనాభా కోటి 34 లక్షలు గా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

# కొమురంభీం జిల్లాలో మావోల కదలికలు

**రంగంలోకి పోలీసులు**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కొమురం భీం జిల్లాలోని తిర్యాణి మండలం పంగిడిమాదారం అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. గ్రేహౌండ్స్ బలగాలు ఈ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించి మావోయిస్టుల సామగ్రిని గుర్తించాయి. అయితే పోలీసుల సమాచారం ముందుగానే తెలుసుకున్న మావోయిస్టులు అక్కడి నుంచి పారిపోయినట్లు సమాచారం. ఘటనా స్థలిలో మావోలు ఉపయోగించిన వంటపాత్రలు, ఇతర సామాగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రాంతంలో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. జిల్లా లో ఎలాంటి అనుమానాస్పద కదలికలు గమనించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరుతున్నారు. మావోయిస్టుల కదలికలతో జిల్లాలో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. కాగా, గత ఏడాది డిసెంబర్‌లో జిల్లాలోని పెదల్‌దోబా గ్రామంలో 16 మంది మావోయిస్టులను పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అంతేకాకుండా కొమురంభీం ఆసిఫాబాద్ - మంచిర్యాల డివిజనల్ కమిటీ సెక్రటరీ ఎర్రగొల్ల రవి అలియాస్ సంతోష్ సహా 41 మంది మావోయిస్టులు పోలీసుల ముందు లొంగిపోయారు.




# పాలన చేతకాదా..?

- తెలంగాణలో నేరాలు పెరిగాయి
- నిత్యం వెలుగుచూస్తున్న హత్యలు, దారుణాలు
- సీఎం రేవంత్‌పై డీకే అరుణ ధ్వజం



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: సీఎం రేవంత్‌రెడ్డిపై బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దారుణాలు పెరిగిపోయాయని ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత ట్యాక్స్‌లు పెంచేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమవుతోందని ఆరోపించారు. రాష్ట్ర ఖజానాలో చిల్లిగవ్వ లేదని చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమవుతోందని విమర్శించారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని అరుణ తెలిపారు. అన్ని మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించానని చెప్పుకొచ్చారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్, భూత్‌పూర్, జడ్చర్ల మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు అవసరముందని ఎంపీ అన్నారు. మహబూబ్‌నగర్ చుట్టుపక్కల గ్రామాలు విలీన గ్రామాలుగా కలిశాయని ఎంపీ అరుణ వివరించారు. కార్పొరేషన్ అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ కూడా అవసరం ఉందని చెప్పుకొచ్చారు. పట్టణాల్లో స్లమ్ ఏరియాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులు ఎన్నికల్లో గెలవగానే సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. అవినీతి రహిత, పారదర్శకమైన పాలన అందించడమే బీజేపీ లక్ష్యమని ఉద్ఘాటించారు. ప్రతి వార్డులో డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ తదితర అంశాలపై దృష్టి సారించి.. కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ మేనిఫెస్టోను ప్రజలకు అనుకూలంగా తయారుచేసి, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని డీకే అరుణ పేర్కొన్నారు.

# పోలింగ్‌కు కౌంట్‌డౌన్ ప్రారంభం

- తెలంగాణలో మూగబోయిన మైకులు
- ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వం
- రేపు 11న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్
- 52 లక్షల మంది ఓటర్లు.. తేలనున్న 12,993 మంది అభ్యర్థుల భవితవ్యం




తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసింది. కొద్దిరోజులుగా గల్లీల్లో వినిపించిన మైకుల హోరు, పార్టీల ప్రచార జోరుకు తెరపడింది. పోలింగ్‌కు కౌంట్‌డౌన్ షురూ అయింది. రేపు 11న ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటలవరకు 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్ జరుగనుంది. 13న కౌంటింగ్ నిర్వహిస్తారు. మొత్తం 2,996 వార్డుల్లో జరుగుతున్న ఈ ఎన్నికల్లో 12,993 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. 52 లక్షల మందిపైగా ఓటర్లు వీరి భవితవ్యాన్ని తేల్చనున్నారు. ఇందులో మహిళా ఓటర్లు 26 లక్షల మంది, పురుష ఓటర్లు 25 లక్షల మంది ఉన్నారు. ఎన్నికలను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం పటిష్టమైన చర్యలు చేపట్టింది. ఈసారి రాష్ట్ర ఎన్నికల సంఘం అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8వేల 203 పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్ సౌకర్యాన్ని కల్పించింది. ఈ ఎన్నికలు బ్యాలెట్ పేపర్ల ద్వారానే జరుగుతుండటంతో, సుమారు 16వేల 301 బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేసి ఆయా కేంద్రాలకు పంపిణీ చేశారు. ఓటింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించి, అక్కడ 24 గంటల పాటు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయనున్నారు. మరోవైపు 25,000 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1,900 సమస్యాత్మక, 1,400 అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి, అక్కడ సీసీటీవీ మానిటరింగ్‌తో పటిష్ట నిఘా ఏర్పాటు చేశారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మద్యం దుకాణాలను కూడా మూసివేశారు.

**బీసీలు పారా హుషార్...**

# ఓటు, సీటు జారనీయొద్దు

- బీసీలనే గెలిపించుకుందాం
- రాజ్యాధికార దిశగా ముందుకు సాగుదాం
- మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీల సత్తా చాటాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల భరత్ కుమార్ పిలుపు



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః రేపు జరుగబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలు అప్రమత్తంగా ఉండి తమ రాజకీయ హక్కులను కాపాడుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల భరత్ కుమార్ పిలుపునిచ్చారు. బీసీల ఓటు, బీసీల సీటు ఎట్టి పరిస్థితుల్లోనూ జారనీయవద్దని ఆయన స్పష్టం చేశారు. దేశంలో, రాష్ట్రంలో జనాభా పరంగా బీసీలు అత్యధికంగా ఉన్నప్పటికీ రాజకీయ ప్రాతినిధ్యంలో మాత్రం అన్యాయం జరుగుతోందని గవ్వల భరత్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలు వచ్చేవరకు మాత్రమే బీసీలను గుర్తు చేసే రాజకీయ పార్టీలను ఇకపై ప్రశ్నించాల్సిన సమయం వచ్చిందన్నారు. "బీసీలనే గెలిపించుకుందాం... బీసీలతోనే పాలన సాధించుకుందాం" అనే నినాదంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో బీసీల సత్తా చాటినప్పుడే రాజ్యాధికార దిశగా బలమైన అడుగులు పడతాయని తెలిపారు. గత ఎన్నికల అనుభవాలను గుర్తు చేస్తూ, బీసీలు ఐక్యంగా నిలబడితే ఏ రాజకీయ శక్తినైనా నిర్ణయించే స్థాయికి ఎదగగలరని అన్నారు. పార్టీలు, కులాలు, ప్రాంతాలకు అతీతంగా బీసీలు ఒకే వేదికపైకి రావాలని పిలుపునిచ్చారు. బీసీ యువత, మహిళలు, ఉద్యోగులు, రైతులు, కార్మికులు ఈ ఎన్నికలను ఒక అవకాశంగా మలచుకుని తమ హక్కుల కోసం గళం విప్పాలని గవ్వల భరత్ కుమార్ కోరారు. "ఈ ఎన్నికలు కేవలం స్థానిక పాలనకే కాదు... బీసీల భవిష్యత్‌కు దిశానిర్దేశం చేసే ఎన్నికలు" అని గవ్వల భరత్ వ్యాఖ్యానించారు.




# మీ భవిష్యత్ మీ చేతుల్లోనే

● అభివృద్ధి కాముకులు కాంగ్రెస్‌కు ఓటేయాలి ● మన మోరీ తీయడానికి మోడీ రాడంటూ వ్యాఖ్యలు ● పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా చేస్తామన్న మోడీ హామీ ఏమైంది ● తెలంగాణ ప్రచారానికి వచ్చిన ఫడ్నవీస్ మనల్ని అవమానిస్తే ఏంచేసారు ● బిజెపిపై సిఎం రేవంత్ నిప్పులు



తెలంగాణ, బ్యూరో ప్రతినిధి: భవిష్యత్‌ను ఆలోచించుకొని మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోరు జరుగుతుందని తెలిపారు. 12 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న బీజేపీ తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేశారా? అడిగారు. పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా చేస్తామని మోదీనే స్వయంగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. హామీలు అమలు గురించి చెప్పట్లేదని, మోదీని చూసి ఓటేయాలని బీజేపీ నేతలు అడుగుతున్నారని అన్నారు.

**బండి సంజయ్ మాటమార్చారు :** మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన మహారాష్ట్ర సీఎం ఫడణవీస్ మనల్ని అవమానించారని, మనల్ని అవమానించి తర్వాత ఓటు వేయాలని ఫడణవీస్ కోరారని, వరదల్లో నీటమునిగిన వస్తువులన్నీ తిరిగిస్తామని జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బండి సంజయ్ హామీ ఇచ్చారని, కేంద్రం నుంచి నిధులు తెచ్చి వస్తువులన్నీ తిరిగిస్తామని బండి సంజయ్ ప్రకటించారని వెల్లడించారు. బండి సంజయ్ హామీలను నమ్మి జీహెచ్ఎంసీలో 50 మంది బీజేపీ కార్పొరేటర్లను గెలిపించారని, ఎన్నికలయ్యాక అడిగితే వస్తువులకు బీమా ఉంటుందని బండి సంజయ్ మాటమార్చారని విమర్శించారు. బీమా డబ్బులు వచ్చేదానికి బండి సంజయ్ రికమెండేషన్ ఎందుకో? ప్రశ్నించారు. బండి సంజయ్ మాటలు సత్రం భోజనానికి పెద్దారెడ్డి రికమెండేషన్ అన్నట్లుందని ఎద్దేవా చేశారు. 2014-19 వరకు రాజ్యసభలో బీజేపీకి మెజార్టీ లేదు. 2014-19 వరకు రాజ్యసభలో ప్రతి బిల్లుకు మద్దతు ఇచ్చారు. ప్రజలకు వ్యతిరేకంగా కేంద్రం తెచ్చిన చట్టాలను బీఆర్ఎస్ ప్రశంసించింది. నరేంద్ర మోదీ ప్రేమలో అమరత్వం పొందుతానని గతంలో కేసీఆర్ చెప్పారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్లు అవినీతి జరిగిందని బీజేపీ నేతలు చెప్పారు. మీకు చేతగాకపోతే మాకు అప్పగించండి 48 గంటల్లో అరెస్టు చేస్తామని కిషన్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరం అవినీతి కేసును సీబీఐకి అప్పగించి ఆర్నెళ్లు అవుతుంది. కాళేశ్వరం అవినీతి కేసులో ఇప్పటివరకు ఒక్కరినీ విచారణకు పిలవలేదు.

**ప్రాజెక్టును మోదీ ఒత్తిడి చేసి ఏపీకి తరలించారు :** ఎన్నికలొచ్చాక మళ్లీ కేంద్రం నిధులు తెస్తామని కిషన్‌రెడ్డి చెబుతున్నారని, తెలంగాణకు లక్షల కోట్లు ఇచ్చామని బీజేపీ నేతలు చెబుతున్నారని, బీజేపీ నేతల ప్రకటనపై సీఎస్‌ను అడిగానని, మనం రూపాయి చెల్లిస్తే కేంద్రం 42 పైసలు ఇస్తుందని చెప్పారని సీఎం తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు బీజేపీ తీవ్ర అన్యాయం చేస్తుందని, బిహార్ ఒక్క రూపాయి పన్ను చెల్లిస్తే రూ.6.16పైసలు కేంద్రం తిరిగి చెల్లిస్తుందని విమర్శించారు. తెలంగాణకు అన్యాయం జరుగుతున్నప్పుడు ఏరోజైనా కిషన్‌రెడ్డి, బండి సంజయ్ మాట్లాడారా? నిలదీశారు. మనకు అదనంగా ఇవ్వాల్సిన అవసరం లేదని, మనం చెల్లించిన నిధులు తిరిగిస్తే చాలని అన్నారు. కేంద్రానికి వచ్చే పన్నుల్లో దక్షిణాది రాష్ట్రాలే 40 శాతానికి పైగా చెల్లిస్తున్నాయని, మన రాష్ట్రానికి వచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేశారని, హైదరాబాద్‌కు వచ్చిన సెమీకండక్టర్ ప్రాజెక్టును మోదీ ఒత్తిడి చేసి ఏపీకి తరలించారని, కేంద్రం తన విచక్షణను ఉపయోగించి చేయాల్సిన పనులను తెలంగాణకు ఇవ్వలేదని ఆరోపించారు. కుంభమేళాకు వేల కోట్లు నిధులు ఇస్తారని, తెలంగాణలో జరిగే సమ్మక్క-సారక్క జాతరకు, గోదావరి పుష్కరాలకు నిధులు ఇవ్వరని, తెలంగాణకు కేంద్రం ఏదైనా ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చిందని కిషన్‌రెడ్డి చెప్పగలరా? ప్రశ్నించారు.

మోదీకి ఏం సంబంధం ఉంది : ఖమ్మం, హైదరాబాద్ వరదలొచ్చినప్పుడు ఒక్క రూపాయి అదనంగా సాయం చేశారా? అని ప్రశ్నించారు. తాము కట్టిన రూపాయిలో 42 పైసలు ఇస్తున్నారా? మీరు అదనంగా ఇచ్చింది ఏంటి? అని అడిగారు. మోదీని చూసి ఓటేయాలని బీజేపీ నేతలు అడుగుతున్నారని, అసలు మున్సిపల్ ఎన్నికలకు మోదీకి ఏం సంబంధం ఉందని నిలదీశారు. బీజేపీ నేతలకు దేవుడు అసదుద్దీన్ ఓవైసీ అని, బీజేపీ నేతలు రాముడి పేరు చెబుతారు కానీ వాళ్ల దండం పెట్టుకునేది అసదుద్దీన్‌కేనని, అసదుద్దీన్ పేరు లేకుండా బీజేపీ నేతల ప్రచారం ఉండదని, రాముడి పేరు ఎన్నిసార్లు తలుచుకుంటారో అసదుద్దీన్ పేర్లు అన్నిసార్లు తలుచుకున్నారని ఎద్దేవా చేశారు. అసదుద్దీన్‌ను అల్లావుద్దీన్ అద్భుత దీపంగా మార్చుకొని ఓట్లు అడుగుతున్నారని, అసదుద్దీన్ దుర్మార్గుడు అయితే మీ ప్రభుత్వంతో ఉంది కదా చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. మతరాజకీయాల ద్వారా బీజేపీ రాజకీయ మనుగడ సాధిస్తుందని విమర్శించారు.

**బీఆర్ఎస్ నేతలు దోపిడీకి అలవాటుపడ్డారు :** గతంలో సహజవనరులను కూడా దోచుకున్నారు. ఆఖరికి భార్యభర్తలు మాట్లాడుకునే టెలిఫోన్ సంభాషణలను కూడా వదల్లేదు. వాళ్ల సైకోరిక ఆనందానికి ఫోన్‌ట్యాపింగ్ చేసి బెదిరించి డబ్బులు వసూలు చేశారు. బీఆర్ఎస్ నేతలు విచారణకు వెళ్లేటప్పుడు ఏదో యుద్ధానికి వెళ్తున్నట్లు వచ్చారు."- రేవంత్ రెడ్డి, సీఎం పదేళ్లలో అన్ని పదవుల్లో బీఆర్ఎస్ నేతలే ఉన్నారని, వార్డు మెంబర్ నుంచి పార్లమెంట్ మెంబర్ వరకు బీఆర్ఎస్ నేతలే ఉన్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. మున్సిపాలిటీల్లో సమస్యలు పరిష్కరించాలంటే బీఆర్ఎస్‌కు ఓటేయాలని అడుగుతున్నారని, పదేళ్ల బీఆర్ఎస్ అధికారంలో ఉండి ఇప్పుడు సమస్యలు పరిష్కారం కావాలంటే తమకు ఓటేయమనడం ఏంటి? అని నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చారా?, రేషన్‌కార్డులు ఇచ్చారా? బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగాలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో ఏం చేయకుండా ఇప్పుడు మళ్లీ గెలిపిస్తే పొడుస్తాం అంటున్నారని, కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారని, సభకు వచ్చి సమస్యలు ప్రస్తావించారా?, ప్రభుత్వం ఇచ్చే అన్ని సదుపాయాలు తీసుకుంటూ సభకు రారా? ఒకవేళ రేపు మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నేతలు గెలిస్తే వాళ్లు అభివృద్ధి చేస్తారా? అడిగారు. ఓటు అడిగేందుకు బీఆర్ఎస్‌కు అధికారం ఉందా? అని, బీఆర్ఎస్ నేతలది అహంకారం, విషం, రెచ్చగొట్టే ప్రసంగాలని విమర్శించారు.

**ఏ ఒక్కరు నిర్లక్ష్యం చేయకుండా చూడాలి :** ఉదయం పార్టీ ముఖ్య నేతలతో జూమ్‌లో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి పార్లమెంటు నియోజక వర్గాల వారీగా తాజా రాజకీయ పరిణామాలపై ఆరా తీశారు. రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, డీసీసీ అధ్యక్షులు, ప్రభుత్వ సలహాదారులు మున్సిపల్ ఎన్నికలపై సంబంధించి జరిగిన జూమ్ సమావేశంలో పాల్గొన్నారు. ప్రతి ఓటరు పోలింగ్ స్టేషన్‌కు వచ్చి ఓటు వేసేటట్లు స్థానిక నాయకత్వం చొరవ చూపాలని సీఎం దిశానిర్దేశం చేశారు.

## పొంగులేటితోనే సీఎంకు పదవి ముప్పు

సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ నారాయణ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పదవి ముప్పు ఏర్పడితే అది రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వల్లే జరుగుతుందని సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ నారాయణ విమర్శించారు. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం ఆయన సీపీఐ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడారు. 'జాతీయ స్థాయిలో ఉన్న పొత్తులను కాదని కాంగ్రెస్ ఒంటెత్తు పోకడలకు పాల్పడింది. ఐదేళ్ల క్రితం పొంగులేటి ఏ పార్టీలో ఉన్నారో తెలుసుకోవాలి. పార్టీలు మారే నాయకులకు ప్రజల్లో గుర్తింపు ఉండదు. ఖమ్మం జిల్లా కమ్యూనిస్టులకు కంచుకోట. కమ్యూనిస్టులు తల్లిపాల వంటివారు. తల్లి పాలకు, డబ్బా పాలకు మధ్య ఈ పోటీ జరుగుతోంది. కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐ గెలిస్తే ముఖ్యమంత్రి పదవి పోతుందా? మొత్తం పురపాలికలు కాంగ్రెస్‌కే దక్కాలనే రాజకీయ దురుద్దేశంతోనే పొత్తులు కుదరనీయలేదు. సమస్యలు పరిష్కరించే వారికే ప్రజలు ఓటేయాలి' అని పిలుపునిచ్చారు. సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేశ్ పాల్గొన్నారు.

## రంజిత్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తానని చెప్పలేదు

● ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టులపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

● ప్రభాకర్‌రావును అమెరికా నుంచి రప్పించడంలో కేంద్రం సహకరించలేదని ఆరోపణ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావు కీలక వ్యక్తి అని ఆయనను 20 నెలలు అమెరికాలో దాచిపెట్టడం వల్లే ఈ కేసులో అరెస్టులు జరగలేదన్నారు. పోమవారం నాడు మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా పలు విషయాలు వెల్లడించారు. ప్రభాకర్ రావును అమెరికా నుంచి భారత్?కు తీసుకురావడానికి కేంద్రం సహకరించలేదన్నారు. సుప్రీంకోర్టు ఆర్డర్‌తో ఇండియాకి రప్పించామన్నారు. అరెస్టుల కోసం బావ బావమరిది పోటీ పడుతున్నారని జైలుకు వెళ్తే మేమూ సీఎం అవుతామని తన్నీరు హరీష్ రావు, కల్వకుంట్ల కవిత అనుకుంటున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారం ఉన్నంత సేపు కేసీఆర్ ఫ్యామిలీ కలిసి ఉంటుంది. అధికారం కోల్పోయాక విడిపోయారన్నారు. అందరు కలిసి ఉన్నప్పుడే వాళ్లని బొందపెట్టి సీఎం కుర్చీలోకి వచ్చానని కవిత ఇష్యూతో నాకు సంబంధం లేదన్నారు.

2029లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు:

నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే జమిలీ ఎన్నికలు ఉంటాయన్న సీఎం.. 2029లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని క్లారిటీ ఇచ్చారు. మహిళా రిజర్వేషన్ కూడా ఉంటుందని జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్‌తో మనకే నష్టమేనన్నారు. ప్రస్తుతానికి జిల్లాల కుదింపు, కొత్త జిల్లాలు ఇచ్చే ఆలోచన లేదని ముందు జనగణన ఆ తర్వాత పునర్విభజన ఉంటుందన్నారు. తిరుమల లడ్డూ వ్యవహారం పక్క రాష్ట్రం అంశం అన్న రేవంత్ రెడ్డి.. మన ఆలయాల్లో విజయ డెయిరీ నెయ్యి వాడుతున్నామని చెప్పారు. అజారుద్దీన్?కు ఎమ్మెల్సీ ఎందుకు ఆమోదించలేదో గవర్నర్ చెప్పాలన్నారు. మూసీ రివర్ ఫ్రంట్?కు ఎవరు సహరించకపోయినా మేమే చేస్తామన్నారు.

# పరిపాలన వికేంద్రీకరణ చేస్తాం

● ఎక్కడా అవినీతి లేకుండా ఎఐ ఉపయోగించి సేవలు అందిస్తాం ● ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆశీర్వదించండి ● కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు ఉమ్మడి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి ● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధిని ఆశీర్వదించాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం కరీంనగర్ డీసీసీ కార్యాలయం ఇందిరా భవన్ లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్, కోడూరి సత్యనారాయణ, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ , అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఇతర ముఖ్య నేతలతో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు ఉమ్మడి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి. ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆశీర్వదించండి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి దివంగత నేత సత్యనారాయణ రావు దీనిని కార్పొరేషన్ గా చేశారు.. అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటున్నాం. కరీంనగర్ లో ఏ అభివృద్ధి జరిగిన అది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జరిగింది ఇటీవల బీఆర్ఎస్ 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న మానేరు రివర్ ఫ్రంట్ ,కుంగిపోయిన తీగల వంతెన ,స్మార్ట్ సిటీ మెయిన్ రోడ్డులకే పరిమితం అవడం..కేంద్ర నిధులు అయిన అవినీతి జరిగింది అని చెప్పిన చర్యలు తీసుకోవడం లో కేంద్ర మంత్రి విఫలమయ్యారు.. అవినీతిమయం అయిందన్న మేయర్ నే పార్టీలో చేరుకున్నారు. కార్పొరేటర్లు అవినీతి తో జైలుకు వెళ్లారు.. ఈ నియోజకవర్గం శాసన సభ్యుడి మంత్రి గా ఉన్న ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు చొప్పున ఇస్తూ పేద ప్రజలకు గూడు కల్పించింది. చెప్పులు అరిగేలా తిరిగిన ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదు.. మేము అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నాం. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ లో మాత్రమే తినడానికి యోగ్యంగా ఉండే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. గతంలో నెల రాగానే కరెంట్ బిల్లులతో ఇబ్బందులు పడేవారు.. ఇప్పుడు 80 శాతం మంది 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధి పొందుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లాలన్న ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నాం. రైతు భరోసా, రైతు రుణమాఫీ 21 వేల కోట్లు చేశాం. 70 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం. కరీంనగర్ లో శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కూడా గత ప్రభుత్వం నియమించలేదు. మా ప్రభుత్వం రాగానే లా కాలేజీ తెచ్చి ఎల్ఎల్‌బి, ఎల్ఎల్ఎం కోర్సులు తెచ్చాం. మెడికల్ కాలేజీ కరీంనగర్ కి ఇవ్వకుండా సిద్దిపేట కి తీసుకెళ్తే పోరాటాలు చేశాం.. చివర లో మెడికల్ కాలేజీ ఇచ్చిన నిధులు ఇవ్వలేదు.. మేము మెడికల్ కాలేజీ కి నిధులు కేటాయించి వేగంగా నిర్మిస్తున్నాం. నితివంతంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పరిపాలన ఉంటుందని ముఖ్యమంత్రి గారు స్వయంగా చెప్పమన్నారు. ఎక్కడ అవినీతి కి ఆస్కారం లేకుండా కరీంనగర్ మేయర్ పాలన ఉంటుంది.. అభివృధి ప్రధాన రోడ్లకు పరిమితంగా కాకుండా వికేంద్రీకరణ చేసి అన్ని గల్లీలో అభివృద్ధి చేస్తాం.. గత ప్రభుత్వం,ఇప్పుడున్న కేంద్ర మంత్రి డంపింగ్ యార్డు తరలించే ప్రయత్నం చేయలేదు.. కరీంనగర్ డంపింగ్ యార్డు శాశ్వత పరిష్కారం చూపుతాం.. డంపింగ్ యార్డు తొలగించే బాధ్యత మాది. కరీంనగర్ ట్రాఫిక్ కష్టాలు తొలగిస్తూ రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.. కరీంనగర్ మత సామరస్యానికి వేదిక.. అభివృద్ధి లక్ష్యానికి అనుగుణంగా మత సామరస్యంగా పరిపాలన ఉంటుంది. జీహెచ్ ఎంసీ 30 డివిజన్లు ఆరు జోన్లు ఉండేవి..ఇపుడు 60 జోన్లు 12 డివిజన్లు అయ్యాయి. కరీంనగర్ లో కూడా ప్రతి డివిజన్ వారిగా ఆఫీస్ లు పెట్టి పరిపాలన వికేంద్రీకరణ చేస్తాం.. ఎక్కడ అవినీతి లేకుండా ఎఐ ఉపయోగించి సేవలు అందిస్తాం.. మున్సిపల్ అవినీతి లేకుండా పనులు చేస్తాం. భవిషత్ తాగు నీటి సమస్య లేకుండా,రోడ్లు,డ్రైనేజీ, పార్కులు ,విద్యుత్ సమగ్ర ప్రణాళిక ద్వారా ముందుకు పోతాం. నగరం పెరుగుతుంది ఉపాధి అవకాశాలు పెదగడానికి ప్రత్యేక ప్రణాళిక ద్వారా స్కీమ్స్ తీసుకొస్తాం.. ఇన్క్లూజివ్ గ్రోత్ ద్వారా అభివృధి చేస్తాం. అభివృద్ధి సంక్షేమం రెండు జోడెద్దుల్లా పని చేస్తాం. మేము ఎంఐఎం తో కుమ్మక్కయ్యామని మాట్లాడుతున్నారు.. అలాంటి ఆధారాలు ఉంటే చర్యలు తీసుకోండి.. అర్థరహితమైన ఆరోపణలు మంచిది కాదు. కాంగ్రెస్ 66 స్థానాల్లో పోటీ చేస్తుంది. బీఆర్ఎస్ బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారు. అభ్యర్థుల ఎంపిక లో మీరు అలయ్ బలాయి తీసుకొని ఒప్పందం కుదుర్చుకున్నారు. జిల్లా కేంద్రం మా ముగ్గురు మంత్రుల బాధ్యత అందుకే కలిసి పని చేస్తున్నాం. జిల్లా అభివృధి మాదే బాధ్యత. కేంద్ర మంత్రి బల్దియా కి నిధులు తీసుకొస్తా అంటున్నారు. అవినీతి మేయర్ ను చేర్చుకొని ప్రజలకు ఏం చెప్పదలుచుకున్నారు.. మా పార్టీ ఆయన ఆ మాజీ మేయర్ ను అవినీతి అనకొండ అన్నారు. పార్టీలు మారే ఆయన గురించి మాట్లాడితే మాకే అధిలనిపిస్తుంది. వేములవాడ కి 100 కోట్లు ఇస్తామన్నారు..ఒక్క రూపాయి ఇవ్వలేదు . మేము నిధులు కేటాయించి వేములవాడ అభివృద్ధి చేస్తున్నాం.. కొండగట్టు కి నిధులు కేటాయిస్తామని చెప్పారు.. చేశారా. కరీంనగర్ తీగల వంతెన అవినీతి జరిగింది..ఆ బ్రిడ్జి పై నడిచే పరిస్థితి లేదు. ఒక్కో జంక్షన్ కి కోట్ల రూపాయలు ఖర్చు అవినీతి చేశారు. కరీంనగర్ అవినీతికి అడ్డగా మారింది..దానిని కాపాడాలి. ఒక జెండా పెట్టడానికి మూడు దఫాలుగా కోట్లు ఖర్చు చేశారు. మేయర్ అభ్యర్థి కోట్లు ఖర్చు పెడుతున్నాడు..భూములు కబ్జా పెట్టారు.. మేము వచ్చిన తర్వాత దానిని కంట్రోల్ చేసాం. కరీంనగర్ మున్సిపల్ ఎన్నికలు అవినీతి కి నిజాయితీ పారదర్శక పాలన కి పోటీ అని కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థి వీసాలలో 50 శాతం కోత

● అమెరికా వీసా నిబంధనలలో మార్పులు

● అంతర్జాతీయ ఇమ్మిగ్రేషన్ అటార్నీ నడదూర్ ఎస్ కుమార్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అమెరికా వీసా నిబంధనలలో పెను మార్పులు సంభవించాయని అంతర్జాతీయ ఇమ్మిగ్రేషన్ అటార్నీ నడదూర్ ఎస్ కుమార్ తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది భారతీయ విద్యార్థులకు జారీ చేసే ఎఫ్-1 వీసాల్లో 50 శాతం తగ్గుదల నమోదైందన్నారు. హెచ్-1బీ వీసా నిబంధనల్లో వచ్చిన మార్పులు, పెరిగిన ఫీజులు, గ్రీన్ కార్డ్ కోసం వేచి చూడాల్సిన సుదీర్ఘ కాలం దృష్ట్యా, భారతీయులకు 'ఈబీ-5 ఇన్వెస్టర్ ప్రోగ్రామ్' ప్రస్తుతం ప్రత్యామ్నాయంగా మారిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక చర్చల్లో ఇమ్మిగ్రేషన్ ప్రధానాంశంగా ఉందన్నారు. దీనివల్ల భారత్ గణనీయంగా ప్రభావితమవుతోందన్నారు. విద్యార్థి, పని వీసాల నుంచి గ్రీన్ కార్డ్ బ్యాక్‌లాగ్‌ల వరకు భారతీయ దరఖాస్తుదారులు మునుపెన్నడూ లేని విధంగా కఠినమైన తనిఖీలను, జాప్యాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. అందుకే ఈబీ-5 ఇన్వెస్టర్ ప్రోగ్రామ్ వంటి ప్రత్యామ్నాయ మార్గాలను అర్థం చేసుకోవడం ఎంతో కీలకమన్నారు. విద్యార్థి వీసాల తగ్గుదల, హెచ్-1బీ నిబంధనల్లో మార్పులు, కఠినమైన కాన్సులర్ తనిఖీల కారణంగా ఈ ఏడాది ఎఫ్-1 స్టూడెంట్ వీసాలు 50 శాతం తగ్గాయన్నారు. విద్యార్థులు కేవలం గుర్తింపు పొందిన విద్యా సంస్థలకే దరఖాస్తు చేసుకోవాలని, రికార్డులు ఉంచుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, చిన్నపాటి దొంగతనాలు, రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనడం వంటి చిన్న పొరపాట్లు కూడా ఇప్పుడు వీసా నిరాకరణకు దారితీస్తాయని హెచ్చరించారు. మొత్తం హెచ్-1బీ వీసాలలో 70 శాతం భారతీయులకే లభిస్తున్నప్పటికీ, గ్రీన్ కార్డ్ కోసం 10 నుంచి 20 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ నిపుణులను అనిశ్చితిలో పడేస్తోందని పేర్కొన్నారు. ఎటువంటి కోటాలు లేని ఎల్-1 ఇంట్రా-కంపెనీ ట్రాన్స్‌ఫర్ వీసాలు స్థిరమైన మార్గాలని సూచించారు. ముఖ్యంగా అమెరికాలో కార్యకలాపాలు ప్రారంభించాలనుకునే టెక్స్‌టైల్ ఎగుమతిదారులకు ఇది గొప్ప అవకాశమన్నారు.

## ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీలు అభివృద్ధిలో దూసుకెళ్ళాలి

● కాంగ్రెస్, మిత్రపక్ష సిపిఎం అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి

● మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు తెచ్చే భాధ్యత నాది ● కీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మక్తల్ నియోజకవర్గం ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీలోని వార్డుల్లో ఉదయం నుండి ఉధృతంగా ప్రచారం నిర్వహించారు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. మిత్రపక్షమైన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తో కలిసి ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గత బి ఆర్ ఎస్ పాలనలో ఈ మున్సిపాలిటీలను నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం వచ్చాక అన్ని వార్డులలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి పైపులైన్లు వేయిస్తున్నామని తెలిపారు. గత పాలనలోమున్సిపాలిటీలు ఎట్లుండే, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎలా అభివృద్ధి చెందాయో ప్రజలు బేరీజు వేసుకోవాలని సూచించారు. ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓటేయ్యమని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆత్మకూరులో 121 కోట్లతో కృష్ణా నదిపై జూరాల వద్ద హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు. 15 కోట్లతో మున్సిపాలిటీలో సీసీ రోడ్లు, డ్రైనేజీల వేయిస్తున్నాని తెలిపారు. అదేవిధంగా 24 కోట్లతో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం, 3 కోట్లతో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో 6.15 కోట్ల తో 123 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని గుర్తు చేశారు. 319 కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని, ప్రతి పేదవాడికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం ఇస్తున్నామని తెలియజేశారు. త్వరలో నూతన బస్టాండు, మినీ స్టేడియం, పరమేశ్వర చెరువు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. అమరచింతలో ఏడుగురు కాంగ్రెస్ అభ్యర్థులు, మిత్ర పక్షమైన ముగ్గురు సిపిఎం అభ్యర్థులను భారీ మెజారిటీతో ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. అమరచింత అభివృద్ధికి పట్టం కట్టాలంటే మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరాలన్నారు. ఇప్పటికే కోట్ల రూపాయలతో అమరచింతను అభివృద్ధి చేస్తున్నామని, ఈ అభివృద్ధి ఇంకా ముందుకు సాగాలంటే అమరచింత మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం అనివార్యమన్నారు. 15 కోట్ల రూపాయలతో అమరచింతలు సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నామని మంత్రి తెలిపారు. 9 కోట్లతో 181 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. అమరచింతలోనే 269 కొత్త రేషన్ కార్డులు ఇచ్చామన్నారు. రోగులకు 60 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశామని మంత్రి గుర్తు చేశారు. 16.50 కోట్లతో మండల ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ బిల్డింగ్ నిర్మాణం చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఆత్మకూరు, అమరచింత మధ్యన మినీ ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వంలో మక్తల్ లో వందల కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా ఆత్మకూరు,అమరచింత మున్సిపాలిటీలను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లవచ్చని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.

# ప్రజా ప్రభుత్వంలో పట్టణాల్లో ప్రశాంత వాతావరణం

● అభివృద్ధి ముందుకు సాగడానికి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి ● ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఆలోచన చేసే ప్రభుత్వం మాది ● అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చాం ● మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఎన్ని వేల కోట్లయినా ఇస్తాం ● మధిర పట్టణంలో మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు ఒడి ఒడిగా ముందుకు సాగడానికి, సంక్షేమ ఫలాలు అన్ని వర్గాలకు చేరడానికి ఎన్నికలు జరుగుతున్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర ప్రజలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన మధిర పట్టణంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. మున్సిపల్, విద్యా రెండు శాఖలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉన్నాయి వారు ఈ రెండు శాఖలపై ప్రత్యేకంగా దృష్టి సారించి ముందుకు తీసుకు వెళ్తున్నారని తెలిపారు. మురుగు నీటిని శుద్ధి చేసేందుకు రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఎస్టీపీలు మంజూరు చేశారని, పట్టణాల్లో ఆసుపత్రులు, విద్యావ్యవస్థ, ఎలక్ట్రిసిటీ ఈ రంగాల్లో ప్రపంచంలో వస్తున్న పరిణామాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు.

గత ప్రభుత్వ కాలంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ప్రతినెలా 15వ తారీకు తర్వాతే వచ్చేవి కానీ మేము అధికారంలోకి రాగానే ప్రతి నెల మొదటి తారీకునే టెన్షనుగా ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో జీతాలు జమ చేస్తున్నామని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మా ప్రభుత్వం కృషి చేస్తుంది, ఉద్యోగుల సంక్షేమం కోసం కోటి రూపాయల ప్రమాద బీమా కార్యక్రమాన్ని అమలు చేయబోతున్నాం ఇవన్నీ నిరంతరం కొనసాగాలి, ఉద్యోగులు ప్రభుత్వంతో కలిసి నడవాలి ఉద్యోగ వర్గాలు కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని డిప్యూటీ సీఎం కోరారు. 2047 విజన్ డాక్యుమెంట్ ను ఇటీవల గ్లోబల్ సమ్మిట్‌లో విడుదల చేశాం. మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాం ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తెలంగాణ రాష్ట్రం చేరుకుందని తెలిపారు. రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పరిపాలించిన వారు పట్టణాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగులు, మహిళలు అన్ని రంగాలను గాలికి వదిలేసారని ఆరోపించారు. ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచాలన్న ఆలోచనలను గత ప్రభుత్వం చేయలేదని అన్నారు. అటువంటి వారికి ఓట్లు వేస్తే సన్న బియ్యం పోయి తిరిగి మొద్దు బియ్యం వస్తాయి, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉండదు, ఉద్యోగుల జీతాలు ప్రతినెలా 15వ తారీకు తర్వాతే పడతాయి అన్నారు. గతంలో అధికారంలో ఉన్నవారు పట్టణాల్లో వాళ్లను ఇబ్బందులకు గురి చేశారు శాంతి భద్రతలు లేకుండా పోయాయి. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు జవాబుదారీగా ఉండాలని శాంతియుత వాతావరణం లో పట్టణాలు అభివృద్ధి చెందాలని అధికారులను ఆదేశించాము, అంతటా ప్రశాంత వాతావరణం నెలకు ఉందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ నగరాలు పట్టణాలన్నిటిలో సాధ్యమైనంత మేరకు మౌలిక సదుపాయాలను, మెరుగైన వసతులు కల్పిస్తూ ముందుకు పోతుందని తెలిపారు. అర్హత కలిగిన పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చామని, బహిరంగ మార్కెట్లో 55 రూపాయలు కిలో పలికే మేలు రకం బియ్యాన్ని ప్రతి కుటుంబ సభ్యునికి ఆరు కిలోల చొప్పున లెక్కగట్టి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. డబ్బులు ఆదా అయితే కుటుంబంలో సభ్యుల అవసరాలు తీరుతాయన్న ఆలోచనతో 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం లబ్ధిదారుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు ప్రతినెల ఆ విధులు చెల్లిస్తుందని వివరించారు. వడ్డీ లేని రుణాల కింద రాష్ట్రంలోని మహిళలకు 27 వేల కోట్ల విలువైన చెక్కులను ఇప్పటికే పంపిణీ చేశామన్నారు. ఎన్ని సంఘాలు ఏర్పాటు చేసుకున్న, ఎన్ని వేల కోట్లయినా వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వారితో సోలార్ విద్యుత్ ఉత్పత్తి, పెట్రోల్ బంకుల నిర్వహణ, కుటీర పరిశ్రమలు పెట్టించడం, బ్యాంకులతో సమన్వయం చేసుకుంటూ రుణాలు ఇప్పించడం వంటి పనులు చేపట్టామన్నారు. నగరంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం కల్పించాము మహిళల పక్షాన ప్రతి నెల ఆర్టీసీకి ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందని తెలిపారు. ఉత్పత్తి రంగానికి కావలసింది నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తు ఇ0దుకు అవసరమైన అన్ని రకాల చర్యలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని ముందుకు పోతుందని ఫలితంగా రాష్ట్రంలో కుటుంబ జీవన పరిస్థితులు మెరుగుపడ్డాయని తెలిపారు.

మన బిడ్డలకు ఉద్యోగాలు రావాలంటే స్కిల్స్ ఉన్న కోర్సులు నేర్పించాలి అందుకే రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ఐటిఐ లను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దుతున్నామని, ఇవన్నీ కార్పొరేషన్లు, మున్సిపల్ కేంద్రాల్లోనే ఉన్నాయని తెలిపారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ - సర్కిల్-44, మెట్టుగూడ

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన

నిట్ నెం.05/EEII/CIR-44/SBZ/GHMC/2025-26, తేది: 07-02-2026

**పని పేరు:** (సంవత్సరం 2026 కోసం) (రీకాల్) జనవరి 2026 నుండి డిసెంబర్ 2026 వరకు, అన్ని వార్డులు-177 & 178, డివిజన్ - 44, మెట్టుగూడ, ఎస్‌బిజెడ్, జిహెచ్ఎంసి పరిధిలో వర్షపు నీటి కాలువలు/నాలాల వార్షిక పూడికతీత పనులు (యాంత్రిక మరియు మాన్యువల్ పద్ధతుల ద్వారా) నిర్వహించడం. **అంచనా వ్యయం రూ. లక్షలలో : 13.50 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం :** 09-02-2026 మ॥ 1.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 12-02-2026 మ॥ 1.00 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ - II, సర్కిల్ - 44, మెట్టుగూడ, GHMC, సికింద్రాబాద్ జోన్, సెల్ నెం. 970440507. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ - II, సర్కిల్-44, మెట్టుగూడ, సికింద్రా బాద్ జోన్, GHMC

DIPR.RO.No.15137-PP/CL/Advt/1/2025-26 , Dt: 09-02-2026

**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

**Regd. Office:** Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427.

దిగువ శాఖల నుండి up to 31-03-2025 & All other 6 months tenure gold loans up to 30-06-2025 and EMI gold loans due up to 31.12.2025.Also those gold loans where interest is due and not paid up to 31.12.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై ఋణం తీసుకున్నవారందరికి ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 26.02.2026 ఉ . 10. 00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**Auction Date: 26.02.2026 - MAHABOOBNAGAR DISTRICT - JEDCHERLA:** 2352002117, 2352002190, 2352002233, 2352002272, 2352002343, 2352002387, 2352002396, 2352002638, 2352002651, 2352002678, 2352003099, 2352003225, 2352003226, 2352003232, 2352003246, 2352003247, 2352003261, 2352003297, 2352003308, 2352003331, 2352003335, 2352003339, 2352003346, 2352003370, 2352003376, 2352003391, 2352003404, 2352003405, 2352003433, 2352003452, 2352003475, 2352003478, 2352003488, 2352003507, 2352003536, 2352003537, 2352003540, 2352003551, 2352003555, 2352003558, 2352003567, 2352003577, 2352003578, 2352003584, 2352003593, 2352003604, 2352003681, 2352003828, 2352003853, 2352003965, 2352004036, 2352004051, 2352004100, 2352004103, 2352004154, 2352004174, 2352004190, 2352004264. **MAHANOOBNAGAR:** 2353002385, 2353002761, 2353002763, 2353002862, 2353002872, 2353002909, 2353003147, 2353003318, 2353003337, 2353003338, 2353003339, 2353003343, 2353003381, 2353003399, 2353003407, 2353003433, 2353003564. **Auction Date: 26.02.2026 - NAGARKURNOOL DISTRICT - KALWAKURTHY:** 4110001970, 4110001978, 4110002424, 4110002433. **NAGARKURNOOL:** 4193000630, 4193000690, 4193000852, 4193000938, 4193000968, 4193000984, 4193001001, 4193001008, 4193001029, 4193001051, 4193001151, 419301671. **Auction Date: 26.02.2026 - WANAPARTHY DISTRICT - PEBBAIR:** 4208000132, 4208000347, 4208000406, 4208000525, 4208000536, 4208000551, 4208000650, 4208000652, 4208000708, 4208000721, 4208000724, 4208000763, 4208000786, 4208000807, 4208000825, 4208000826, 4208000827, 4208000848, 4208000984. **WANAPARTHY-BUS STAND ROAD:** 4090000692, 4090000741, 4090000813, 4090000899, 4090000911, 4090000916, 4090000925, 4090000970, 4090000983, 4090000996, 4090001020, 4090001055, 4090001131, 4090001136, 4090001471, 4090001504, 4090001572.

**వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 10.03.2026 ఉ. 10.00 గం.లకు MAHABOOBNAGAR DISTRICT - MAHANOOBNAGAR:** FIRST FLOOR, GOKULA COMPLEX , H.NO:7-5-113/5/B, , ABOVE BANK OF INDIA, HYDERABAD ROAD., OPPOSITE PADMAVATHI COLONY BUSSTOP , MAHABOOBNAGAR, TELANGANA , 509002, **NAGARKURNOOL DISTRICT - NAGARKURNOOL:** 2. First Floor,Door No 16/3,Yerragadda,Nallavelli Road,Nagarkurnool,Mahaboob Nagar District.. Telengana 509209, **WANAPARTHY DISTRICT - PEBBAIR:** First Floor, No. 17-145,146, First Floor,Door No.17-145,146,near subhas chowk,Wanarpathy Road,Pebbair,,Telengana-509104 .. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డ్ ,పాన్ కార్డుని చూపించాలి. వేలం పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి

MUTHOOT FINCORP LTD

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## అగాథంలో అగ్నిసాక్షి బంధాలు!

భారతదేశం, మలేషియా దేశాల మధ్య తాజాగా కుదిరిన పదకొండు కీలక ఒప్పందాలు రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో ఒక నూతన అధ్యాయాన్ని లిఖించాయి. ముఖ్యంగా సెమీకండక్టర్లు, రక్షణ, ఇంధన రంగాల్లో ఈ ఒప్పందాలు భారతదేశానికి దీర్ఘకాలిక ప్రయోజనాలను చేకూర్చనున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో చిప్ సరఫరా వ్యవస్థలో మలేషియాకు దశాబ్దాల అనుభవం ఉంది. ప్రపంచ సెమీకండక్టర్ వాణిజ్యంలో సుమారు పదమూడు శాతం వాటాను కలిగి ఉన్న మలేషియాతో చేతులు కలపడం వల్ల భారత్ తన సొంత చిప్ తయారీ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుకునే అవకాశం ఉంది. సెమీకండక్టర్ డిజైన్ రంగంలో భారతదేశానికి ఉన్న ప్రతిభను, తయారీ, ప్యాకేజింగ్ రంగాల్లో మలేషియాకు ఉన్న నైపుణ్యాన్ని ఈ ఒప్పందం అనుసంధానిస్తుంది. దీనివల్ల సరఫరా గొలుసులో ఎదురయ్యే ఆటంకాలను అధిగమించి స్థిరమైన సాంకేతిక వృద్ధిని సాధించడానికి మార్గం సుగమం అవుతుంది.

రక్షణ రంగంలో ఈ ఒప్పందాలు వ్యూహాత్మక ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. రెండు దేశాలు కూడా రష్యా తయారీ సుఖోయ్ యుద్ధ విమానాలను ఉపయోగిస్తున్న నేపథ్యంలో వీటి నిర్వహణ, సాంకేతిక నైపుణ్యం పంచుకోవడానికి ప్రత్యేక వేదికను ఏర్పాటు చేయడం విశేషం. దీనివల్ల విడిభాగాల కొరత వంటి సమస్యలను ఇరు దేశాలు పరస్పర సహకారంతో పరిష్కరించుకోవచ్చు. అలాగే ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో భాగంగా సమాచార మార్పిడి, సైనిక విన్యాసాల విస్తరణపై కూడా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణకు ఈ రక్షణ భాగస్వామ్యం ఎంతో దోహదపడుతుంది.

ఇంధన రంగంలో క్లీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ పై కుదిరిన అవగాహన ఒప్పందాలు భారతదేశ పర్యావరణ లక్ష్యాలకు మద్దతుగా నిలుస్తాయి. మలేషియాకు చెందిన ప్రముఖ ఇంధన సంస్థలు భారతదేశంలోని సౌర శక్తి, హరిత హైడ్రోజన్ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టడానికి మొగ్గు చూపుతున్నాయి. ఇది భారతదేశం నెట్ జీరో లక్ష్యాలను చేరుకోవడానికి సహాయపడటమే కాకుండా ఇంధన భద్రతను పటిష్ఠం చేస్తుంది. కేవలం ఇవే కాకుండా డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, పర్యాటకం, సంప్రదాయ వైద్యం వంటి రంగాల్లో కూడా సహకారాన్ని పెంపొందించుకోవడానికి ఇరు దేశాలు అంగీకరించాయి.

స్థానిక కరెన్సీల్లో వాణిజ్యం జరుపుకునేందుకు కుదిరిన ఒప్పందం వల్ల డాలర్ పై ఆధారపడటం తగ్గి వ్యాపార లావాదేవీలు మరింత సులభతరం అవుతాయి. ఇది భారతీయ ఎగుమతిదారులకు, చిన్న తరహా పరిశ్రమలకు గొప్ప ఊరటనిస్తుంది. మలేషియాలో నివసిస్తున్న సుమారు ముప్పై లక్షల మంది భారత సంతతి ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సామాజిక భద్రత, కార్మికుల సంక్షేమంపై కూడా ఒప్పందాలు చేసుకున్నారు. ఈ మొత్తం పదకొండు ఒప్పందాలు భారతదేశానికి ఆగ్నేయ ఆసియాలో ఒక బలమైన ఆర్థిక, వ్యూహాత్మక శక్తిగా నిలబెట్టడానికి పునాది వేస్తాయి.

ఈ ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంలో డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తున్నాయి. మలేషియా తన దేశంలో ఉన్నత స్థాయి డిజిటల్ చెల్లింపు వ్యవస్థను మెరుగుపరుచుకోవడానికి భారతదేశపు అనుభవాన్ని ఉపయోగించుకోవాలని భావిస్తోంది. దీనివల్ల రెండు దేశాల మధ్య వర్తకం సులభతరం అవ్వడమే కాకుండా, పారదర్శకత పెరుగుతుంది. సెమీకండక్టర్ల సరఫరాలో మలేషియాకున్న అనుభవం భారత్ చేపట్టిన ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలకు ఒక గొప్ప ప్రేరణగా నిలుస్తుంది. భారతదేశంలోని నైపుణ్యం కలిగిన మానవ వనరులు, మలేషియాలోని అధునాతన యంత్ర సామగ్రి కలిస్తే ఆసియాలోనే అతిపెద్ద తయారీ కేంద్రంగా భారత్ ఎదిగే అవకాశం ఉంది. ఇది కేవలం పారిశ్రామిక వృద్ధికి మాత్రమే కాకుండా, లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది.

రవాణా, అనుసంధాన రంగాల్లో ఈ ఒప్పందాలు సరికొత్త మార్పులకు శ్రీకారం చుట్టనున్నాయి. మలేషియాలోని ఓడరేవుల నిర్వహణలో ఉన్న నైపుణ్యం, భారతదేశ తీరప్రాంత అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుంది. సాగరమాల వంటి పథకాల ద్వారా భారతదేశం తన నీటి వనరులను ఆర్థిక ప్రయోజనాల కోసం వినియోగించుకోవాలని చూస్తోంది, ఇందులో మలేషియా పెట్టుబడులు, సాంకేతిక సహకారం అత్యంత కీలకం. ఇంధన రంగంలో భాగంగా విద్యుత్ వాహనాల తయారీకి అవసరమైన ముడి పదార్థాల సేకరణ, బ్యాటరీ సాంకేతికతపై కూడా ఇరు దేశాలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. ఇది పర్యావరణ పరిరక్షణతో పాటు వాహన రంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకువస్తుంది.

విద్య, పరిశోధన రంగాల్లో పరస్పర సహకారం వల్ల రెండు దేశాల విశ్వవిద్యాలయాల మధ్య విజ్ఞాన మార్పిడి జరుగుతుంది. మలేషియాలో భారతీయ విద్యా సంస్థల ప్రాతినిధ్యం పెరగడం వల్ల అక్కడ ఉన్న భారతీయ విద్యార్థులకు, స్థానిక ప్రజలకు తక్కువ ఖర్చుతో కూడిన నాణ్యమైన విద్య అందుతుంది. వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు, ఆహార భద్రతపై కుదిరిన ఒప్పందాలు రైతులకు మేలు చేస్తాయి. ముఖ్యంగా పామాయిల్ దిగుమతులపై ఆధారపడటం తగ్గించి, స్థానికంగా సాగు పెంచడానికి అవసరమైన పరిశోధనల్లో మలేషియా శాస్త్రవేత్తల సహకారం లభిస్తుంది. ఇరు దేశాల ప్రధానుల మధ్య జరిగిన ఈ చర్చలు, కుదిరిన ఒప్పందాలు భవిష్యత్తులో ఆసియా ఖండం ఆర్థికంగా ఎదగడానికి ఒక దిక్సూచిలా నిలుస్తాయి.

సాంస్కృతిక, పర్యాటక రంగాల్లో ఈ ఒప్పందాలు రెండు దేశాల ప్రజల మధ్య సంబంధాలను మరింత దృఢతరం చేస్తాయి. భారతదేశపు అపారమైన సాంస్కృతిక వారసత్వం, మలేషియాలోని విభిన్న జాతుల జీవనశైలిని అనుసంధానిస్తూ పర్యాటక ప్యాకేజీలను రూపొందించడం వల్ల పర్యాటక రంగం భారీగా పుంజుకుంటుంది. ముఖ్యంగా ఆధ్యాత్మిక పర్యాటకంపై ఆసక్తి ఉన్న మలేషియన్లకు భారతదేశంలోని ప్రదేశాలను సందర్శించడం ఇప్పుడు మరింత సులభతరం అవుతుంది. దీనివల్ల విమానయాన రంగం అభివృద్ధి చెందడమే కాకుండా, సేవా రంగంలో అనేక కొత్త ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. వైద్య రంగంలో భారతదేశపు ఆయుర్వేద, సిద్ధ వైద్య విధానాలకు మలేషియాలో గుర్తింపు లభించడం వల్ల మన దేశపు ప్రాచీన వైద్య విజ్ఞానం అంతర్జాతీయ స్థాయికి చేరుతుంది. సైబర్ భద్రత, అంతరిక్ష పరిశోధన రంగాల్లో సహకారం ఈ ఒప్పందాల్లో మరో ప్రధానాంశం. పెరుగుతున్న డిజిటల్ నేరాలను అరికట్టడానికి, సురక్షితమైన డేటా నిర్వహణ కోసం ఇరు దేశాల భద్రతా సంస్థలు కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నాయి. అంతరిక్ష రంగంలో భారతదేశపు ఇస్రో సాధించిన విజయాలను మలేషియా అభినందిస్తూ, ఉపగ్రహ ప్రయోగాల్లో భారత్ సహాయాన్ని కోరుతోంది. దీనివల్ల అంతరిక్ష వాణిజ్యంలో భారతదేశ వాటా పెరుగుతుంది. వాతావరణ మార్పులను గమనించడానికి, విపత్తు నిర్వహణలో పరస్పర సమాచార మార్పిడికి ఈ ఉపగ్రహ సహకారం ఎంతో కీలకంగా మారుతుంది. ఇది రెండు దేశాల రక్షణ వ్యవస్థలకు అదనపు బలాన్ని ఇస్తుంది.

మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రహదారులు, వంతెనల నిర్మాణంలో మలేషియాకు ఉన్న అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాన్ని భారతదేశం వినియోగించుకోనుంది. ముఖ్యంగా స్మార్ట్ సిటీల నిర్మాణంలోనూ, పట్టణ ప్రణాళికలోనూ మలేషియా సంస్థల భాగస్వామ్యం భారతీయ నగరాల రూపురేఖలను మార్చగలదు. ఇరు దేశాల మధ్య కుదిరిన ఈ పదకొండు ఒప్పందాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, ఎప్పటికప్పుడు వాటి పురోగతిని సమీక్షించడానికి ఒక ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఈ సమగ్ర భాగస్వామ్యం ఆసియా పసిఫిక్ ప్రాంతంలో భారతదేశాన్ని ఒక బలమైన ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దడమే కాకుండా, చైనాతో పోటీలో వ్యూహాత్మక ఆధిక్యతను అందిస్తుంది.

మొత్తం మీద , భారతదేశం, మలేషియా మధ్య కుదిరిన ఈ చారిత్రాత్మక ఒప్పందాలు కేవలం రెండు దేశాల మధ్య వ్యాపారాన్ని పెంచడమే కాకుండా, దక్షిణాసియా, ఆగ్నేయాసియా ప్రాంతాల మధ్య ఒక బలమైన ఆర్థిక వారధిని నిర్మించాయి. సెమీకండక్టర్లు, రక్షణ, హరిత ఇంధనం వంటి కీలక రంగాలలో సహకారం ద్వారా భారత్ తన పారిశ్రామిక సామర్థ్యాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే అవకాశం ఉంది. ఈ భాగస్వామ్యం వల్ల అటు సాంకేతిక పరిజ్ఞానం, ఇటు పెట్టుబడులు వెల్లువెత్తడమే కాకుండా, భవిష్యత్తులో ఎదురయ్యే ఆర్థిక సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఇరు దేశాలకు ఒక రక్షణ కవచంలా పనిచేస్తుంది. రాబోయే దశాబ్ద కాలంలో ఈ ఒప్పందాల ఫలితంగా భారతదేశం ఒక గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా ఎదగడమే కాకుండా, అంతర్జాతీయ రాజతంత్రంలో తన ప్రాధాన్యతను మరింత సుస్థిరం చేసుకుంటుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

# పసలేని వైసీపీ వితండవాదం

- ఆది నుంచి అదే ధోరణి వ్యవహారం
- ఆధారాలు కంటి కనిపిస్తున్నా గంతలు కట్టే యత్నం
- గొడ్డలి పోటును గుండె పోటుగా మార్చగలిగే సమర్థనాయకత్వం
- తమ కళంకాలను ఎదుటివారికి ఆపాదించగల నెరజాణతత్వం
- చుక్కపాలు, వెన్న లేకుండా రసాయనాలతో నెయ్యి తయారైందన్నసిట్
- అయినా అసలు స్వమివారి లడ్డూ కి కల్తీ మలికి అంటలేదంటున్న నేతలు





వాసంశెట్టి సుభాష్
కార్మికశాఖ మంత్రి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

నలుగురూ నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్నట్టుగా ఉంది వైసీపీ పరిస్థితి.వైఎస్ వివేకా డెత్ మిస్టరికి సంబంధించి గొడ్డలి వేటును గుండెపోటుగా ఏమర్చాలని యత్నిం విఫలమైన వైసీపీ తిరుమల లడ్డూ విషయంలోను అదే వితండవాదానికి తెరలేపడమేమిటనే ప్రశ్నలు ఉత్పన్నమవు తున్నాయి.అసలు అది నెయ్యే కాదు.! అలాంటప్పుడు కల్తీ నెయ్యి.. అని ఎలా అంటాం.? ఇదీ వైసీపీ క్యాడర్ తోపాటు వైసీపీ అను'కుల' మీడియా కూడ చేస్తున్న వాదనలో అసలు పసలేదు. జరిగిన తప్పును ఒప్పుకుని క్షమాపణ చెప్పాల్సిందిపోయి నిసిగ్గుగా ఎదురుదాడి చేస్తుండడంతో భక్తులు సైతం నివ్వెరపోతు న్నారనడంలో సందేహం లేదు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి అనగానే ముందుగా గుర్తుకొచ్చేది, 'మహా ప్రసాదం' అయిన 'లడ్డూ'.!వెంకటేశ్వర స్వామిని ఎంత భక్తితో కొలుస్తామో, ఆ లడ్డూ ప్రసాదం పట్ల కూడా హిందువులు అంతే, భక్తితో వుంటారు.మార్కెట్లో స్వీట్ షాపుల్లో దొరికే సాధారణ లడ్డూ కాదు, లడ్డూ ప్రసాదమంటే. కోట్లాది మంది భక్తుల మనోభావాలతో ముడిపడింది వెంకన్న లడ్డూ ప్రసాదం. అలాంటి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యిని వైసీపీ హయాంలో వినియోగించారన్నది ప్రధాన ఆరోపణ. ఓ నివేదిక ఆధారంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రకటన,అప్పట్లో అందర్నీ విస్మయానికి గురిచేసింది.( పభుత్వాధినేతగా, తన రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయంలో జరిగిన కల్తీ నెయ్యి వ్యవహారంపై ముఖ్యమంత్రి ప్రకటన చేయడమే కాదు, విచారణకు కూడా ఆదేశించడంతో వైసీపి బాగొతం బట్టబయలు అయింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కనుక స్పందించకపోయి ఉంటే వైసీపి కల్తీ కుట్రల వ్యవహారం వెలుగులోకి

వచ్చి ఉండేది కాదు. భక్తుల మనోభావాలను కాపాడాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయానికి జాతీయ స్థాయిలోనే ప్రశంసలు లభిస్తే వైసీపీ మాత్రం తన తప్పును కప్పు పుచ్చుకునే యత్నంలో ఎదురుదాడితో కాలక్షేపం చేయడాన్ని భక్తులు హేళన చేస్తున్నారు. ఈ కేసులో ఇప్పటిదాకా చాలా అరెస్టులు జరిగాయి.. కల్తీ నిజమని, దర్యాప్తు సంస్థ ఆ(రెడీ తేల్చింది. అయితే, నెయ్యి అస్సలు వాడకుండా, రసాయనాలతో నింపేశారన్నది సిట్ బృందం తేల్చిన అంశం. అద్గదీ అసలు సంగతి.. నెయ్యే వాడలేదు కాబట్టి, కల్తీకి ఆస్కారమేది.? అంటూ వైసీపీ క్యాడర్, వైసీపీ అను'కుల' మీడియా చిత్రమైన వాదనను సిగ్గు లేకుండాతెరపైకి తెస్తున్నాయి.అంతలోనే, ప్రత్యేక దర్యాప్తు బృందం లడ్డూ ప్రసాదంలో స్వచ్ఛమైన నెయ్యినే వాడినట్లు తేల్చిందంటూ అదే వైసీపీ క్యాడర్, వితండవాదానికి తెరలేపడం గమనార్హం. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగంతో డబ్బు దోచుకోవడంతో పాటు శ్రీవారి పవిత్రత దెబ్బతీయాలనేదే గత పాలకుల అసలైన కుట్ర బహిర్గతం అయింది. అయినప్పటికీ వైసీపీ నాయకులలో పశ్చాతాపం కనపడకపోగా దుష్ప్రచారానికి ఎగబడతూ ఇంకా మహాపాపాన్ని మూట గట్టుకుంటున్నారు. గత పాలనలో తిరుమల విషయంలో ఘోర అపచారానికి పాల్పడ్డారు. భక్తుల మనోభావాలతో ఆడుకున్నారు. 2022లో సీఎఫ్‌టీఆరఐ చాలా స్పష్టంగా కల్తీ జరుగుతోందని చెప్పినా పట్టించుకోకుండా యథేచ్ఛగా కొనసాగించారు. అదే కల్తీ నెయ్యిని వాడిన లడ్డూను లక్షల మంది భక్తులకు ప్రసాదంగా ఇచ్చి గత పాలకులు మహా పాపానికి పాల్పడ్డారు. గత ఐదేళ్లలో లడ్డూ ప్రసాదం తినాలం టేనే భక్తులు భయపడిన పరిస్థితి ఉండేది. మానసికంగా ఇబ్బందులు పడ్డారు. 2022లో వచ్చిన నివేదికను తొక్కిపెట్టారు. ఉద్దేశపూర్వకంగా అక్రమాలు చేయడానికే గత పాలకులు నాటి నివేదికను దాచేశారన్న సంగతి లోకం కోడై కూసున్న గాని వైసీపీ నాయకులు మాత్రం అసత్య ప్రచారాలతో నవ్వులపా లవుతు న్నారు.

వైసీపీ పాలనలోభగవంతుడు అంటే లెక్కలేనితనంగా వ్యవహరించారు. హైందవం పట్ల జగన్‌కు విశ్వాసం లేదు. తిరుమల లడ్డూ విషయంలో దుర్మార్గం, మహాపాపం చేశారు. చరిత్రలో శ్రీవేంకటేశ్వర స్వామితో ఎవరూ ఆటలాడుకోలేదు. బ్రిటీషర్లు కూడా సంప్రదాయాలు, ఆచారాలను గౌరవించారు. వాళ్లకంటే హీనంగా గత పాలకులు వ్యవహరించారు. నాడు లడ్డూ కల్తీకి పాల్పడిందే కాక ఇప్పుడు మళ్లీ ఎదురుదాడి చేసి, జరిగిన ఘటనను డైవర్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. సీబీఐ నివేదికలో కల్తీ లేదని ఎక్కడా నిర్ధారించలేదు. కరడు గట్టిన నేరస్థులు అసత్యాన్ని కూడా నిజంగా నమ్మించేందుకు ప్రయత్నిస్తారు. ఇప్పుడు వైసీపీ అదే పని చేస్తోంది. హిందూ విశ్వాసాల మీద జరిగిన దాడి. తప్పు చేసిన వైసీపీ వారు ఏడుకొండల వాడికి క్షమాపణ చెప్పి తీరాల్సిందే. లేకపోతే ఖర్మ అనేది వారిని వెంటాడడం ఖాయం.

# అగ్రరాజ్యం స్వరం మారిందా?

- దౌత్య రంగంలో భారతదేశం సాధించినమైలురాయి
- దక్షిణ ఆసియా రాజకీయాల్లో పాకిస్థాన్‌కు ప్రాధాన్యతనిచ్చిన అమెరికా
- తాజా పరిణామాలతో భారతదేశ ప్రాదేశిక సమగ్రతకు మద్దతు
- భారతదేశ సార్వభౌమాధికారానికి గుర్తింపు దక్కేలా కాశ్మీర్ పై మారిన వైఖరి
- చైనా దూకుడు తగ్గించేందుకే భారత్ అమెరికాల మధ్య బంధం



తేజస్విని
హైదరాబాద్

అంతర్జాతీయ దౌత్య రంగంలో భారతదేశం సాధించిన ఒక గొప్ప మైలురాయిగా అమెరికా తాజాగా విడుదల చేసిన నూతన రాజకీయ పటాన్ని పేర్కొనవచ్చు. దశాబ్దాలుగా దక్షిణ ఆసియా రాజకీయాల్లో పాకిస్థాన్‌కు ప్రాధాన్యతనిచ్చిన అమెరికా, ఇప్పుడు తన వైఖరిని మార్చుకుని భారతదేశ ప్రాదేశిక సమగ్రతకు మద్దతు తెలపడం ఒక కీలక పరిణామం. ముఖ్యంగా రష్యా నుండి చమురు దిగుమతులను తగ్గించుకోవాలనే షరతుతో కూడిన వాణిజ్య ఒప్పందం జరిగినప్పటికీ, ప్రపంచ వేదికపై భారత సరిహద్దులను అమెరికా అధికారికంగా గుర్తించడం చైనా, పాకిస్థాన్‌ల అక్రమ వాదనలకు చెక్ పెట్టినట్లయింది.

**పాక్ ఆక్రమిత కాశ్మీర్ :** అమెరికా వాణిజ్య ప్రతినిధి కార్యాలయం విడుదల చేసిన తాజా పటంలో పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతాన్ని ఎటువంటి వివాదాస్పద చుక్కల గీతలు లేకుండా నేరుగా భారతదేశంలోనే అంతర్భాగంగా చూపించారు. గతంలో అమెరికా ఈ ప్రాంతాన్ని వివాదాస్పదమైనదిగా పరిగ ణించేది, కానీ ఇప్పుడు తీసుకున్న ఈ నిర్ణయం భారతదేశ సార్వభౌమాధికా రానికి లభించిన అతిపెద్ద గుర్తింపు. ఇది కాశ్మీర్ అంశంలో అంతర్జాతీయంగా పాకిస్థాన్ చేస్తున్న తప్పుడు ప్రచారానికి గట్టి దెబ్బ.

**అక్సాయ్ చిన్:** చైనా అక్రమంగా తన ఆధీనంలో ఉంచుకున్న అక్సాయ్ చిన్ ప్రాంతాన్ని కూడా అమెరికా తన అధికారిక మ్యాప్‌లో భారతదేశ భూభాగంగానే గుర్తించింది.చైనా తన కొత్త పటాల ద్వారాభారత భూభాగాలను తనవిగా చెప్పుకుంటున్న తరుణంలో, అమెరికా భారత్ పక్షాన నిలబడటం వ్యూహాత్మ కంగా చాలా ప్రాధాన్యత కలిగిన అంశం. ఇది చైనా దూకుడును అడ్డుకోవడం లో భారత్ మరియు అమెరికాల మధ్య పెరుగుతున్న రక్షణ, రాజకీయ బంధానికి నిదర్శనం.

**రష్యా చమురు దిగుమతుల తగ్గింపు :** అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో భారతదేశం తన చమురు దిగుమతి విధానంలో భారీ మార్పులు చేసింది. గతంలో ఉక్రెయిన్ యుద్ధం సమయంలో రష్యా నుండి భారీ గా చమురు కొనుగోలు చేసిన భారత్, ఇప్పుడు అమెరికా ఒత్తిడి మరియు షరతుల మేరకు ఆ కొనుగోళ్లను గణనీయంగా తగ్గించుకుంది.

**దిగుమతులలో భారీ కోత**: 2025 డిసెంబర్ నాటికి భారతదేశం రష్యా నుండి రోజుకు దాదాపు 2.2 మిలియన్ బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకునేది. అయితే, 2026 ఫిబ్రవరి నాటికి ఇది కేవలం 1 మిలియన్ బ్యారెళ్లకు పడిపోయింది. అంటే కేవలం రెండు నెలల వ్యవధిలోనే 50% కంటే ఎక్కువ దిగు మతులు తగ్గాయి.

**అమెరికా చమురు కొనుగోళ్ల పెంపు:** రష్యా నుండి తగ్గించిన వాటాను భర్తీ చేయడానికి భారత్ ఇప్పుడు అమెరికా నుండి రోజుకు 1.1 మిలియన్ బ్యారెళ్ల చమురును కొనుగోలు చేస్తోంది. దీనివల్ల రష్యా స్థానాన్ని అమెరికా భర్తీ చేసినట్లయింది.

**భారతదేశంపై ఆర్థిక భారం:** రష్యా నుండి చమురు తగ్గించి అమెరికా నుండి కొన డం వల్ల భారతదేశంపై ఆర్థికంగా ఒత్తిడి పెరుగుతోంది. దీనికి ప్రధాన కారణాలు:

**డిస్కౌంట్ కోల్పోవడం**: రష్యా భారత్‌కు అంతర్జాతీయ ధరల కంటే బ్యారెల్‌కు దాదాపు 15 నుండి 20 డాలర్ల వరకు తక్కువకే చమురు ఇచ్చేది. ఇప్పుడు అమె రికా నుండి కొంటున్న చమురు అంతర్జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా ఉండటంతో భారత్ అధికంగా చెల్లించాల్సి వస్తోంది.

**ధరల పెరుగుదల:** రష్యా చమురు తగ్గడం వల్ల దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు రూ. 5 నుండి రూ. 8 వరకు పెరిగే అవకాశం ఉందని విశ్లేషణలు చెబుతున్నాయి. ఇది సామాన్య ప్రజలపై భారంగా మారుతుంది. అమెరికా పెనాల్టీ వ్యూహం – భారత్ రాజీ పడిందా?అమెరికా భారత్‌ను ఒక రకమైన దౌత్యపరమైన ఒత్తిడికి గురిచేసింది.

**25% పెనాల్టీ టారిఫ్:** రష్యా నుండి చమురు కొనుగోలు చేసినందుకు గాను భారతీయ వస్తువులపై గతంలో అమెరికా విధించిన 25% అదనపు పెనాల్టీ సుంకాలను ఇప్పుడు రద్దు చేసింది. కానీ, ఒకవేళ భారత్ మళ్ళీ రష్యా నుండి చమురు కొనుగోళ్లను పెంచితే, ఈ పెనాల్టీలను తక్షణమే అమలు చేస్తామని అమెరికా హెచ్చరించింది.

**ప్రత్యామ్నాయ మార్గాలు:** అమెరికా పెట్టిన ఈ షరతు వల్ల భారత్ ఇప్పుడు రష్యాపై ఆధారపడటం తగ్గించి, వెనిజులా, బ్రెజిల్ వంటి దేశాల వైపు చూస్తోంది. దీనివల్ల చమురు రవాణా ఖర్చులు కూడా పెరగనున్నాయి.

భారత్ ఈ నిర్ణయం తీసుకోవడం వల్ల చమురు పరంగా నష్టం జరుగుతున్నప్పటికీ, ఇతర రంగాల్లో లాభం పొందుతోంది. భారతీయ వస్తువులపై అమెరికా సుంకాలను 50% నుండి 18%కి తగ్గించడం వల్ల మన ఎగుమతులు పెరిగి వేల కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం దేశానికి రానుంది. చమురు ధరల వల్ల వచ్చే నష్టాన్ని ఈ ఎగుమతుల లాభం పూడ్చుతుందని భారత్ భావిస్తోంది. ఇది కేవలం ఆర్థిక నిర్ణయం మాత్రమే కాదు, అమెరికా మ్యాప్‌లో పీఓకే, అక్సాయ్ చిన్‌లను భారత్‌లో భాగంగా గుర్తించేలా చేసిన ఒక బలమైన దౌత్య ఒప్పందం.

**భారత్ ముందున్న సవాళ్లు :** మధ్యప్రాచ్య దేశాలతో సంబంధాలు: రష్యా నుండి చమురు దిగుమతులు తగ్గడం వల్ల ఏర్పడిన లోటును భర్తీ చేయడానికి భారత్ తన పాత మిత్రదేశాలైన సౌదీ అరేబియా, ఇరాక్, యూఏఈ వంటి దేశాల వైపు మళ్లీ మొగ్గు చూపుతోంది. అమెరికాపై అతిగా ఆధారపడటం ప్రమాదకరమని గ్రహించిన భారత్, పశ్చిమ ఆసియా దేశాలతో తన ఇంధన భద్రతను పటిష్టం చేసుకుంటోంది. ఈ దేశాలతో కేవలం కొనుగోలుదారుగా మాత్రమే కాకుండా, అక్కడ చమురు క్షేత్రాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా దీర్ఘకాలిక సరఫరాకు హామీ పొందుతోంది. ఇది అంతర్జాతీయ మార్కెట్‌లో ధరల హెచ్చుతగ్గుల నుండి భారత్‌ను కొంతవరకు రక్షిస్తుంది.అంతేకాకుండా, ఇంధన రంగంలో వైవిధ్యం కోసం భారత్ ఇప్పుడు గ్రీన్ హైడ్రోజన్, సౌర శక్తి వంటి పునరుత్పాదక ఇంధన వనరులపై భారీగా పెట్టుబ డు లు పెడుతోంది. రష్యా చమురు తగ్గడం వల్ల కలిగే ఇబ్బందులను అధిగమించడానికి ఇది ఒక అవకాశంగా భారత్ భావిస్తోంది. భవిష్యత్తులో విదేశీ చమురుపై ఆధారపడటాన్ని తగ్గించడమే లక్ష్యంగా నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ వంటి పథకాలను వేగవంతం చేస్తోంది. దీనివల్ల ఇంధన ధరల విషయంలో ఇతర దేశాల ఒత్తిడికి తలొగ్గాల్సిన అవసరం ఉండదు.

**రవాణా ఖర్చుల భారం:** రష్యాతో పోలిస్తే అమెరికా నుండి చమురును దిగుమతి చేసుకోవడం భౌగోళికంగా చాలా ఖరీదైన వ్యవహారం. అమెరికా నుండి వచ్చే నౌకలు అట్లాంటిక్ మహాసముద్రం దాటి రావడానికి దాదాపు 30 నుండి 40 రోజుల సమయం పడుతుంది, అదే రష్యా లేదా మధ్యప్రాచ్యం నుండి అయితే చాలా తక్కువ సమయంలోనే చేరుకుంటాయి. ఈ సుదీర్ఘ ప్రయాణం వల్ల నౌకాయాన ఖర్చులు పెరిగి, ఆ భారం చివరకు వినియోగదారుడిపై పడుతుంది. దీనిని అధిగమించేందుకు భారత్ తన సొంత భారీ చమురు ట్యాంకర్ల వ్యవస్థను అభివృద్ధి చేసుకోవడంపై దృష్టి పెట్టింది. సొంత నౌకలు ఉండటం వల్ల విదేశీ కంపెనీలకు చెల్లించే అద్దె ఖర్చులు తగ్గుతాయి. అలాగే, వ్యూహాత్మక చమురు నిల్వలను పెంచడం ద్వారా, ధరలు తక్కువగా ఉన్నప్పుడు నిల్వ చేసుకుని, సరఫరాలో ఆటంకాలు కలిగినప్పుడు వాడుకునేలా భారత్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందుకోసం విశాఖపట్నం, పడూర్ వంటి చోట్ల భారీ భూగర్భ నిల్వ కేంద్రాలను భారత్ ఇప్పటికే విస్తరిస్తోంది.

**అమెరికా ద్వంద్వ నీతి – భారత్ జాగ్రత్తగా పడాలా? :**

**ఆయుధంగా మారు తున్న వాణిజ్యం:** అమెరికా తన వాణిజ్య విధానాలను తరచుగా రాజకీయ ఆయు ధాలుగా వాడుతుంటుంది. రష్యాపై ఆర్థికంగా దెబ్బ తీయడానికి భారత్‌ను ఒక సాధనంగా వాడుకోవాలని అమెరికా చూస్తోంది. రష్యా చమురుపై ఆంక్షలు విధించడం లేదా భారత్‌కు పెనాల్టీలు విధిస్తామని హెచ్చరించడం వంటివి ఆర్థిక యుద్ధతంత్రం లో భాగమే. ఇలాంటి ఒత్తిళ్లు రేపు భారత్ తీసుకునే ఇతర స్వతంత్ర విదేశాంగ నిర్ణయాలపై కూడా పడే ప్రమాదం ఉంది.అందుకే భారత్, అమెరికాతో సంబంధాలను కొనసాగిస్తూనే, తన సొంత ప్రయోజనాల విషయంలో వెనక్కి తగ్గడం లేదు. అమెరికా డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించేందుకు వీలుగా రూపాయి వాణిజ్యం ను ప్రోత్సహిస్తోంది. దీనివల్ల రేపు అమెరికా ఏవైనా ఆర్థిక ఆంక్షలు విధించినా, మన అంతర్జాతీయ వాణిజ్యం పూర్తిగా నిలిచిపోకుండా జాగ్రత్త పడుతోంది. చమురు ఒప్పందాలు కూడా కేవలం డాలర్లలోనే కాకుండా ఇతర కరెన్సీలలో చేసేలా భారత్ చర్చలు జరుపుతోంది.

**నమ్మకం – ఒక ప్రశ్నార్థకం:** చరిత్రను పరిశీలిస్తే అమెరికా ఎప్పుడూ తన స్వప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టమవుతుంది. గతంలో పాకిస్థాన్‌కు ఎఫ్–16 విమానాలు ఇచ్చి మనపైకి ఉసిగొల్పిన చరిత్ర అమెరికాకు ఉంది. ప్రస్తుతం చైనాను ఎదుర్కోవడానికి భారత్ ఒక బలమైన శక్తిగా అవసరం కాబట్టి, అమెరికా మన మ్యాప్‌ను గౌరవిస్తూ పీఓకే మనదేనని అంటోంది. కానీ, భవిష్యత్తులో చైనాతో అమెరికాకు ఏదైనా ఒప్పందం కుదిరితే, అప్పుడు భారత్ పట్ల అమెరికా వైఖరి ఇలాగే ఉంటుందని చెప్పలేము.అందువల్ల అమెరికా ఇచ్చే మద్దతును ఒక అవకాశంగా వాడుకుంటూనే, మనం రక్షణ రంగంలో ఆత్మనిర్భరతను సాధించడం చాలా ముఖ్యం. అమెరికా నుండి కేవలం ఆయుధాలు కొనడమే కాకుండా, ఆ సాంకేతికతను కూడా మన దేశానికే బదిలీ చేసేలా ఒప్పందాలు చేసుకుంటున్నాము. రేపు అమెరికా ముఖం చాటేసినా, మన రక్షణ వ్యవస్థ కుప్పకూలకుండా మనమే సొంతంగా యుద్ధ విమానాలు, క్షిపణులను తయారు చేసుకునే స్థాయికి ఎదగాలి.

**భారతదేశం రాజీ పడకుండా సాధించిన విజయం :** రక్షణ రంగంలో సహకారం: అమెరికా మ్యాప్‌లో పీఓకే, అక్సాయ్ చిన్‌లను భారత్‌లో భాగంగా చూపించడం అనేది కేవలం కాగితం మీద మార్పు కాదు, ఇది ఒక అంతర్జాతీయ గుర్తింపు. దీనివల్ల భవిష్యత్తులో పాకిస్థాన్ గానీ, చైనా గానీ ఐక్యరాజ్యసమితిలో కాశ్మీర్ అంశాన్ని లేవనెత్తినప్పుడు, ప్రపంచ అగ్రరాజ్యం భారత్‌కు మద్దతుగా నిలబడే అవకాశం ఉంటుంది. దశాబ్దాలుగా సరిహద్దు సమస్యలతో సతమతమవుతున్న భారత్‌కు ఇది ఒక పెద్ద దౌత్య విజయం.ఈ గుర్తింపు వల్ల సరిహద్దుల్లో మౌలిక సదుపాయాల కల్పనపై భారత్ మరింత ధీమాగా ముందుకు వెళ్లగలదు. గతంలో అమెరికా వంటి దేశాల ఒత్తిడి వల్ల కొన్ని నిర్ణయాలు తీసుకోవడంలో వెనకడుగు వేసిన భారత్, ఇప్పుడు అగ్రరాజ్యం మద్దతుతో తన ప్రాదేశిక సమగ్రతను కాపాడుకోవడంలో దూకుడుగా వ్యవహరించవచ్చు. ఇది పొరుగున ఉన్న శత్రు దేశాలకు అమెరికా ఇచ్చిన బలమైన హెచ్చరిక.

**మేక్ ఇన్ ఇండియాకు ఊతం:** చమురు విషయంలో కొంత నష్టం వాటిల్లినా, అమెరికా భారత్‌కు ఇస్తున్న వాణిజ్య రాయితీలు సామాన్య ప్రజలకు మేలు చేస్తాయి. దిగుమతి సుంకాలు 50% నుండి 18%కి తగ్గడం వల్ల భారతీయ వస్త్రాలు, తోలు వస్తువులు, ఐటీ సేవలు, ఔషధాల ఎగుమతులు భారీగా పెరుగుతాయి. దీనివల్ల దేశంలో లక్షలాది మందికి కొత్త ఉపాధి అవకాశాలు లభిస్తాయి. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడటానికి ఇది ఒక సువర్ణావకాశం.దీనివల్ల విదేశీ మారక ద్రవ్యం మన దేశానికి ఎక్కువగా వస్తుంది, ఇది రూపాయి విలువ పడిపోకుండా కాపాడుతుంది. చమురు ధరల వల్ల వచ్చే ద్రవ్యోల్బణాన్ని ఈ ఎగుమతుల లాభం ద్వారా ప్రభుత్వం నియంత్రించగలదు. కాబట్టి ఈ ఒప్పందాన్ని కేవలం చమురు కోణంలోనే కాకుండా, దేశం యొక్క సమగ్ర ఆర్థిక వృద్ధి కోణంలో చూడాలి. ఇది భారత్ చేసిన రాజీ కాదు, ఒక రంగంలో నష్టాన్ని మరో రంగంలో లాభంగా మార్చుకున్న మేధావి వ్యూహం.

**బహుళ దేశాల భాగస్వామ్యం:** భారత్ ఇప్పుడు ప్రపంచ రాజకీయాల్లో ఒక బ్యాలెన్సింగ్ పవర్ (సమతుల్య శక్తి)గా ఎదిగింది. రష్యాతో స్నేహాన్ని వదులుకోకుండానే, అమెరికాను ఒప్పించి వెనిజులా నుండి చమురు కొనుగోలు చేయడానికి అనుమతి పొందడం భారత విదేశాంగ శాఖ సాధించిన ఘనత. గతంలో అమెరికా ఆంక్షల వల్ల వెనిజులా నుండి చమురు కొనడం నిలిపివేసిన భారత్, ఇప్పుడు తన అవసరాల కోసం అమెరికానే తన నిబంధనలు సడలించుకునేలా చేసింది.

ఇది భారతదేశం యొక్క పెరుగుతున్న అంతర్జాతీయ పలుకుబడికి నిదర్శనం. ఒకవైపు రష్యాతో ఎస్–400 రక్షణ ఒప్పందాలు, మరోవైపు అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటూ భారత్ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకుంది. ఏ కూటమిలోనూ చేరకుండా, కేవలం భారత్ ప్రయోజనాలే పరమావధిగా సాగుతున్న ఈ ప్రయాణం రాబోయే కాలంలో భారత్‌ను విశ్వగురువుగా నిలబెడుతుంది.

మొత్తం మీద , అమెరికా నూతన రాజకీయ పటంలో మార్పులు చేయడం ద్వారా భారతదేశ ప్రాదేశిక సమగ్రతను గుర్తించడం అనేది మన దేశం సాధించిన అరుదైన దౌత్య విజయం. రష్యా చమురు దిగుమతులను తగ్గించుకోవడం వల్ల దేశంపై ప్రస్తుతం కొంత ఆర్థిక భారం పడుతున్న మాట వాస్తవమే అయినా, దీనికి ప్రతిగా అమెరికా నుండి లభిస్తున్న వాణిజ్య రాయితీలు, భౌగోళిక రాజకీయ మద్దతు దేశ భవిష్యత్తుకు ఎంతో కీలకం. ప్రపంచ రాజకీయాల్లో ఏ దేశమూ శాశ్వత మిత్రుడు కాదనే నిజాన్ని గ్రహించి, భారత్ తన ఆత్మనిర్భర పంథాను వీడకుండా, రష్యా, అమెరికా వంటి అగ్రరాజ్యాల మధ్య సమతుల్యతను కాపాడుకుంటూ ముందుకు సాగాలి. ఈ వ్యూహాత్మక అడుగులు భారతదేశాన్ని కేవలం ఆర్థిక శక్తిగానే కాకుండా, ప్రపంచంపై పట్టున్న ఒక గొప్ప రాజకీయ శక్తిగా నిలబెడతాయని మనం ఆశించవచ్చు.

## ఇంకా ఎన్నాళ్లీ పోరాటం?

మన సమాజంలో వికలాంగ వ్యక్తుల జీవితం ఇంకా నిరంతర పోరాటంగానే కొనసాగుతోంది. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు, ప్రభుత్వ కార్యాలయాల నుంచి న్యాయస్థానాల వరకు వికలాంగుడు అడుగుపెట్టిన ప్రతిచోటా అతడిని తక్కువ చూపుతో చూడటం, అనుమానంతో వ్యవహరించడం ఒక వ్యవస్థాగత వివక్షగా మారింది. వికలాంగుడిని మాటలతో దూషించడం, శారీరక లోపాన్ని ఎగతాళి చేయడం, అవమానించడం మానవత్వానికి విరుద్ధమే కాకుండా చట్టపరంగా శిక్షార్హమైన నేరమని చాలామందికి ఇంకా తెలియదు.

భారతదేశ పార్లమెంట్ 2016లో తీసుకొచ్చిన వికలాంగుల హక్కుల చట్టం వికలాంగులను దయతో చూడాల్సిన వర్గంగా కాకుండా సమాన హక్కులు కలిగిన పౌరులుగా గుర్తించింది. ఈ చట్టం ప్రకారం వికలాంగులపై ఏ రూపంలో వివక్ష చూపినా, వారి గౌరవాన్ని భంగపరిచినా, వారి హక్కులను అడ్డుకున్నా శిక్షలు తప్పవని స్పష్టంగా పేర్కొంది. అయినప్పటికీ వాస్తవంగా చూస్తే గ్రామాలు, కార్యాలయాల్లో ఈ చట్టానికి భయపడే పరిస్థితి కనిపించడం లేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో వికలాంగ ఉద్యోగులు లేదా సేవల కోసం వచ్చిన వికలాంగ పౌరులు ఎదుర్కొనే పరిస్థితి మరింత బాధాకరం. దరఖాస్తులను ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేయడం, ఫైళ్లను పక్కన పెట్టడం, పదే పదే తిరగమంటూ మానసికంగా వేధించడం ఈ చట్టం ప్రకారం నేరాలే అయినా, వాటిపై చర్యలు అరుదుగా కనిపిస్తున్నాయి. వికలాంగ ఉద్యోగిని అతడి లోపాన్ని చూపిస్తూ అవమానించడం, పనిభారం పేరుతో వేధించడం, ప్రమోషన్లు లేదా బదిలీల్లో వివక్ష చూపడం కూడా చట్టవిరుద్ధమే.

అలాంటి సందర్భాల్లో సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు, జరిమానాలు, అవసరమైతే జైలు శిక్షలు విధించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. వికలాంగుల ఆస్తుల విషయానికి వస్తే పరిస్థితి మరింత ఆందోళనకరం. వికలాంగుడని తెలిసినా అతడి భూమిని అక్రమంగా ఆక్రమించడం, బెదిరించడం, దౌర్జన్యం చేయడం తరచుగా జరుగుతోంది.

వికలాంగుల ఆస్తులపై దురాక్రమణ జరిగితే ప్రభుత్వం ప్రత్యేక రక్షణ కల్పించాలని, వేగంగా పోలీస్ కేసులు నమోదు చేసి బాధితుడికి న్యాయం అందించాలని 2016 చట్టం స్పష్టం చేస్తోంది. వికలాంగుడి భూమిని ఆక్రమించిన వారిపై జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అధికారం ఈ చట్టం ప్రభుత్వానికి ఇచ్చింది. అయినా గ్రామస్థాయిలో ఈ శిక్షలు అమలవుతున్న దాఖలాలు చాలా తక్కువగా ఉన్నాయి.

వికలాంగులు ఫిర్యాదు చేస్తే వారినే ప్రశ్నించడం, రాజీకి ఒత్తిడి చేయడం చట్టవిరుద్ధమే కాకుండా మరో రకమైన మానసిక వేధింపుగా మారుతోంది. వికలాంగుల హక్కులను పరిరక్షించేందుకు ఏర్పాటు చేసిన జిల్లా, రాష్ట్ర స్థాయి యంత్రాంగం ఎంతవరకు చురుకుగా పనిచేస్తోంది అన్న ప్రశ్నకు స్పష్టమైన సమాధానం కనిపించడం లేదు. చట్టం ప్రకారం వికలాంగులపై జరిగే ప్రతి వివక్ష నేరమే; అది వ్యక్తి చేసినా, ప్రభుత్వ ఉద్యోగి చేసినా, సంస్థ చేసినా శిక్ష తప్పదు. అయినా సమాజంలో ఆ భయం ఇంకా ఏర్పడలేదు. వికలాంగుల హక్కులు సంక్షేమంగా కాకుండా మౌలిక హక్కులుగా చూడాలని చట్టం స్పష్టం చేసినా, అమలులో మాత్రం ఇంకా దయా దృష్టికోణమే కొనసాగుతోంది.

వికలాంగుడిని సహాయం కోరే వ్యక్తిగా కాకుండా హక్కులు కోరే పౌరుడిగా గుర్తించినప్పుడే చట్టం జీవం పోసుకుంటుంది. ప్రభుత్వ ఉద్యోగులు, రెవెన్యూ అధికారులు, పోలీస్ యంత్రాంగం ఈ చట్టంపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండటం అత్యవసరం. వికలాంగులపై జరిగే ప్రతి వేధింపుకు స్పష్టమైన శిక్షలు అమలైతేనే సమాజంలో మార్పు వస్తుంది. చట్టాలు ఉన్నాయనే గర్వం సరిపోదు; అవి బాధితుల జీవితాల్లో కనిపించాలి. వికలాంగులపై వివక్ష చూపిన ప్రతి వ్యక్తి శిక్షకు గురయ్యే రోజు వచ్చినప్పుడే సమానత్వం నిజమవుతుంది. ఆ రోజు కోసం వికలాంగులు ఎదురుచూడాలా, లేక ప్రభుత్వం ఇప్పటికైనా కఠినంగా చర్యలు తీసుకుని చట్టాన్ని అమలు చేస్తుందా అనే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.

**తరిగోపుల నారాయణస్వామి – 9490738499**

# బిజినెస్

## సామ్సంగ్ ఇండియా యువత కోసం కొత్త ఫోన్ విడుదల




సామ్సంగ్ ఇండియా భారత యువ వినియోగదారుల కోసం కొత్త శ్రేణిలోని ఫోన్‌ను పరిచయం చేసింది. ఈ పరికరం వ్యంఖ్యంగా చిత్రీకరణను ఇష్టపడే యువత అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించబడింది. స్పష్టమైన దృశ్యాలు ఇచ్చే అధిక నాణ్యత కెమెరా, పగలు–రాత్రి తేడా లేకుండా అందమైన వ్యక్తి చిత్రాలను తీసే సామర్థ్యం, అలాగే ముందు భాగంలో స్వచ్ఛమైన స్వీయ చిత్రాల కోసం ప్రత్యేక కెమెరా ఇందులో ఉన్నాయి. పెద్ద తెరపై మృదువైన కదలికలతో వీడియోలు, ఆటలు, సామాజిక మాధ్యమాల వినియోగం మరింత ఆనందంగా మారుతుంది. వెనుక భాగంలో ఆకర్షణీయమైన తోలు ఆకృతి రూపకల్పనతో ఇది అందంగా మాత్రమే కాకుండా మన్నికగా కూడా ఉంటుంది. భారీ శక్తి నిల్వ ఉన్న బ్యాటరీతో రెండు రోజుల వరకూ ఉపయోగించుకునే వీలుండగా, వేగంగా శక్తి నింపుకునే సౌకర్యం కూడా ఉంది. తాజా సాఫ్ట్‌వేర్ అనుభూతి, దీర్ఘకాల భద్రతా నవీకరణలు, వ్యక్తిగత సమాచారాన్ని కాపాడే భద్రతా వ్యవస్థలతో ఈ ఫోన్ విలువను కోరుకునే వినియోగదారులకు విశ్వసనీయ ఎంపికగా నిలుస్తుంది.

## టాటా ఏఐఏ కొత్త విలువ నిధుల ఆవిష్కరణ



టాటా ఏఐఏ జీవిత బీమా సంస్థ భారత పెట్టుబడిదారుల దీర్ఘకాల సంపద నిర్మాణ అవసరాలను దృష్టిలో పెట్టుకుని కొత్త విలువ ఆధారిత సూచిక నిధులను ప్రారంభించింది. ఈ నిధులు తక్కువగా అంచనా వేయబడిన కానీ భవిష్యత్ వృద్ధి అవకాశాలు ఉన్న పెద్ద, మధ్య మరియు చిన్న స్థాయి సంస్థలలో పెట్టుబడి పెట్టే విధానాన్ని అనుసరిస్తాయి. నియమితమైన, క్రమబద్ధమైన పెట్టుబడి విధానంతో మార్కెట్ ఊగిసలాటల ప్రభావాన్ని తగ్గిస్తూ స్థిరమైన మూలధన వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ నిధులు జీవిత బీమా రక్షణతో కలిపి అందుబాటులో ఉండటం వల్ల పెట్టుబడిదారులు తమ కుటుంబ భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకుంటూనే ఆర్థిక లక్ష్యాలను సాధించగలుగుతారు. ప్రత్యేకంగా పదవీ విరమణ కోసం రూపొందించిన నిధి ద్వారా దీర్ఘకాలంలో నిధుల సమీకరణతో పాటు భద్రత కూడా లభిస్తుంది. భారత ఆర్థిక వృద్ధి, పెరుగుతున్న పెట్టుబడి అవగాహన మరియు విస్తృత రంగాల విభజనతో ఈ విలువ ఆధారిత పెట్టుబడి విధానం భవిష్యత్తుకు బలమైన ఆర్థిక పునాది వేసే మార్గంగా నిలుస్తుంది.

## క్యాప్‌స్టన్ సర్వీసెస్ బలమైన ఆర్థిక వృద్ధి ఫలితాలు

క్యాప్‌స్టన్ సర్వీసెస్ లిమిటెడ్ ఆర్థిక సంవత్సరం ఇరవై ఆరు మూడో త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి గాను సమగ్ర ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. సంస్థ ఆదాయం, నిర్వహణ లాభం మరియు నికర లాభం అన్ని విభాగాల్లో గణనీయమైన వృద్ధిని నమోదు చేశాయి. విస్తృత ఖాతాదారుల ఆధారం, దేశవ్యాప్తంగా కార్యకలాపాల విస్తరణ మరియు మెరుగైన నిర్వహణ సామర్థ్యం ఈ విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. కొత్త ఖాతాదారులను చేర్చుకోవడంలోనే కాకుండా ఉన్న ఖాతాదారులను నిలుపుకోవడంలో కూడా సంస్థ స్థిరమైన పురోగతి సాధించింది. ఉద్యోగుల కృషి, ఖాతాదారుల విశ్వాసం మరియు వాటాదారుల మద్దతుతో సంస్థ తన వృద్ధి ప్రయాణాన్ని మరింత బలోపేతం చేసుకుంటోంది. అదనంగా, వినియోగదారులకు నేరుగా సేవలు అందించే కొత్త అనుబంధ సంస్థను ప్రారంభించడం ద్వారా గృహ సేవల రంగంలోకి ప్రవేశించడం సంస్థ భవిష్యత్ విస్తరణకు దిశానిర్దేశం చేస్తోంది.

## గోద్రేజ్ ప్రొఫెషనల్ ప్రేమ రంగు గోధుమ ఆకర్షణ



ప్రేమ దినోత్సవ సందర్భంలో అందం భావన కొత్త దిశగా మారుతున్న వేళ, గోధుమ రంగు జుట్టు సహజమైన ఆకర్షణతో ప్రత్యేకంగా నిలుస్తోంది అని గోద్రేజ్ ప్రొఫెషనల్ జాతీయ సాంకేతిక విభాగాధిపతి శైలేశ్ మూల్యా పేర్కొంటున్నారు. ఈ రంగు సహజ అందాన్ని ప్రతిబింబిస్తూ మృదుత్వం, లోతు మరియు నిగూఢమైన ఆకర్షణను కలిగి ఉంటుంది. భారతీయ చర్మవర్ణాలకు అనుకూలంగా ఉండటం, వివిధ వెలుతురు పరిస్థితుల్లో సైతం సహజంగా కనిపించడం, కాలక్రమంలో మరింత అందంగా మారడం దీని ప్రత్యేకత. గోధుమ రంగులోని వివిధ ఛాయలు ముఖాకృతిని మృదువుగా చూపిస్తాయి, జుట్టుకు సహజమైన మెరుపు మరియు సాంద్రతను అందిస్తాయి. అతిగా కనిపించకుండా సొగసుగా ఉండే ఈ రంగు ఆధునిక ప్రేమ భావనకు సరిపోతూ, వ్యక్తిత్వాన్ని మార్చకుండా సహజ స్వరూపాన్ని మరింత అందంగా తీర్చిదిద్దుతుంది. మౌనమైన విలాసం, ఆత్మవిశ్వాసం మరియు ఆత్మీయతను వ్యక్తపరిచే ఈ గోధుమ రంగు, ఈ ప్రేమ దినోత్సవానికి నిజమైన రొమాన్స్‌కు ప్రతీకగా నిలుస్తుంది.

## పీవీఆర్ ఐనాక్స్ హైదరాబాద్‌లో కొత్త సినిమా కేంద్రం



పీవీఆర్ ఐనాక్స్ హైదరాబాద్ నగరంలో వినోద రంగాన్ని మరింత విస్తరింపజేస్తూ కూకట్‌పల్లి సరస్సు మాల్‌లో తొమ్మిది తెరలతో కొత్త మల్టీప్లెక్స్‌ను ప్రారంభించింది. నగరంలోని వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో, మెట్రో సౌకర్యంతో కూడిన ఈ కేంద్రం కుటుంబాలు, యువత మరియు ఉద్యోగ వర్గాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపకల్పన చేయబడింది. అత్యాధునిక సాంకేతికతతో కూడిన పెద్ద తెర అనుభూతి, పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన సురక్షితమైన వినోద వేదిక, వివిధ భాషలు మరియు శైలుల సినిమాలను ప్రదర్శించే ఇతర తెరలతో ఈ కేంద్రం విభిన్న ప్రేక్షకులను ఆకర్షిస్తుంది. ఆధునిక ధ్వని వ్యవస్థలు, సౌకర్యవంతమైన కూర్చునే ఏర్పాట్లు, సామాజిక అనుభూతిని పెంచే ఆహార ప్రాంగణం ఈ మల్టీప్లెక్స్‌ను కేవలం సినిమా చూసే స్థలం కాకుండా సంపూర్ణ వినోద గమ్యస్థానంగా మార్చాయి. యువత జీవనశైలికి అనుగుణంగా తెరవెనుకత, సౌలభ్యం మరియు ఆధునిక రూపకల్పనతో ఈ కొత్త సినిమా కేంద్రం హైదరాబాద్‌లో వినోదానికి కొత్త గుర్తింపుగా నిలవనుంది.

## కోటక్ మహీంద్రా ఏఎంసీ కృత్రిమ మేధ వినియోగం

Pascal Ai | kotak Mutual Fund

కోటక్ మహీంద్రా ఆస్తి నిర్వహణ సంస్థ సంస్థాగత పెట్టుబడి పరిశోధనను మరింత బలపరచేందుకు పాస్కల్ కృత్రిమ మేధ ఆధారిత ఆధునిక పరిశోధనా వేదికను అమలు చేసింది. ఈ సాంకేతికత ద్వారా పరిశోధన వేగం పెరగడంతో పాటు విశ్లేషణ లోతు, ప్రమాదాల గుర్తింపు మరియు నిర్ణయాల నాణ్యత మెరుగవుతాయి. సంస్థకు చెందిన అంతర్గత డేటా, పెట్టుబడి విధానాలు మరియు పరిశోధనా నిర్ణయాలు పూర్తిగా భద్రతా పరిధిలోనే ఉండేలా ఈ వ్యవస్థ రూపకల్పన చేయబడింది. నియంత్రణలు, పారదర్శకత మరియు బాధ్యతాయుత వినియోగాన్ని కాపాడుతూ, సమాచారాన్ని వేగంగా విశ్లేషించే సామర్థ్యాన్ని ఈ వేదిక అందిస్తుంది. మార్కెట్ పరిణామాలు, ఆర్థిక ప్రకటనలు మరియు నియంత్రణ సమాచారంతో అనుసంధానమై పనిచేసే ఈ కృత్రిమ మేధ వ్యవస్థ, దీర్ఘకాల పెట్టుబడి నిర్ణయాలకు బలమైన ఆధారంగా నిలిచి, కోటక్ మహీంద్రా ఏఎంసీ పరిశోధనా విధానాన్ని భవిష్యత్ దిశగా నడిపిస్తుంది.

# ట్రేడ్ డీల్‌తో ఇండియా మార్కెట్ లాభాల్లో ముగింపు



దేశీయ షేర్‌మార్కెట్ సూచీలు దేశం–విదేశాల మధ్య వ్యాపార ఒప్పందం ఫలితంగా పాజిటివ్ ధోరణిలో కొనసాగాయి. భవిష్యత్తులో వాణిజ్య సంబంధాలు మరింత బలపడే ఆశతో పెట్టుబడిదారుల ఆత్మవిశ్వాసం పెరిగింది. ట్రేడ్ డీల్ గురించి ఫ్రేమ్‌వర్క్ ఖరారైన కారణంగా సూచీలు లాభాల్లో ప్రారంభమయ్యాయి. ఈ వాణిజ్య ఒప్పందం మార్కెట్‌లో స్థిరమైన వృద్ధికి దారితీసే సూచికగా మారింది.

త్రైమాసిక ఫలితాల్లో విశేష ప్రతిభ చూపిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు అత్యధిక లాభం సాధించాయి. పెట్టుబడిదారులు బ్యాంకు రంగంలో శక్తివంతమైన వృద్ధిని గమనిస్తూ తమ పెట్టుబడులను పెంచారు. ఇతర ప్రముఖ కంపెనీల షేర్లలో కూడా లాభం నమోదు అయ్యింది. ఈ లాభాలతో సూచీల విలువ మొత్తం పెరిగి దేశీయ పెట్టుబడిదారుల విశ్వాసాన్ని మరింతగా ప్రోత్సహించింది.

సెన్సెక్స్ సూచీ ఉదయం లాభాల్లో ప్రారంభమై గరిష్ట స్థాయికి చేరింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో ఉత్కంఠభరితంగా మార్పులు చోటుచేసుకున్నా చివరికి పెద్ద లాభంతో ముగిసింది. నిఫ్టీ సూచీ కూడా అంతకంతకూ లాభంలో కొనసాగింది. రూపాయి–డాలర్ మారకం విలువ స్థిరంగా ఉండడం కూడా మార్కెట్ ధోరణికి అనుకూలంగా నిలిచింది.

వివిధ కంపెనీల షేర్లలో భిన్న ఫలితాలు గమనించబడ్డాయి. ఎస్‌బీఐ, టైటాన్, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎటెర్నల్ షేర్లు అధిక లాభం చూపించగా, పవర్‌గ్రిడ్, ఐటీసీ, ఎన్టీపీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్ షేర్లు కొంత నష్టపడ్డాయి. ఈ విధంగా, వ్యాపార ఒప్పందాలు, ఆర్థిక ఫలితాలు మరియు దేశీయ పరిస్థితులు మార్కెట్ ప్రవర్తనలో ప్రధాన పాత్ర వహించాయి.

కొత్త వ్యాపార ఒప్పందం ప్రభావంతో మార్కెట్‌లో పెట్టుబడిదారుల ఉద్రిక్తత తగ్గి ధోరణి పాజిటివ్ అయ్యింది. స్థానిక కంపెనీల అధిక లాభాలు, ఫలితాల్లో ఆకర్షణీయత పెరగడం పెట్టుబడిదారుల నమ్మకాన్ని మరింత బలోపేతం చేసింది. ఈ వృద్ధి, ముఖ్యంగా ప్రధాన బ్యాంకులు మరియు ఉత్పత్తి రంగ సంస్థల షేర్లలో కనిపించటం, మార్కెట్ భవిష్యత్తులో స్థిరమైన పెరుగుదలకు సంకేతంగా భావించబడింది.

భారత–అమెరికా మధ్య వ్యాపార ఒప్పందం వల్ల వాణిజ్య మార్పులు మరింత సౌకర్యవంతంగా మారే అవకాశం ఉంది. ఈ ఒప్పందం అనేక రంగాల్లో కొత్త పెట్టుబడులకు అవకాశాలను కలిగిస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అంతేకాక, విదేశీ పెట్టుబడులు దేశీ మార్కెట్ వైపుకు ఆకర్షితమవ్వడం, రూపాయి స్థిరత్వానికి దోహదపడటం వంటి లాభాలు కూడా ఉన్నాయి. మొత్తం గా, ట్రేడ్ డీల్ ప్రభావం, త్రైమాసిక ఫలితాల ప్రభావం, పెట్టుబడిదారుల ఆత్మవిశ్వాసం కలసి దేశీయ షేర్‌మార్కెట్‌లో సానుకూల ఫలితాలను చూపించాయి. సూచీలు లాభాల్లో ముగియడం, కంపెనీల షేర్ల విలువ పెరగడం వంటి ఫలితాలు భవిష్యత్తులో కూడా మార్కెట్ ధోరణి మన్నికగా ఉండే సూచనలుగా నిలుస్తున్నాయి. పెట్టుబడిదారులు, కంపెనీలు, ఆర్థిక నిపుణులు ఇలా కొనసాగుతున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారు.

# బంగారం, వెండి ధరలు మళ్లీ పెరుగుతున్నాయి



ఇటీవల భారీగా పతనం చెందిన బంగారం, వెండి ధరలు మళ్లీ పైకి కదలడం ప్రారంభించాయి. ఫ్యూచర్స్ మార్కెట్‌లో వెండి దాదాపు ఐదు శాతం పెరిగింది. దేశీయంగా మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలో మార్చి కాంట్రాక్ట్ వెండి ధర సుమారు నాలుగు శాతం పైకి ఎగిరి రూ. 2,61,745కి చేరింది. బంగారం కూడా పైకెళ్లి 10 గ్రాముల మేలిమి పసిడి ధర రూ. 1,57,540కి చేరింది. అంతర్జాతీయ మార్కెట్లలో కూడా బంగారం మరియు వెండి ధరలు పెరుగుతూ వర్తమానాన్ని కొనసాగించాయి.

హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో దేశీయ ధరలు అంతర్జాతీయ ధరల ప్రభావంతో పెరుగుతున్నాయి. వెండి ధరలు రూ. 2.70 లక్షల పైన కొనసాగుతున్నాయి, బంగారం ధరలు రూ. 1.60 లక్షల స్థాయిలో నిలిచాయి. ట్రేడర్ల కొనుగోళ్లు, దేశీయ మార్కెట్‌లో వాణిజ్య కార్యకలాపాలు, అంతర్జాతీయ ధరల స్థిరత్వం కలిసి ధర పెరుగుదలకు దోహదపడుతున్నాయి. ఇలాగే పెట్టుబడిదారులు, గుణాత్మక కొనుగోళ్లతో ధరలు మరింత స్థిరంగా కొనసాగుతాయి అని విశ్లేషకులు భావిస్తున్నారు.

పతనం వచ్చిన తర్వాత కనిష్ఠ స్థాయిల వద్ద ట్రేడర్లు బంగారం, వెండి కొనుగోళ్లకు దూకుతున్నారు. డాలర్ విలువ పతనం కావడం కూడా లోహాలపై పాజిటివ్ ప్రభావం చూపుతుంది. అంతేకాక చైనా సెంట్రల్ బ్యాంక్ వరుస 15వ నెల కూడా పెద్ద మొత్తంలో బంగారం కొనుగోలు చేయడం, అంతర్జాతీయ డిమాండ్ పెరుగుదలకు దోహదపడింది. ఈ పరిస్థితులు దేశీయంగా మరియు అంతర్జాతీయంగా ధరలు పునఃస్థిరంగా పెరుగడానికి ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు.

భవిష్యత్తులో అమెరికా ఉద్యోగ గణాంకాలు, ద్రవ్యోల్బణ రేట్లు, ఫెడరల్ రిజర్వ్ విధానాలు కూడా ధరలపై ప్రభావం చూపవచ్చు. చైనా ట్రేడర్ల స్పెక్యులేటివ్ కార్యకలాపాల వల్ల గతంలో బంగారం, వెండి ధరలు అధికంగా కుదుపు చెందాయి. ఈ పరిస్థితులు, ట్రేడర్ల కొనుగోళ్లు, ఆర్థిక గణాంకాలు కలసి లోహాల ధరలకు ప్రభావం చూపుతూనే ఉంటాయి. దీంతో పెట్టుబడిదారులు, ట్రేడర్లు మార్కెట్ పరిస్థితులను జాగ్రత్తగా పరిశీలిస్తూ వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారు.

# ఆర్ఐఆర్ పవర్ ఎలక్ట్రానిక్స్ కొత్త సీఈఓ గా రమేశ్ కుమార్



ఆర్ఐఆర్ పవర్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ నూతన మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ గా ఎన్. రమేశ్ కుమార్‌ను నియమించినట్లు ముంబైలో ఫిబ్రవరి 9, 2026 న ప్రకటించింది. ఈ నియామకం 11 ఫిబ్రవరి 2026 నుండి అమలులోకి వస్తుంది. రమేశ్ జీ. ట్రాసి, 22 సంవత్సరాల పాటు సీఈఓ గా సేవలందించిన ఆయన, ఇప్పుడు చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా మారుతూ, కంపెనీ యొక్క సాంకేతిక మరియు వినూత్నత విధానాన్ని కొనసాగిస్తారు.

రమేశ్ కుమార్‌కి 42 ఏళ్ల పైగా విస్తృత అనుభవం ఉంది. విక్రయాలు, మార్కెటింగ్, వ్యాపార అభివృద్ధి, లాభనష్టాల ఆధారిత వ్యాపార నిర్వహణలో ఆయన అనుభవం ఉంది. జ+ పవర్ అండ్ ఇండస్ట్రియల్ సొల్యూషన్స్‌లో గ్లోబల్ బిజినెస్ హెడ్‌గా పనిచేసి, క్లిష్టమైన వ్యాపార వ్యవస్థలను విజయవంతంగా నడిపించి, స్థిరమైన లాభాలను సాధించారు. డిఫ్యూజన్ ఇంజనీర్స్ లిమిటెడ్ లో సీఈఓ గా కూడా డొమెస్టిక్ మరియు అంతర్జాతీయ ఉత్పత్తి కేంద్రాలను, ప్రాంతీయ సేల్స్ ఆపరేషన్లను సమర్థవంతంగా నిర్వహించారు.

ఆర్ఐఆర్ పవర్ ఎలక్ట్రానిక్స్ నాన్–ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డా. హర్షద్ మేహతా, "రమేశ్ కుమార్ నాయకత్వంలో, ఆర్ఐఆర్ వినూత్నతను వేగవంతం చేస్తుంది, వ్యూహాత్మక అమలును పెంచుతుంది మరియు ఆపరేషనల్ ఎక్సలెన్స్‌లో బలోపేతం చేస్తుంది. ఆయన అనుభవం మరియు అంతర్జాతీయ మార్కెట్ల పరిజ్ఞానం మా వ్యూహాలను ముందుకు తీసుకెళ్తుంది," అని వ్యాఖ్యానించారు.

రమేశ్ కుమార్ ఈ నియామకాన్ని స్వీకరిస్తూ, "ఆర్ఐఆర్ పవర్ ఎలక్ట్రానిక్స్‌లో ఎండి మరియు సీఈఓ గా సేవలందించడంలో గర్వంగా ఉంది. మా ప్రతిభావంతమైన, కట్టుబడిన బృందం తో కలిసి, కంపెనీ వృద్ధిని కొత్త దశలోకి తీసుకెళ్ళడానికి ప్రయత్నిస్తాను. పరిశ్రమలో అత్యుత్తమ పరిష్కారాలను అందిస్తూ, కార్యనిర్వహణలో నూతన ప్రమాణాలను సృష్టించడానికి మేము దృష్టి సారించాము," అని తెలిపారు.

# టాటా మోటార్స్ కొత్త ఫ్యాక్టరీ తామిళ్‌నాడులో ప్రారంభం




టాటా మోటార్స్ పాసింజర్ వెహికల్స్ లిమిటెడ్ (టిఎంపివి) మరియు జాగ్వార్ ల్యాండ్ రోవర్ (జేఎల్ఆర్) కొత్త ఉత్పత్తి కేంద్రాన్ని తామిళ్‌నాడు, రానిపేట్ జిల్లాలోని పానపక్కంలో ప్రారంభించాయని ఫిబ్రవరి 9, 2026న ప్రకటించారు. ఈ ఫ్యాక్టరీ కొత్త తరం వాహనాల, ఎలక్ట్రిక్ వాహనాల తయారీకి అనువుగా నిర్మించబడిన గ్రీన్‌ఫీల్డ్ ప్లాంట్ యొక్క మొదటి దశ. మొదటి వాహనం జాగ్వార్ ల్యాండ్ రోవర్ యొక్క లోకల్‌గా ఉత్పత్తి అయిన రేంజ్ రోవర్ ఇవోక్, ఇది ప్రపంచవ్యాప్తంగా ఆధునిక విలాసం మరియు అత్యుత్తమ నైపుణ్యానికి ప్రసిద్ధి చెందింది.

ఫ్యాక్టరీని అధికారికంగా తామిళ్‌నాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం.కె. స్టాలిన్, టాటా సన్స్ ఉ టాటా మోటార్స్ పాసింజర్ వెహికల్స్ ఛైర్మన్ శ్రీ ఎన్. చంద్రశేఖరన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి, మంత్రి మణిపురం ప్రతినిధులు, సీనియర్ బ్యూరోక్రాట్స్, ప్రభుత్వ అధికారులు, టిఎంపివి, జేఎల్ఆర్, మరియు టాటా గ్రూప్ ఉన్నత నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా ఫ్యాక్టరీ ప్రారంభానికి అధికారిక గుర్తింపు లభించింది.

ముఖ్యమంత్రి శ్రీ ఎం.కె. స్టాలిన్ వ్యాఖ్యానంలో, "టాటా గ్రూప్ దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించింది. కొత్త ఫ్యాక్టరీ ప్రారంభం మరియు రేంజ్ రోవర్ ఇవోక్ తయారీ ద్వారా తామిళ్‌నాడు పరిశ్రమల విస్తరణలో భాగం అవుతుంది. రాష్ట్రం ఉద్యోగాలు సృష్టించే, వినూత్నతను ప్రోత్సహించే, భారత్‌లో తయారీ మరియు మొబిలిటీ లో ప్రధాన కేంద్రంగా ఉండే పరిశ్రమలకు మద్దతు ఇస్తుంది," అని అన్నారు.

టాటా సన్స్ & టిఎంపివి ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ చెప్పారు, "పానపక్కం ఫ్యాక్టరీ ప్రారంభం, స్థిరమైన మరియు భవిష్యత్తుకు సిద్ధమైన తయారీదారులుగా భారత్ నాయకత్వాన్ని పెంపొందించే ప్రయాణంలో ముఖ్యమైన మైలురాయి. తామిళ్‌నాడు తో మా దీర్ఘకాల సహకారాన్ని మరింత బలోపేతం చేస్తోంది. ఈ ఫ్యాక్టరీ ద్వారా భారత్ మరియు ప్రపంచవ్యాప్తంగా కస్టమర్లకు అత్యుత్తమ నాణ్యత, నైపుణ్యం మరియు సాంకేతికత కలిగిన వాహనాలను ఉత్పత్తి చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాము," అని అన్నారు.

# మారుతి సుజుకి 2025 లో రైల్వే పంపిణీ రికార్డు




మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ 2025 సంవత్సరంలో రైల్వే ద్వారా 5.85 లక్షల వాహనాలను పంపిణీ చేసి కొత్త రికార్డు సృష్టించింది. ఇది 2024 తో పోలిస్తే 18 శాతం వృద్ధి. గత దశాబ్దంలో కంపెనీ రైల్వే మార్గంలో పంపిణీ వాటా 5.1% నుండి ది26% కు పెరిగింది, దీని వల్ల కార్బన్ ఉత్పత్తి తగ్గడం, దేశపు ఇంధన దిగుమతులు తగ్గడం మరియు రహదారి రద్దీ నియంత్రణలో సహాయం అయింది.

మారుతి సుజుకి ఎండి ఉ సీఈఓ శ్రీ హిసాషి తకెఉచి తెలిపారు, "2025 సంవత్సరం మన అత్యధిక రైల్వే పంపిణీ సంవత్సరంగా గుర్తించబడింది. మన మానేసర్ ఫ్యాక్టరీలో భారతదేశంలో అతిపెద్ద ఆటోమొబైల్ ఇన్–ప్లాంట్ రైల్వే సైడింగ్ ప్రారంభం మరియు చెనాబ్ నది మీద ప్రపంచంలో అత్యధిక రైల్వే ఆర్చ్ బ్రిడ్జ్ ద్వారా కశ్మీర్ వ్యాలీకి వాహనాలను పంపించడం, రెండు మైలురాయి సంఘటనలతో మన గ్రీన్ లాజిస్టిక్ ప్రయత్నాలను బలోపేతం చేశాం," అని అన్నారు. ఆయన 2030–31 వరకు రైల్వే పంపిణీ వాటాను 35% కు పెంచడానికి లక్ష్యం నిర్దేశించారని, ఇది 2070 నెట్–జీరో లక్ష్యాన్ని సాధించడంలో సహాయం చేస్తుందని చెప్పారు.

మారుతి సుజుకి రైల్వే ద్వారా వాహనాలు రవాణా చేయడంలో పయనంలో అగ్రగామి. 2013 లో ఆఫ్టో లైసెన్స్ పొందిన మొదటి ఆటోమొబైల్ కంపెనీ. ఎఫ్ వై 2014–15 నుండి 22 కేంద్రాల నుండి 600 పైగా నగరాలకు 28 లక్షల పైగా వాహనాలను పంపిణీ చేసింది. కంపెనీ ప్రస్తుతం 45 పైగా ఫ్లెక్సీ డెక్ రేక్‌లను ఉపయోగిస్తోంది, ప్రతి రేక్‌లో సుమారు 260 వాహనాలను తీసుకెళ్ళగల సామర్థ్యం ఉంది. 2025 లో గుజరాత్ మరియు మానేసర్ సైడింగ్‌ల నుండి రైల్వే పంపిణీలు మొత్తం రైల్వే పంపిణీలలో 53%కి చేరాయి. మారుతి సుజుకి గ్రీన్ లాజిస్టిక్స్ దృష్టితో సస్టైనబుల్ రవాణాను పెంపొందిస్తూ, దేశీయ రవాణా వ్యవస్థలో కీలక మైలురాయి సాధించింది. ఈ రైల్వే పంపిణీ అభ్యుదయంతో మారుతి సుజుకి కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, ఇంధన సేవింగ్స్ సాధించడం మరియు రహదారి రద్దీ తగ్గించడంలో కీలకపాత్ర పోషించింది. 2025లో కంపెనీ సుమారు 87,904 మెట్రిక్ టన్నుల జూ2 సమాన ఉద్గారాలను నివారించింది మరియు 68.7 మిలియన్ల లీటర్ల ఇంధనం సేవ్ చేసింది. ఈపద్ధతి ద్వారా వ్యాపార రవాణా మాత్రమే కాకుండా పర్యావరణ పరిరక్షణలో కూడా మారుతి సుజుకి ముందంజలో ఉంది, ఇది కంపెనీ సర్క్యులర్ మొబిలిటీ విధానానికి భాగంగా, వాహనాల డిజైన్, ఉత్పత్తి, లాజిస్టిక్స్ మరియు చివరి జీవిత నిర్వహణ వరకు పూర్తి జీవనచక్రంలో పర్యావరణ ప్రభావాన్ని తగ్గిస్తుంది.

## ఇండియా -ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ కి మద్దతు



కేంద్ర ప్రభుత్వం ఏఐ మిషన్ కింద నిర్వహించనున్న ప్ర ఇండియా – ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026కు పాన్ ఐఐటీ మద్దతు అందించనుందని పాన్ ఐఐటీ అలుమ్ని ఇండియా చైర్మన్, ఐఆర్ఎస్ ప్రభాత్ కుమార్ తెలిపారు. మీడియాలో మాట్లాడుతూ , వ్యూహాత్మక భాగస్వామ్యాలు మరియు జ్ఞాన వేదికల ద్వారా కృత్రిమ మేధస్సు రంగంలో భారతదేశ గ్లోబల్ నాయకత్వాన్ని బలోపేతం చేయడంలో పాన్ ఐఐటీ సక్రియంగా సహకరిస్తుందని చెప్పారు. అలాగే, భారత ప్రభుత్వం ప్రారంభిస్తున్న ఫ్రాన్స్‌లోని నీస్ నగరంలో జరగనున్న అంతర్జాతీయ ఆవిష్కరణ ప్రదర్శన భారత్ ఇన్నోవేట్స్కు కూడా పాన్ ఐఐటీ మద్దతు ఇవ్వనున్నట్లు

## రాడో ప్రత్యేక గడియారాల ఆధునిక కళా నివాళి



రాడో సంస్థ ఆధునిక నిర్మాణ శైలికి ఆద్యుడైన లే కొర్బుజియే సృజనాత్మక దృష్టిని ఘనంగా స్మరించుకుంటూ ప్రత్యేక గడియారాల శ్రేణిని ఆవిష్కరించింది. ఈ గడియారాలు ఆధునికత, సరళత మరియు ధైర్యమైన రూపకల్పనను ప్రతిబింబిస్తూ ఆయన ప్రసిద్ధ నిర్మాణాల నుంచి ప్రేరణ పొందాయి. ప్రత్యేక మట్టి రంగులు, సహజ సౌందర్యాన్ని ప్రతిఫలించే ఛాయలు మరియు అత్యాధునిక సిరామిక్ పదార్థాలతో రూపొందిన ఈ గడియారాలు కళాత్మకతతో పాటు మన్నికను కూడా కలిగి ఉన్నాయి. ప్రతి నమూనా లోతైన నిర్మాణ భావనను, కాంతి ప్రతిఫలాన్ని మరియు రంగుల సమన్వయాన్ని చూపిస్తూ గడియార తయారీ నైపుణ్యాన్ని స్పష్టంగా చాటుతుంది. తేలికపాటి అనుభూతి, శరీర ఉష్ణానికి అనుగుణంగా మారే స్వభావం, గీతలు పడని బలమైన నిర్మాణం ఈ గడియారాలను ప్రత్యేకంగా నిలబెడతాయి. ఆధునిక కళ, నిర్మాణ వారసత్వం మరియు స్విస్ నైపుణ్యం కలిసిన ఈ శ్రేణి కాలాన్ని మించే సౌందర్యానికి ప్రతీకగా నిలుస్తుంది.

## ఐటెల్ మన్నికైన అందమైన స్మార్ట్ ఫోన్ ఆవిష్కరణ




ఐటెల్ భారత వినియోగదారుల కోసం అందుబాటు ధరలో మన్నికైన కొత్త స్మార్ట్ ఫోన్‌ను విడుదల చేసింది. ఈ పరికరం సైనిక ప్రమాణాల ధృవీకరణతో రూపొందించబడిన బలమైన నిర్మాణాన్ని కలిగి ఉండటంతో రోజువారీ వినియోగంలో నమ్మకాన్ని ఇస్తుంది. నెట్‌వర్క్ లేకున్నా సంభాషణ సాధ్యమయ్యే ప్రత్యేక అనుసంధాన సౌకర్యం దీనిని మరింత ఉపయోగకరంగా మారుస్తుంది. పెద్ద తెర, మృదువైన దృశ్య అనుభూతి, స్పష్టమైన ధ్వని వ్యవస్థతో వినోదానికి అనుకూలంగా ఉంటుంది. శక్తివంతమైన ప్రాసెసర్, తాజా ఆపరేటింగ్ వ్యవస్థతో బహుళ పనులను సులభంగా నిర్వహించవచ్చు. దీర్ఘకాలం నిలిచే బ్యాటరీ, భద్రత కోసం ముఖ గుర్తింపు మరియు వేలిముద్ర సౌకర్యాలు వినియోగదారుల అవసరాలను పూర్తిగా తీరుస్తాయి. ఆకర్షణీయమైన రూపకల్పన, గృహ పరికరాలను నియంత్రించే సౌకర్యం మరియు నమ్మకమైన సేవల మద్దతుతో ఈ ఫోన్ భారత మార్కెట్లో విలువను కోరుకునే వినియోగదారులకు బలమైన ఎంపికగా నిలుస్తుంది.

## వాలెంటైన్ డే కానుకల కోసం ఫిట్టర్ హార్ట్ మరియు వోల్టాస్ బెకో



వాలెంటైన్ డే సందర్భంగా ప్రేమను వ్యక్తపరచడానికి సాంప్రదాయ పువ్వులు, చాక్లెట్స్ వంటి పునరావృతమైన కానుకలకంటే, ప్రతి రోజు ఉపయోగపడే, ఆత్మీయతను ప్రతిబింబించే, సరళమైన మరియు ఉపయోగకరమైన వస్తువులను ఇవ్వడం ముఖ్యమే. ఫిట్టర్ హార్ట్ స్మార్ట్ రింగ్ ద్వారా ఆరోగ్య పర్యవేక్షణ చేయడం, వోల్టాస్ బెకో మైక్రోవేవ్ మరియు డిష్వాషర్ వంటివి వంటకాలను సులభతరం చేసి జంటలకు సౌకర్యం అందించడం, పాల్మోనాస్ తామరహరితమైన కటుకులు మరియు బంగారం గొలుసులు సౌందర్యాన్ని పెంపొందించడం, డైసన్ హెయిర్ డ్రయ్యర్ ద్వారా వృత్తిపరమైన స్టైల్ సాధించడం వంటి కానుకలు ప్రేమను ప్రాక్టికల్‌గా, జీవితంలో భాగంగా మార్చే విధంగా ఉంటాయి.

## ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - బలమైన వృద్ధి



టీసీఐ యొక్క క్యూ3ఎఫ్‌వై2026 ఫలితాలు శక్తివంతమైన వృద్ధిని సూచిస్తున్నాయి. సంయుక్త స్థాయిలో ఆదాయం ₹12,609 మిలియన్లకు చేరింది, గత సంవత్సరం కంటే 9.3% పెరుగుదలతో, ఇబిఐటిడిఎ కూడా 9.3% పెరిగి ₹1,616 మిలియన్లను నమోదు చేసింది, ప్యాట్ 13.4% వృద్ధితో ₹1,158 మిలియన్లుగా నిలిచింది. స్టాండలోన్ ఫలితాల్లో ఆదాయం ₹11,132 మిలియన్లకు, ఇబిఐటిడిఎ ₹1,699 మిలియన్లకు మరియు ప్యాట్ ₹1,305 మిలియన్లకు చేరింది. ఆటోమోటివ్, వినియోగ పరికరాలు, ఫార్మాస్యూటికల్స్ మరియు ఈ–కామర్స్ విభాగాలు ప్రధాన వృద్ధి కారకాలు గా ఉన్నాయి. రైల్వే, తీర, నెట్‌వర్క్–ఆధారిత లాజిస్టిక్స్ విస్తరణ, గోదాం సేవల అభివృద్ధి మరియు విలువ ఆధారిత సేవల ద్వారా టీసీఐ దీర్ఘకాలిక స్థిరమైన వృద్ధి లక్ష్యాలను సాధించగలుగుతోంది.

## కోకా-కొలా ఇండియా: మైదానం సాఫ్ కార్యక్రమం



ఈ కార్యక్రమం ద్వారా కోకా–కొలా ఇండియా ఫౌండేషన్, అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తో కలిసి ICC మెన్స్ టీ20 వరల్డ్ కప్ 2026లో కోడిగూడల సమర్థవంతమైన నిర్వహణకు, వ్యర్థాలను సరిగ్గా వేరు చేయడం, పునర్వినియోగం చేయడం మరియు స్టేడియంలో శుభ్రత కల్పించడం లక్ష్యంగా చమైదానం సాఫ్ ను ప్రారంభిస్తోంది. సాంఘిక, వనరుల భాగస్వామ్యాలతో, స్థలపరమైన శ్రామికులు, అభిమానులు, స్థానిక అధికారులు అన్ని కలిసి ఫ్యాన్స్ కు వ్యర్థాలను సరియైన బిన్లలో పారదర్శకంగా విభజించి వాడటం, పునర్వినియోగం చేయడం గురించి అవగాహన పెంచుతారు. సమయానుకూల కప్‌లు, గుర్తింపు చర్యలు మరియు శ్రామికుల సహకారం ద్వారా ఈ కార్యక్రమం మ్యాచ్ రోజులలో శుద్ధి మరియు వ్యర్థ నిర్వహణలో సుస్థిరతను ప్రోత్సహిస్తుంది.

## యుఫ్లెక్స్: సుస్థిర వాడకం కలిగిన సాఫ్ట్ టచ్ కోటింగ్



యుఫ్లెక్స్ లిమిటెడ్, భారతదేశంలోని అగ్రగామి ఫ్లెక్సిబుల్ ప్యాకేజింగ్ కంపెనీ, ప్లాస్టిండియా 2026లో తన కొత్త ఆవిష్కరణ–ఫ్లెక్స్‌కోట్ సాఫ్ట్ టచ్ కోటింగ్‌ను పరిచయం చేసింది. ఇది నీటి ఆధారిత, పర్యావరణ హిత కోటింగ్‌గా, ప్యాకేజింగ్ ఫిల్మ్‌లు, కాగితం, పేపర్‌బోర్డు పై అందాన్ని, స్పర్శ అనుభూతిని పెంచడానికి రూపొందించబడింది. సున్నితమైన, వెచ్చని లేదా రబ్బరుతనం కలిగిన స్పర్శను ఇచ్చే ఈ కోటింగ్, మ్యాట్ట్ ఫినిష్, స్క్రాచ్ నిరోధకత మరియు మంచి అనుసంధాన లక్షణాలతోపాటు 100% నీటి ఆధారితంగా ఉండి, సుస్థిరతకు అనుగుణంగా ఉంటుంది. ఇది వివిధ ఆఫ్లైన్ కోటింగ్ ప్రక్రియలలో ఉపయోగించవచ్చు మరియు అత్యంత విలువైన ప్యాకేజింగ్ విభాగాలకు, ప్రత్యేకించి లగ్జరీ, సౌందర్య, ఫ్యాషన్, ఎలక్ట్రానిక్స్ మరియు ప్రీమియం ముద్రణలో అనువైనది. యుఫ్లెక్స్ కెమికల్స్ దీని ద్వారా కస్టమర్లకు సమగ్ర, సుస్థిర, ప్రీమియం ప్యాకేజింగ్ పరిష్కారాలను అందిస్తూ, పరిశ్రమ అవసరాలకు తగిన ఆవిష్కరణలను నెరవేర్చుతోంది.

## జైడస్ పింకాథాన్: సారే రన్ తో సంప్రదాయం, ఫిట్‌నెస్



హైదరాబాదులోని మల్కం చెరువు పార్క్‌లో 5 కిలోమీటర్ల సారే రన్, జైడస్ పింకథాన్ 2025––26 సీజన్‌లో భాగంగా, సంప్రదాయం మరియు ఫిట్‌నెస్‌ను ఏకతా చూపించింది. సారీలు ధరించి పరుగెత్తిన మహిళలు వయస్సు, దుస్తులు, సామాజిక అంచనాలపై ఉన్న మితిమీరిన అభిప్రాయాలను ఛాలెంజ్ చేసి, మహిళల జీవితాల్లో ఫిట్‌నెస్ ఎలా అనుగుణంగా ఉండవచ్చో స్పష్టం చేశారు. ఈ రన్ ఫార్మాట్, క్రమంగా పింకథాన్ ఈవెంట్లలో ప్రతి సారి కనిపించే ఆకర్షణీయంగా మారి, మహిళలకు ఆరోగ్యాన్ని, చలనం, సామాజికతను ప్రాధాన్యం ఇచ్చే మార్గాలను అందిస్తోంది. సారే రన్ వంటి కార్యక్రమాలు, బిడ్డలను తోడుగా తీసుకునే అమ్మల వాక్స్ మరియు దృష్టి సమస్య ఉన్న రన్నర్స్ కోసం ప్రత్యేక విభాగాలు, మహిళల ఫిట్‌నెస్ పరంగా పాల్గొనడానికి సులభమైన, అందుబాటులో ఉన్న వాతావరణాన్ని సృష్టించడంలో కీలకంగా మారాయి.




# సెషెల్స్‌కు భారత్ భారీ ఆర్థిక చేయూత

● రూ.1500 కోట్ల స్పెషల్ ప్యాకేజీ ప్రకటించిన మోదీ ● సామాజిక గృహ నిర్మాణం, ఆరోగ్యం, రక్షణ, సముద్ర భద్రతకు నిధులు ● కొలంబో సెక్యూరిటీ కాన్‌క్లేవ్‌లో పూర్తి సభ్యత్వం పొందిన సెషెల్స్ ● బ్లూ ఎకానమీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, పునరుత్పాదక శక్తిలో సహకారం విస్తరణ



న్యూఢిల్లీ : హిందూ మహాసముద్ర ప్రాంతంలో వ్యూహాత్మకంగా కీలకమైన సెషెల్స్‌కు భారత్ భారీ ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. దీంతో రెండు దేశాల మధ్య సంబంధాలు బలపడుతున్నాయి. అయితే ప్రధాని నరేంద్ర మోదీ, సెషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీ మధ్య దిల్లీలో తాజాగా జరిగిన ద్వైపాక్షిక చర్చల అనంతరం 175 మిలియన్ అమెరికన్ డాలర్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ప్రకటించారు. ఆ నిధులతో సెషెల్స్‌లో అభివృద్ధి, భద్రత, మౌలిక సదుపాయాల రంగాల్లో కీలక ప్రాజెక్టులు చేపట్టనున్నారు.

**సెషెల్స్ భారత్‌కు కీలక సముద్ర పొరుగుదేశం :** అయితే ఆరు రోజుల భారత పర్యటనలో భాగంగా హెర్మినీ మోదీతో సోమవారం మధ్యాహ్నం విస్తృతంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా వాణిజ్యం, ఆర్థికాభివృద్ధి, సముద్ర భద్రత, సస్టైనబిలిటీ, వాతావరణ మార్పులకు అనుగుణ చర్యలు వంటి అంశాల్లో సహకారాన్ని పెంచుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. సెషెల్స్ భారత్‌కు కీలక సముద్ర పొరుగుదేశమని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

**భౌగోళిక సంబంధమే కాదు! :** "భారత్- సెషెల్స్ బంధం భౌగోళిక సంబంధమే కాదు, చరిత్ర, విశ్వాసం, భవిష్యత్ దృష్టితో కూడిన భాగస్వామ్యం. సెషెల్స్ అవసరాల ప్రకారం అభివృద్ధి సహకారం అందిస్తున్నాం" అని మోదీ తెలిపారు. ప్రకటించిన 175 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.15,87,43,37,500) ప్యాకేజీ ద్వారా సామాజిక గృహ నిర్మాణం, ఈ-మొబిలిటీ, వృత్తి శిక్షణ, ఆరోగ్య సేవలు, రక్షణ, సముద్ర భద్రత రంగాల్లో ప్రాజెక్టులు అమలు చేయనున్నట్లు ప్రధాని చెప్పారు.

**ఇరు దేశాల సంబంధాల్లో ప్రధాన స్తంభాలు :** రక్షణ సహకారం, సముద్ర భద్రత ఇరు దేశాల సంబంధాల్లో ప్రధాన స్తంభాలని మోదీ స్పష్టం చేశారు. సెషెల్స్‌ను కొలంబో సెక్యూరిటీ కాన్‌క్లేవ్‌లో పూర్తి సభ్యదేశంగా స్వాగతించారు. పునరుత్పాదక శక్తి, వాతావరణ అనుకూల పరిష్కారాల్లో కూడా సహకారం పెంచాలని నిర్ణయించారు.

**అ అంశాల్లో ఒప్పందాలు ఖరారు :** డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో భారత్ సాధించిన విజయాలను సెషెల్స్‌తో పంచుకుంటామని ప్రధాని మోదీ చెప్పారు. చౌకగా నాణ్యమైన ఔషధాల సరఫరా, ఆరోగ్య మౌలిక సదుపాయాల అభివృద్ధి, మెడికల్ టూరిజం ప్రోత్సాహం వంటి రంగాల్లో కలిసి పనిచేయనున్నారు. ఫార్మాకోపీయల్ సహకారం, సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు, డిజిటల్ పరిష్కారాల జ్ఞాన భాగస్వామ్యం, ఆహార సరఫరా ఒప్పందాలు తదితర అంశాల్లో ఒప్పందాలు జరిగాయి.

**గాంధీజీ సిద్ధాంతాలు భారత్-సెషెల్స్ భాగస్వామ్యానికి మార్గదర్శకం**
ప్రజల మధ్య సంబంధాలే ఇరు దేశాల బలమని మోదీ అన్నారు. సెషెల్స్‌లో నివసిస్తున్న భారతీయులు అక్కడి సామాజిక, ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. గాంధీజీ సిద్ధాంతాలు భారత్-సెషెల్స్ భాగస్వామ్యానికి మార్గదర్శకంగా ఉన్నాయని విదేశాంగ శాఖ పేర్కొంది.

**దౌత్య సంబంధాలకు 50 సంవత్సరాలు**
కాగా, 2025 అక్టోబరులో పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత హెర్మినీకి ఇదే తొలి భారత పర్యటన. అంతేకాకుండా ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలకు 50 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంలో ఆయన పర్యటనకు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. తాజా ఆర్థిక ప్యాకేజీ, కొత్త ఒప్పందాలతో భారత్-సెషెల్స్ దేశాల మధ్య సంబంధాలు మరింత బలపడుతూ కొత్త దశలోకి అడుగుపెడుతున్నట్లు తెలుస్తోంది.

# "మీరు బీజేపీ ఒత్తిడికి లొంగిపోయారు"

● లోక్‌సభ స్పీకర్‌కు కాంగ్రెస్ మహిళా ఎంపీల లేఖ ● మాపై నిరాధారమైన, పరువు నష్టం కలిగించే ఆరోపణలు చేశారు ● స్పీకర్‌పై కాంగ్రెస్ మహిళా ఎంపీల ఆరోపణ



న్యూఢిల్లీ : లోక్సభ స్పీకర్ ఓం బిర్లాకు కాంగ్రెస్ మహిళా ఎంపీలు సోమవారం ఘాటు లేఖ రాశారు. ప్రధాని మోదీ సభకు గైర్హాజరు కావడాన్ని సమర్థించే క్రమంలో, స్పీకర్ తమపై నిరాధార ఆరోపణలు చేశారని అన్నారు. అధికార పార్టీ ఒత్తిడి మేరకే ఆయన ఈ విధంగా చేశారని ఆరోపించారు. సభకు నిష్పక్షపాత సంరక్షకుడిగా వ్యవహరించాలని వారు ఓం బిర్లాను కోరారు.

**ఇంతకీ ఏం జరిగింది? :** గత గురువారం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్ సభలో చర్చ ప్రారంభించారు. అయితే దీనిపై సమాధానం ఇచ్చేందుకు రావద్దని ప్రధాని మోదీని తాను కోరానని లోక్సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. ఎందుకంటే, కాంగ్రెస్ సభ్యులు ప్రధాని సీటు వైపు దూసుకొచ్చి, 'కొన్ని ఊహించని అవాంఛనీయ చర్యలకు' పాల్పడే అవకాశం ఉందని తనకు కచ్చితమైన సమాచారం ఉందని ఆయన సభలో చెప్పారు. ఒకవేళ ఎంపీలు ఏదైనా అవాంఛనీయ చర్యలకు పాల్పడి ఉంటే, దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలు తునాతునకలయ్యేవని వ్యాఖ్యానించారు. దీనిపై ప్రియాంక గాంధీ ఘాటు రిప్లై ఇచ్చారు. 'మోదీపై ఎవరైనా దాడి చేస్తారనడం పచ్చి అబద్ధం. ప్రధాని స్పీకర్ వెనుక దాక్కుంటున్నారని' విమర్శించారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ మహిళా ఎంపీలు తాజాగా ఆయనకు లేఖ రాశారు. ఈ లేఖలో ప్రియాంక గాంధీ, జ్యోతిమణి, ఆర్ సుధా, వర్షా గైక్వాడ్, జ్యోత్స్నా మహంత్ తదితరులు సంతకాలు చేశారు.

**ఆ భయంతోనే మోదీ గైర్హాజరు :** "మోదీ నేతృత్వంలోని ప్రజా వ్యతిరేక ప్రభుత్వంపై మేము నిరంతరంగా పోరాడుతున్నాం, ప్రశ్నిస్తున్నాం. అందుకే మమ్మల్ని టార్గెట్ చేస్తున్నారు. ప్రధాని సభకు రాకపోవడానికి కారణం మా నుంచి ముప్పు ఉండడం కాదు. కేవలం భయం వల్లనే ఆయన రాలేదు. ప్రధానికి ప్రతిపక్షాలను ఎదుర్కొనే ధైర్యం లేదు. మేము ప్రేమ, శాంతి, రాజ్యాంగ విలువలు, మానవ గౌరవాన్ని నమ్మే కాంగ్రెస్ సభ్యులం. మాకు హింస, బెదిరింపులపై నమ్మకం లేదు. మేము ధైర్యవంతమైన మహిళా ప్రతినిధులం. మేము బెదిరింపులకు భయపడం" అని కాంగ్రెస్ మహిళా ఎంపీలు ఆ లేఖలో పేర్కొన్నారు.

**రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం ఇవ్వలేదు! :** రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్సభలో రాహుల్ గాంధీ మాట్లాడాలని అనుకున్నారు. మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణె రాసిన పుస్తకంలోని అంశాలను ఆయన ప్రస్తావించాలని భావించారు. కానీ గత నాలుగు రోజులుగా ప్రతిపక్ష నేత అయిన రాహుల్కు స్పీకర్ మాట్లాడే అవకాశం కల్పించలేదు. దీనిని కాంగ్రెస్ మహిళా ఎంపీలు తీవ్రంగా ఖండించారు. ఇది ఏ విధంగానూ సమర్థించలేని చర్య అని వారు పేర్కొన్నారు.

**స్పీకర్ పక్షపాత ధోరణి :** అధికార పక్షం ఒత్తిడితో స్పీకర్, ఇండియా కూటమికి చెందిన 8 మంది ఎంపీలను సస్పెండ్ చేశారని, కానీ మాజీ ప్రధానులపై అసభ్యకరంగా మాట్లాడిన బీజేపీ ఎంపీలపై ఎలాంటి చర్య తీసుకోలేదని కాంగ్రెస్ మహిళా ఎంపీలు ఆరోపించారు. ఈ విషయంపై తాము స్పీకర్ను కలిసినప్పుడు, తాను ప్రభుత్వ స్పందన కోసం ఎదురుచూస్తున్నాన్ని చెప్పారని, దీనిని బట్టి ఆయన స్వతంత్ర నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారని అర్థమవుతోందని వారు ఎద్దేవా చేశారు. "స్పీకర్ పదవిపై, స్పీకర్పై మాకు వ్యక్తిగతంగా గౌరవం ఉంది. అయితే ఓం బిర్లా నిరంతరం అధికార పార్టీ ఒత్తిడిలో ఉన్నారని స్పష్టమవుతోంది. కష్టకాలంలో సరైన నిర్ణయాలు తీసుకున్న వ్యక్తిగా చరిత్ర మిమ్మల్ని గుర్తుంచుకోవాలి. అంతేకానీ, రాజ్యాంగ విలువలు దెబ్బతీసే వారి ఒత్తిడికి లొంగిపోయిన వ్యక్తిగా ఉండకూడదు. స్పీకర్ పదవి అనేది పార్లమెంట్ గౌరవాన్ని కాపాడడానికి, నిష్పక్షపాతంగా, పార్టీలతో సంబంధం లేకుండా సభ్యులందరి హక్కులను పరిరక్షించడానికి ఉద్దేశించిన రాజ్యాంగబద్ధమైన పదవి" అని మహిళా ఎంపీలు తమ లేఖలో పేర్కొన్నారు. వాస్తవానికి గడిచిన గురువారం సాయంత్రం 5 గంటలకు మోదీ లోక్సభలో మాట్లాడాల్సి ఉంది. కానీ ఆయన రాలేదు. ఇండియా కూటమి సభ్యులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. దీనితో ప్రధాని సంప్రదాయ ప్రసంగం లేకుండానే లోక్సభ రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానాన్ని ఆమోదించింది.

**ఇది ప్రజాస్వామ్యం అనిపించుకోదు! :** లోక్సభలో రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "లోక్సభలో ప్రతిపక్షనేత అయిన రాహుల్ గాంధీని ఒక్క నిమిషం కూడా మాట్లాడనివ్వడం హాస్యాస్పదంగా ఉంది. మేము సభకు వెళ్లడం, వెంటనే బయటకు రావడం చాల విచారకరం. ఇది ప్రజాస్వామ్యం కాదు. మేము ఇక్కడికి ఎందుకు వస్తున్నట్లు. రాహుల్ గాంధీని మాట్లాడనివ్వాలి.

**ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ ఎంపీ స్పీకర్ మాట తప్పారు!**
'మరోవైపు, బడ్జెట్ చర్చకు ముందు కొన్ని పాయింట్లు లేవనెత్తడానికి స్పీకర్ ఓం బిర్లా తనకు అవకాశం ఇస్తామన్నారు. కానీ తరువాత మాట తప్పారు. అసలు నేను మాట్లాడాలా వద్దా' అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. కాగా, సభలో నిరంతరం అంతరాయాలు కలిగిస్తున్నారంటూ ప్రతిపక్ష సభ్యులపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు.

# మావోయిజంతో వినాశనమే

● మార్చి 31 కల్లా అంతం చేస్తాం : అమిత్ షా ● మావోయిస్టులకు అమిత్ షా డెడ్‌లైన్ ● బస్తర్ ముఖచిత్రం మారుస్తామని హామీ ● ఆదివాసీ బిడ్డల చేతిలో ఆయుధాలు చూడలేకపోతున్నామని వ్యాఖ్య



న్యూఢిల్లీ : "మావోయిజం ఏ సమాజానికి ఎప్పుడూ మేలు చేయలేదు. అది అడుగుపెట్టిన ప్రతిచోటా వినాశనం తప్ప అభివృద్ధిని కాంక్షించలేదు. కొలంబియా, పెరూ, కంబోడియా వంటి దేశాల చరిత్రే ఇందుకు నిదర్శనం. అందుకే చెబుతున్నా, మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని సమూలంగా తుడిచిపెడతాం." అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లా కేంద్రం జగదల్‌పుర్లో సోమవారం జరిగిన 'బస్తర్ పాండుమ్-2026' ముగింపు ఉత్సవాల్లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, నక్సల్స్ అంతానికి డెడ్‌లైన్ విధించారు.

**తుపాకీకి తుపాకీతోనే బదులు :** అమిత్ షా తన ప్రసంగంలో మావోయిస్టులకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. "మేము ఎవరితోనూ యుద్ధం చేయాలనుకోవడం లేదు. మా పోరాటం మా గిరిజన సోదరసోదరీమణుల రక్షణ కోసమే. కానీ ఎవరైనా చేతిలో ఆయుధం పట్టుకుంటే, వారికి ఆయుధంతోనే సమాధానం చెబుతాం. ఐఈడీలు అమర్చి అమాయక పిల్లల ప్రాణాలు తీస్తున్నారు. పాఠశాలలను, ఆసుపత్రులను తగులబెడుతున్నారు. ఇంతటి క్రూరత్వం ఎక్కడి నుంచి వచ్చింది? సాయుధ పోరాటాన్ని ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేస్తుంది" అని ఆయన తేల్చిచెప్పారు.

**ఆడబిడ్డల చేతుల్లో తుపాకులా? :** నక్సల్స్ దళాల్లో ఉన్న గిరిజన యువతుల గురించి అమిత్ షా ఆవేదన వ్యక్తం చేశారు. "మావోయిస్టుల్లో ఇంకా మిగిలి ఉన్నవారిలో చిన్న వయసు గిరిజన బాలికలు కూడా ఉన్నారు. వారి చేతుల్లో తుపాకులు చూడటం బాధాకరం. వారి ముందు ఇంకా ఎంతో జీవితం ఉంది. వారంతా ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలి. లొంగిపోయిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. వారికి ఎలాంటి హానీ జరగదు" అని భరోసా ఇచ్చారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం అమలు చేస్తున్న 'పునరావాస విధానం' దేశంలోనే అత్యుత్తమమైనదని ఆయన కితాబిచ్చారు.

**అభివృద్ధి పథంలో బస్తర్ :** మావోయిస్టుల వల్ల దశాబ్దాలుగా నష్టపోయిన బస్తర్ ప్రాంతం ఇప్పుడు అభివృద్ధి వైపు పరుగులు పెడుతోందని షా పేర్కొన్నారు. "మావోయిస్టులు దశాబ్దాల పాటు స్కూళ్లను మూసివేసి, ఒక తరాన్ని చదువుకు దూరం చేశారు. కానీ ఇప్పుడు బస్తర్ మారుతోంది. మూసివేసిన బడులు తెరుచుకుంటున్నాయి. రోడ్లు వేస్తున్నాం. మొబైల్ టవర్లు ఏర్పాటు చేస్తున్నాం. పోస్టాఫీసులు, బ్యాంకులు ప్రతి 5 కిలోమీటర్లకు ఒకటి చొప్పున ఏర్పాటు చేస్తున్నాం. డిసెంబర్ 2027 నాటికి బస్తర్ ప్రాంతంలోని 7 జిల్లాల్లోని ప్రతి గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పిస్తాం" అని హామీ ఇచ్చారు. వచ్చే ఐదేళ్లలో దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన గిరిజన ప్రాంతంగా బస్తర్‌ను మారుస్తామన్నారు.

**వరాల జల్లు :** గిరిజనుల ఆర్థికాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలను షా వివరించారు. "గిరిజనుల నుంచి క్వింటాల్ వరిని రూ.3,100కు కొనుగోలు చేస్తాం. ప్రతి ఇంటికీ వంట గ్యాస్ సిలిండర్, కుళాయి నీటి కనెక్షన్ ఇస్తాం. ఇంద్రావతి నదిపై కొత్త సాగునీటి ప్రాజెక్టుల ద్వారా దంతెవాడ, బీజాపూర్, సుక్మా జిల్లాల్లో 2.75 లక్షల హెక్టార్లకు నీరు అందిస్తాం. బస్తర్‌లో 118 ఎకరాల్లో కొత్త పారిశ్రామిక వాడను ఏర్పాటు చేసి గిరిజన యువతకు ఉపాధి కల్పిస్తాం. అడ్వెంచర్ టూరిజం, హోమ్‌స్టేలు, గ్లాస్ బ్రిడ్జిల ద్వారా పర్యాటకాన్ని పెంచుతాం" అని చెప్పారు.

**రాష్ట్రపతి భవన్‌కు ఆహ్వానం :** బస్తర్ సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పడమే ప్రధాని మోదీ లక్ష్యమని షా అన్నారు. తుపాకులు, పేలుడు పదార్థాలు బస్తర్ గుర్తింపు కాదని, ఇక్కడి సంస్కృతే అసలైన గుర్తింపు అని ఉద్ఘాటించారు. 'బస్తర్ పాండుమ్' ఉత్సవాల్లోని 12 విభాగాల్లో గెలుపొందిన టాప్-3 విజేతలను రాష్ట్రపతి భవన్‌కు ఆహ్వానిస్తామని, అక్కడ వారు తమ కళలను ప్రదర్శించి విందులో పాల్గొంటారని ప్రకటించారు. పోలీసుల త్యాగాలను స్మరిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

# చంద్రయాన్-4 ల్యాండింగ్ సైట్ ఖరారు

## చంద్రుడి మట్టిని భూమికి తెచ్చేందుకు ఇస్రో మాస్టర్ ప్లాన్..

న్యూఢిల్లీ : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకమైన చంద్రయాన్-3 ప్రయోగం విజయం భారత దేశానికి ఎంతో పెరును సంపాదించి పెట్టిన విషయం తెలిసిందే. ఈ భారీ ప్రయోగం 2023, జూలై 14న మధ్యాహ్నం 2:35 గంటలకు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలో ఉన్న సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి ఎల్ వీఎం3-ఎం4 రాకెట్ ద్వారా ఈ నౌకను నింగిలోకి పంపారు. దాదాపు 40 రోజుల సుదీర్ఘ ప్రయాణం తర్వాత, ఆగస్టు 23, 2023 న సాయంత్రం 6:04 గంటలకు చంద్రయాన్-3 ల్యాండర్ (విక్రమ్) చంద్రుడి దక్షిణ ధ్రువంపై సురక్షితంగా అడుగుపెట్టింది. ఈ అద్భుత విజయంతో చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండర్‌ను విజయవంతంగా దించిన ప్రపంచంలోనే మొట్టమొదటి దేశంగా భారత్ సరికొత్త చరిత్రను లిఖించింది. కాగా ఈ భారీ విజయం తర్వాత మరో ప్రతిష్టాత్మక ప్రయోగానికి ఇస్రో సిద్ధం అయింది. చంద్రుడి మట్టిని భూమికి తెచ్చేందుకు ఇస్రో మాస్టర్ ప్లాన్ వేసింది. ఇందులో భాగంగా.. క్లిష్టమైన 'చంద్రయాన్-4' మిషన్ పై దృష్టి పెట్టింది. ఈ ప్రయోగానికి సంబంధించిన అత్యంత కీలకమైన అడుగు పడింది. చంద్రుడిపై ల్యాండర్ ఎక్కడ దిగాలో ఆ ప్రాంతాన్ని శాస్త్రవేత్తలు తాజాగా గుర్తించారు. చంద్రయాన్-3 మాదిరిగానే, ఈసారి కూడా ఇస్రో చంద్రుడి దక్షిణ ధ్రువానికే ప్రాధాన్యత ఇచ్చింది. అయితే, ఈసారి ఎంచుకున్న ప్రాంతం మరింత ఆసక్తికరంగా ఉండబోతోంది. శాస్త్రవేత్తలు ఇప్పటికే ఆ ప్రాంతంలోని ఉపరితలం, వెలుతురు, మట్టి స్వభావాన్ని విశ్లేషించి ల్యాండింగ్ సైట్‌ను ప్రాథమికంగా ఖరారు చేశారు.. చంద్రయాన్-4 గత ప్రయోగాల కంటే పూర్తిగా భిన్నమైనది. దీనిని 'లూనార్ శాంపిల్ రిటర్న్ మిషన్' అని పిలుస్తారు. దీనికి.. చంద్రుడి ఉపరితలంపై సురక్షితంగా దిగడం. అక్కడి మట్టి, రాళ్ల నమూనాలను సేకరించడం. చంద్రుడి ఉపరితలం నుండి మళ్లీ రాకెట్‌ను ప్రయోగించడం, రోవార్ సేకరించిన



నమూనాలను సురక్షితంగా భూమికి తీసుకురావడం వంటి కీలక సవాళ్లను ఇస్రో అధిగమించాల్సి ఉంది. ఇస్రో చైర్మన్ వి. నారాయణన్ చెప్పినట్లుగా.. ఇది భారత్ చేపట్టబోయే అత్యంత సంక్లిష్టమైన ప్రాజెక్ట్. ఒకే ప్రయోగంలో రెండు రాకెట్లను ఉపయోగించే అవకాశం ఉంది. చంద్రుడిపై దిగడం ఒక ఎత్తు అయితే, అక్కడి నుంచి మళ్లీ భూమికి తిరిగి రావడం అనేది సాంకేతికంగా సవాలుతో కూడుకున్న పని. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఈ మిషన్‌కు ఆమోద ముద్ర వేసింది. ఇస్రో ప్రణాళిక ప్రకారం 2028 నాటికి చంద్రయాన్-4 అంతరిక్షంలోకి దూసుకెళ్లనుంది.

# డిజిటల్ మోసాలపై సుప్రీం ఆందోళన

● డిజిటల్ మోసాలపై సుమోటోగా సుప్రీం కోర్టు విచారణ ● అనుమానాస్పద లావాదేవీలపై కస్టమర్లకు బ్యాంకులు అప్రమత్తం చేయాలి ● కేసులను ఎదుర్కోవడానికి ఎస్ఓపీని రూపొందించండి ● కేంద్రానికి సుప్రీం ధర్మాసనం ఆదేశం



న్యూఢిల్లీ : దేశంలో డిజిటల్ మోసాల ద్వారా రూ.54వేల కోట్లకు పైగా సొమ్ము దోపిడీకి గురికావడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది ముమ్మాటికీ "పచ్చి దోపిడీ, డెకాయిటీ" అని వ్యాఖ్యానించింది. ఇలాంటి కేసులను ఎదుర్కోవడానికి ఆర్బీఐ, బ్యాంకులు, టెలికాం శాఖలతో సంప్రదించి, ఒక పక్కా 'స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్' (ఎస్ఓపీ) రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది.

**చిన్న రాష్ట్రాల బడ్జెట్ కంటే ఎక్కువే! :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్మాల్య బాగ్చీ, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన ధర్మాసనం సుమోటోగా ఈ కేసు విచారణను చేపట్టింది. "బ్యాంకులు కేవలం లాభాపేక్షతో, వ్యాపార ధోరణిలో ఉండి, నేరగాళ్లు సులభంగా దోపిడీ సొమ్మును తరలించడానికి వేదికలుగా మారుతున్నాయి" అని జస్టిస్ బాగ్చీ అన్నారు. 2021 ఏప్రిల్ నుంచి 2025 నవంబర్ మధ్య మన దేశంలో ఏకంగా రూ.52వేల కోట్ల సైబర్ మోసాలు జరిగినట్లు హోంశాఖ నివేదిక పేర్కొన్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇది 'అనేక రాష్ట్రాల వార్షిక బడ్జెట్ కంటే ఇది చాలా ఎక్కువ మొత్తం' అని సీజేఐ సూర్యకాంత్ అన్నారు. కాగా, ఈ డిజిటల్ మోసాలు బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం వల్ల లేదా నేరగాళ్లతో సహకరించడం వల్ల జరిగి ఉండవచ్చని ధర్మాసనం అనుమానం వ్యక్తం చేసింది. డిజిటల్ అరెస్టుల పట్ల ఆర్బీఐ, బ్యాంకులు సకాలంలో స్పందించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది.

**సుప్రీంకోర్టు ఆదేశాలు :** ఆర్బీఐ, టెలికాం శాఖ రూపొందించిన నిబంధనలను పరిగణనలోకి తీసుకుని, ఈ నేరాలను సమర్థవంతంగా అరికట్టడానికి నాలుగు వారాల్లోగా ఒక ముసాయిదా ఒప్పందాన్ని సిద్ధం చేయాలని హోం మంత్రిత్వ శాఖను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. అలాగే దేశవ్యాప్తంగా నమోదైన డిజిటల్ అరెస్ట్ కేసులను గుర్తించాలని సీబీఐని ఆదేశించింది. అలాగే, ఈ కేసుల్లో విచారణ జరిపేందుకు సీబీఐకి అవసరమైన అనుమతులను వెంటనే మంజూరు చేయాలని దిల్లీ, గుజరాత్ ప్రభుత్వాలకు స్పష్టం చేసింది. డిజిటల్ అరెస్ట్ బాధితులకు పరిహారం అందించే విషయంలో ఉదారంగా, ఆచరణాత్మక దృక్పథంతో వ్యవహరించాలని సుప్రీంకోర్టు సూచించింది. పరిహారం చెల్లింపుపై ఒక ఫ్రేమ్‌వర్క్ సిద్ధం చేయడానికి ఆర్బీఐ, టెలికాం శాఖ సంయుక్తంగా సమావేశం కావాలని ఆదేశించింది.

**బ్యాంకులపై ధర్మాసనం ఆగ్రహం :** సైబర్ మోసాల నివారణలో బ్యాంకులు క్రియాశీలక పాత్ర పోషించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. "కోట్లాది రూపాయల టర్నోవర్ ఉన్న వ్యాపార సంస్థల ఖాతాల్లో భారీ లావాదేవీలు జరిగితే అనుమానం రాకపోవచ్చు. కానీ కేవలం రూ.15-20 వేల పెన్షన్ తీసుకునే వ్యక్తి ఖాతా నుంచి ఒక్కసారిగా రూ.50 లక్షలు లేదా కోటి రూపాయలు విత్డ్రా అవుతుంటే, మీ ఏఐ టూల్స్ ఎందుకు అలర్ట్ చేయడం లేదు?" అని సీజేఐ సూర్యకాంత్ ప్రశ్నించారు.

**ఏఐ వాడండి! :** ఈ కేసులో అమికస్ క్యూరీగా ఉన్న సీనియర్ అడ్వకేట్ ఎన్.ఎస్.నప్పినై తన వాదనలు వినిపిస్తూ, "అనుమానాస్పద లావాదేవీలను గుర్తించడానికి బ్యాంకులు కృత్రిమ మేధ (ఏఐ)ని ఉపయోగించాలి" అని సూచించారు. కేవలం ఆర్బీఐ సర్క్యులర్లు జారీ చేస్తే సరిపోదని, నిబంధనలు పాటించని బ్యాంకులపై జరిమానాలు విధిస్తేనే ఫలితం ఉంటుందని ఆమె అన్నారు.

**డిజిటల్ అరెస్ట్ అంటే ఏమిటి? :** డిజిటల్ అరెస్ట్ అనేది ప్రస్తుతం వేగంగా విస్తరిస్తున్న ఒక సైబర్ నేరం. ఇందులో నేరగాళ్లు తాము పోలీస్ ఆఫీసర్లమని, కోర్టు లేదా ప్రభుత్వ అధికారులమంటూ బాధితులను నమ్మిస్తారు. ఆడియో లేదా వీడియో కాల్స్ ద్వారా బాధితులను బెదిరించి, వారిని గృహ నిర్బంధంలో ఉన్నట్లు భ్రమ కలిగిస్తారు. తీవ్రమైన ఒత్తిడికి గురిచేసి వారి నుంచి భారీ మొత్తంలో డబ్బు వసూలు చేస్తారు.

## స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాల అవిశ్వాస తీర్మానం..?

● తమను మాట్లాడనివ్వలేదంటూ భగ్గుమంటున్న విపక్షం ● వాగ్వాదంతో ఉభయ సభల కార్యకలాపాలకు తరచూ అంతరాయం ● ఇప్పటికే స్పీకర్ ఓంబిర్లాతో సమావేశమైన రాహుల్ ● 8మంది ఎంపీలపై సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్



న్యూఢిల్లీ : పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదంతో ఉభయ సభల కార్యకలాపాలకు తరచూ అంతరాయం కలుగుతోంది. సభలో తమను మాట్లాడనివ్వడం లేదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చేందుకు విపక్షాలు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పీటీఐ కథనం వెల్లడించింది. అవిశ్వాస తీర్మానం తెచ్చేందుకు ఇప్పటికే విపక్షాలు నోటీసులిచ్చినట్లు సమాచారం. త్వరలోనే ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై స్పందించేందుకు కాంగ్రెస్ నిరాకరించింది. తమ చర్య కోసం వేచిచూడాలని పేర్కొంది. రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో ప్రసంగించేందుకు విపక్ష నేత రాహుల్ గాంధీని స్పీకర్ అనుమతించలేదని ప్రతిపక్షాల ప్రధాన ఆరోపణ. ఇక, కాంగ్రెస్ ఎంపీలు, మహిళా నేతలను కించపరిచేలా మాట్లాడిన భాజపా ఎంపీ నిశికాంత్ దూబేపై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, అందుకే ఈ అవిశ్వాస తీర్మానం తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. ఈ తీర్మానం తీసుకురావాలంటే కనీసం 100 మంది ఎంపీల సంతకాలు అవసరం. ప్రస్తుతం విపక్షాలు ఆ సంతకాల సేకరణలో ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కార్యాలయంలో సోమవారం ఉదయం జరిగిన సమావేశంలో అవిశ్వాస తీర్మానంపై నిర్ణయం తీసుకున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. కాంగ్రెస్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో టీఎంసీ, డీఎంకే, వామపక్షాలు, సమాజ్‌వాదీ పార్టీ, ఆర్జేడీ, శివసేన (యూబీటీ), ఎన్సీపీ (ఎస్పీ) తదితర పార్టీలు పాల్గొన్నట్లు తెలిపాయి. మరోవైపు, పార్లమెంట్‌లో సోమవారం కూడా సభా కార్యకలాపాలకు ఆటంకం కలిగింది. విపక్షాల నిరసనలతో లోక్‌సభ పలుమార్లు వాయిదా పడింది. అటు రాజ్యసభలో ఖర్గే ప్రసంగానికి అనుమతి లభించకపోవడంతో విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి.

**లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాతో సమావేశమైన రాహుల్**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పలువురు విపక్ష నేతలతో కలిసి సోమవారం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాతో సమావేశమయ్యారు. సభలో తాను లేవనెత్త దల్చిన అంశాల గురించి స్పీకర్‌కు రాహుల్ వివరించారు. 8 మంది ఎంపీల సస్పెన్షన్, విపక్ష మహిళా ఎంపీలపై చేసిన ఆరోపణలు, పార్లమెంటుతో ముడిపడిన పలు అంశాల గురించి మాట్లాడాలని తాను భావించానని రాహుల్ చెప్పినట్లు తెలిసింది. రాహుల్ గాంధీ వెంట స్పీకర్ వద్దకు వెళ్లిన విపక్ష నేతల్లో టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ, డీఎంకే నేత టీఆర్ బాలు, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ ఉన్నారు. లోక్‌సభ సజావుగా సాగాలంటే 8 మంది ఎంపీలపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని స్పీకర్‌ను విపక్ష ఎంపీలు కోరినట్లు సమాచారం. అయితే కొన్ని నిమిషాల్లోనే ఈ సమావేశం ముగిసింది.

## బడ్జెట్ భారత్ కోసమా? అమెరికా కోసమా?

● బీజేపీపై అఖిలేశ్ యాదవ్ తీవ్ర విమర్శ ● భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందంపై వ్యాఖ్యలు ● మోదీ రాజీమానా చేయాలని కర్ణాటక సీఎం డిమాండ్



డిల్లీ : భారత్- అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం విషయంలో కేంద్రంపై సమాజ్వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం భారత్ మార్కెట్‌ను కేంద్రం అమెరికాకు అప్పగించిందని, అలాగే 'మేక్ ఇన్ ఇండియా' స్ఫూర్తిని వదిలేసిందని ఆరోపించారు. ఓ వార్త సంస్థతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'బీజేపీ ప్రాథమిక ఆర్థిక అంశాలపై చర్చించాలనుకోవడం లేదు. మీరు(బీజేపీ) అమెరికాకు 500 బిలియన్ల డాలర్ల విలువైన భారత్ మార్కెట్ను అప్పగించారు. మీ 'మేక్ ఇన్ ఇండియా' సింహం తుప్పు పట్టిపోయింది. ఇది వీర్ సావర్కర్‌పై చర్చించే సమయం కాదు. అలా చేస్తే చరిత్రలోని అనేక పేజీలు తిరగేయాలి. ఇక ఈ బడ్జెట్ అమెరికా కోసం చేసారా? లేదా భారత్ కోసం రూపొందించారా? ప్రతి విమానాశ్రయంలో మీరు చిరుధాన్యాల ప్రకటనలు పెడుతున్నారు. కానీ అదే సమయంలో వాటిని విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. మనం మన జంతువులకు కూడా తిండి పెట్టలేమా?' అని అఖిలేశ్ యాదవ్ ప్రశ్నించారు.

**పశుగ్రాసం దిగుమతులపై ఆందోళన**
పశుగ్రాసం దిగుమతుల వల్ల స్థానిక పరిశోధనా సంస్థలు, గ్రామీణ జీవనోపాధి దెబ్బతింటోందని అఖిలేశ్ విమర్శించారు. 'ఝాన్సీలో గ్రాస్‌ల్యాండ్ అండ్ ఫోడర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఉంది. పశువుల పాల ఉత్పత్తి పెరగడానికి, నాణ్యత మెరుగుపడటానికి, కొవ్వు శాతాన్ని పెంచడానికి ఏ మేత మంచిదో పరిశోధన చేయడం వారి పని. కానీ మీరు పశుగ్రాసాన్ని విదేశాల నుంచి దిగుమతి చేసుకుని ఆ ప్రయత్నాన్ని నాశనం చేస్తున్నారు. దీని వల్ల పాడి పరిశ్రమలో ఉన్న వెనుకబడిన వర్గాలు, దళితులపై ప్రభావం పడుతుంది. బీజేపీ నాయకుల్లో ఎవరూ పాలు ఉత్పత్తి చేయరు. అంతా వెనుకబడిన వర్గాలు, దళితులే చేస్తారు. బీజేపీ నేతలు పెద్ద భూస్వాములు. అందుకే ముందు మార్కెట్‌ను చైనాకు ఇచ్చారు, ఇప్పుడు అమెరికాకు ఇచ్చారు' అని అఖిలేశ్ యాదవ్ అన్నారు.

**ప్రధాని వెంటనే రాజీనామా చేయాలి : సిద్ధరామయ్య**
భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం అత్యంత అన్యాయమైనది, ఆర్థిక బలవంతం అని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య విమర్శించారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ ఒప్పందం వల్ల భారత స్వాతంత్ర్యం బలహీనపడిందని, ప్రపంచంలో దేశ ప్రతిష్ఠ పడిపోయిందని ఆరోపించారు. దీనికి ప్రధాని తక్షణమే బాధ్యత తీసుకుని రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్స్లో పోస్ట్ చేశారు.
'దేశాన్ని ఒత్తిడికి గురి చేసిన, రైతుల జీవనోపాధిని బలహీనపరిచిన, భారత గౌరవాన్ని దెబ్బతీసిన ప్రధాని పదవిలో కొనసాగలేరు. భారత సార్వభౌమత్వానికి, ఆత్మగౌరవానికి జరిగిన నష్టానికి బాధ్యత వహించాలి. రాజీ పడిన ప్రధాని నరేంద్ర మోదీ వెంటనే రాజీనామా చేయాలి. ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన మధ్యంతర వాణిజ్య ఒప్పందం సమాన, న్యాయమైన చర్చల నుంచి రాలేదు. ఇది అమెరికా తరపున సుంకాల బెదిరింపులు, ఒత్తిడి వ్యూహాలు, బహిరంగ హెచ్చరికల తర్వాత వచ్చింది. ఇలాంటి ఒత్తిడికి తలొగ్గడం దౌత్యం కాదు. ఇది లొంగిపోవడమే అవుతుంది' అని సిద్ధరామయ్య రాసుకొచ్చారు.

**'తనను రక్షించుకోవడమే ప్రధానికి ముఖ్యం'**
భారత వస్తువులపై 18శాతం సుంకం కొనసాగిస్తుందని, కానీ భారత్ అమెరికా వస్తువులపై సుంకాలను సున్నాకు తగ్గించాలని ఉందని అన్నారు. దీని వల్ల అమెరికా రైతులకు లాభం, భారత రైతులకు నష్టం జరుగుతుందని ఆరోపించారు. 'భారత వ్యవసాయం భారీగా నష్టపోతుంది.
చౌకగా, భారీ రాయితీలతో వచ్చే అమెరికా వ్యవసాయ ఉత్పత్తులతో మన రైతులు పోటీపడాల్సి వస్తుంది. ఇది 72 కోట్ల మంది రైతులు, వ్యవసాయ కార్మికుల జీవనోపాధిని ప్రమాదంలో పడేస్తుంది. ఇది స్వేచ్ఛా వాణిజ్యం కాదు. ఆర్థిక బలవంతం. దేశాన్ని రక్షించడం కంటే, తనను తాను రక్షించుకోవడం ప్రధానికి ముఖ్యమైంది. అందుకే ఆయన భారత్‌ను బలహీన స్థితిలోకి నెట్టారు' అని సిద్ధరామయ్య విమర్శించారు




# నియంత్రణలో ద్రవ్యోల్బణం

● అనూహ్యంగా పెరిగిన దేశీయ ఉత్పత్తి వృద్ధి రేటు ● సానుకూలంగా ఉన్న ఏపీ ఆర్థిక వ్యవస్థ
● రాష్ట్ర ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పియూష్ కుమార్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జాతీయ ఆర్థిక సర్వే ప్రకారం, భారత ఆర్థిక వ్యవస్థ బలమైన పునరుద్ధరణ దశలోకి ప్రవేశించింది. గత సంవత్సరం (2024--25)లో 6.5 శాతం ఉన్న స్థూల దేశీయ ఉత్పత్తి వృద్ధి రేటు, ఈ సంవత్సరం 7.4 శాతానికి పెరిగింది. మధ్యకాలిక ఆర్థిక వృద్ధి సామర్థ్యం సుమారు 7 శాతంగా అంచనా వేయబడింది. ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉండి, ఏప్రిల్--డిసెంబర్ 2025 మధ్యకాలంలో రిటైల్ ద్రవ్యోల్బణం కేవలం 1.7 శాతంగా నమోదైంది, ఇది గత దశాబ్దంలో కనిష్ట స్థాయి. వ్యవసాయ రంగం 3.1 శాతం, పరిశ్రమ రంగం 7.0 శాతం, సేవల రంగం 9.3 శాతం వృద్ధి సాధించాయి.

జాతీయ ఆర్థిక సర్వే 2025--26, స్థూల దేశీయ ఉత్పత్తి స్థూల రాష్ట్ర ఉత్పత్తి --- కేంద్రం వర్సెస్ రాష్ట్రం పోలిక అంశాలపై రాష్ట్ర ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పియూష్ కుమార్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరిస్తూ....

పెట్టుబడులు, వినియోగ వ్యయం మరియు బ్యాంకింగ్ రంగ స్థిరత్వం వంటి అంశాలు వృద్ధికి దోహదపడ్డాయి. మొత్తం స్థిర మూలధన నిర్మాణం జీడీపీలో 30 శాతం, బ్యాంకింగ్ రంగంలో నికర ఎన్పీఏలు 2.2 శాతానికి తగ్గడంతో ఆర్థిక స్థిరత్వం బలపడింది. దేశ ఎగుమతులు యుఎస్ 825 బిలియన్లను దాటాయి. మౌలిక సదుపాయాల రంగంలో వేగవంతమైన పురోగతి కనిపిస్తూ, హై స్పీడ్ కారిడార్లు 2014లో 550 కిలోమీటర్ల నుండి 2026 నాటికి 5,364 కిలోమీటర్లకు పెరిగాయి. అలాగే భారత గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ ర్యాంక్ 2019లో 66వ స్థానంలో ఉండగా, 2025లో 38వ స్థానానికి మెరుగుపడింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జాతీయ స్థాయిలో స్థూల దేశీయ ఉత్పత్తి పరంగా 8వ స్థానంలో నిలిచింది. 2025--26లో రాష్ట్ర జీడీపీ ?17,62,357 కోట్లుగా అంచనా వేయబడింది, ఇది గత సంవత్సరం కంటే 10.75 శాతం వృద్ధి. రాష్ట్ర మొత్తం ఆదాయం ?1,18,245 కోట్లు కాగా, అందులో స్వంత పన్ను ఆదాయం ?1,05,331 కోట్లు. మొత్తం వ్యయం ?1,97,950 కోట్లు ఉండగా, ఇందులో ఆదాయ వ్యయం 90 శాతం, మూలధన వ్యయం 10 శాతం. రెవెన్యూ లోటు ?60,481 కోట్లు, ఫిస్కల్ లోటు ?85,269 కోట్లు. రాష్ట్రపు అప్పులు ఆదాయంలో 35 శాతం, రాష్ట్రపు స్వంత ఆదాయం లో 7.6 శాతం మాత్రమే ఉండడం గమనార్హం. ఇది ఒడిశా (13.3%) మరియు ఛత్తీస్‌గఢ్ (12%) కంటే తక్కువగా ఉండడం వల్ల రాష్ట్రం కేంద్ర నిధులపై అధికంగా ఆధారపడుతున్నదని సూచిస్తోంది.

ఎదార్థ ఆర్థిక దిశ సానుకూలంగా ఉంది. స్థిర ధరలపై వృద్ధి రేటు 9.88 శాతం, ఇది జాతీయ సగటు 7.4 శాతం కంటే ఎక్కువ. రంగాల వారీగా --- వ్యవసాయ ఉ అనుబంధ రంగం 10.14 శాతం, పరిశ్రమ రంగం 9.15 శాతం, సేవల రంగం 10.67 శాతం వృద్ధి సాధించాయి. స్థూల రాష్ట్ర ఉత్పత్తి స్థిర ధరలపై ?9,52,261 కోట్లు, ప్రస్తుత ధరలపై ?17,62,357 కోట్లు. ప్రతి వ్యక్తి ఆదాయం ?2,94,507, ఇది గత సంవత్సరం ?2,66,699తో పోలిస్తే 10.43 శాతం వృద్ధి.

వ్యవసాయ ఉత్పత్తిలో గణనీయమైన వృద్ధి నమోదైంది. బియ్యం ఉత్పత్తి 126.68 లక్ష మెట్రిక్ టన్నుల నుండి 146.09 లక్ష టన్నులకు (o15.3%), మొక్కజొన్న ఉత్పత్తి 21.76 నుండి 29.13 లక్ష టన్నులకు (o18.9%), చేపల ఉత్పత్తి 34.33 నుండి 38.59 లక్ష టన్నులకు (o12.4%) పెరిగింది. పరిశ్రమలలో నిర్మాణ రంగం 14.18 శాతం వృద్ధితో ప్రధాన పాత్ర పోషించింది. సేవల రంగంలో వాణిజ్యం, హోటళ్లు, రవాణా, కమ్యూనికేషన్, బ్యాంకింగ్ మరియు రియల్ ఎస్టేట్ విభాగాలు 10--13 శాతం వృద్ధిని సాధించాయి. జిల్లాల వారీగా విశాఖపట్నం జిల్లా రాష్ట్ర స్థూల జిల్లా ఉత్పత్తిలో 9.1 శాతం వాటాతో అగ్రస్థానంలో నిలిచింది.

రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖలు మరియు జిల్లాల పనితీరును కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల ఆధారంగా పర్యవేక్షిస్తోంది. వీటిలో ఆదాయ వృద్ధి, వ్యయ సామర్థ్యం, ప్రాజెక్టుల అమలు వేగం, ప్రజా సేవల నాణ్యత, పెట్టుబడుల ప్రవాహం వంటి ప్రధాన సూచికలు ఉన్నాయి. "స్వర్ణ ఆంధ్ర లక్ష్యం 2030" ప్రకారం, రాష్ట్రం ప్రతి సంవత్సరం 15 శాతం వృద్ధి రేటు, ?31.06 లక్షల కోట్ల , మరియు ప్రతి వ్యక్తికి ?5.15 లక్షల ఆదాయం సాధించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుత వృద్ధి ధోరణుల ప్రకారం, 2028--29 నాటికి ?27 లక్షల కోట్ల సాధ్యం అవుతుందని అంచనా. ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థ ద్వారా రాష్ట్ర పరిపాలనలో పారదర్శకత, బాధ్యతాయుతత, మరియు ఫలితాల ఆధారిత నిర్ణయాలు మరింత బలోపేతం అవుతున్నాయి.

కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా

## నిడమర్రు మోడల్ స్కూల్

మంత్రి నారా లోకేష్ చొరవతో ప్రపంచస్థాయి విద్యా ప్రమాణాలు



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ చొరవతో పల్లె విద్యకు కొత్త ఊపిరి పోస్తూ నిడమర్రు గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా, ప్రపంచస్థాయి ప్రమాణాలతో 'మోడల్ స్కూల్ (లీప్ స్కూల్)'గా తీర్చిదిద్దుతున్నారు. పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన ఈ అభివృద్ధి పనులు ప్రస్తుతం వేగంగా సాగుతుండగా, ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని విద్యాశాఖ అధికారులు కృషి చేస్తున్నారు. ప్రస్తుతం బేతపూడి, నీరుకొండ, కురగల్లు, నిడమర్రు, బాపూజీ నగర్, శిబిరం ప్రాంతాల నుంచి సుమారు 520 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్నారు. ఆధునిక సౌకర్యాలు : ఈ మోడల్ స్కూల్లో తరగతి గదులను అత్యాధునికంగా రూపొందిస్తున్నారు. గ్రీన్ బోర్డులు, చార్ట్ బోర్డులు, డిజిటల్ పాఠాల కోసం ఐఎఫ్‌పి ప్యానెల్స్, మోడరన్ టేబుల్స్, చైర్లు ఏర్పాటు చేస్తున్నారు. విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఫుట్‌బాల్ కోర్టు, దాని చుట్టూ 200 మీటర్ల రన్నింగ్ ట్రాక్, వాకింగ్ ట్రాక్, ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేస్తున్నారు.అలాగే హ్యాండ్బాల్, బాస్కెట్బాల్, బాల్ బ్యాడ్మింటన్, వాలీబాల్ వంటి క్రీడలకు అనువైన మల్టీ స్పోర్ట్స్ ఇండోర్ స్టేడియం, సుమారు 400 మంది విద్యార్థులు వీక్షించగల యాంఫీ థియేటర్, సైన్స్ మ్యూజియం నిర్మిస్తున్నారు.

భద్రత, సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి : పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా పాఠశాల పరిసరాలను అభివృద్ధి చేయడంతో పాటు, 500 మందికి సరిపడే డైనింగ్ హాల్, తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారు. భద్రత దృష్ట్యా పాఠశాల ప్రాంగణం చుట్టూ 40 సీసీ కెమెరాలు అమర్చనున్నారు.ఏ-బ్లాక్లో ఒకటి నుంచి ఎనిమిదో తరగతి విద్యార్థుల కోసం 28 గదులు, ప్రిన్సిపల్ రూమ్, స్టాఫ్ రూమ్ ఏర్పాటు చేశారు.బీ-బ్లాక్లో 9వ తరగతి నుంచి ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 12 తరగతి గదులు ఉండగా, మరుగుదొడ్ల సౌకర్యాన్ని కూడా కల్పించారు.ఒకటి, రెండో తరగతి చిన్నారులకు చదువుపై ఆసక్తి పెరిగేలా గోడలపై ఆకర్షణీయమైన బొమ్మలు వేయించారు.ఇంటర్నేషనల్ ప్రమాణాలతో ఫిజిక్స్, బయాలజీ ల్యాబ్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్ ల్యాబ్స్, అటల్ టింకరింగ్ ల్యాబ్, గ్రంథాలయం అందుబాటులోకి రానున్నాయి. డిజిటల్ పాఠాల కోసం ఐఎఫ్‌పి ప్యానెల్స్, మోడరన్ టేబుల్స్, చైర్లు ఏర్పాటు చేస్తున్నారు. విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఫుట్‌బాల్ కోర్టు, దాని చుట్టూ 200 మీటర్ల రన్నింగ్ ట్రాక్, వాకింగ్ ట్రాక్, ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేస్తున్నారు.అలాగే హ్యాండ్బాల్, బాస్కెట్బాల్, బాల్ బ్యాడ్మింటన్, వాలీబాల్ వంటి క్రీడలకుపులు, పండ్ల, కూరగాయల మొక్కలతో కిచెన్ గార్డెన్, ప్రత్యేక పార్కింగ్ స్థలం, చిన్నారుల కోసం ఏడు రకాల ఆట పరికరాలతో చిల్డ్రన్ పార్క్, అధ్యాపకులకు లిఫ్ట్ సౌకర్యం కల్పిస్తున్నారు.

పాఠశాల ప్రాంగణం వివరాలు

మొత్తం 5.02 ఎకరాల విస్తీర్ణంలో రూ.16 కోట్ల నిధులతో ఈ మోడల్ స్కూల్ను పైలెట్ ప్రాజెక్టుగా నిర్మిస్తున్నారు.ఏ-బ్లాక్లో ఒకటి నుంచి ఎనిమిదో తరగతి విద్యార్థుల కోసం 28 గదులు, ప్రిన్సిపల్ రూమ్, స్టాఫ్ రూమ్ ఏర్పాటు చేశారు.బీ-బ్లాక్లో 9వ తరగతి నుంచి ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 12 తరగతి గదులు ఉండగా, మరుగుదొడ్ల సౌకర్యాన్ని కూడా కల్పించారు.ఒకటి, రెండో తరగతి చిన్నారులకు చదువుపై ఆసక్తి పెరిగేలా గోడలపై ఆకర్షణీయమైన బొమ్మలు వేయించారు.పల్లె పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో చేపట్టిన నిడమర్రు మోడల్ స్కూల్ ప్రాజెక్టు, రాష్ట్రానికి ఆదర్శంగా నిలవనుంది.

## మైనారిటీ విద్యార్థులకు ఉచిత శిక్షణ

● నీట్, ఈఏపీ సెట్ పరీక్షలకు 45 రోజుల శిక్షణ
● మైనారిటీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
● రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : లిరాష్ట్రంలో నీట్, ఈఏపీ సెట్ పరీక్షలకు హాజరయ్యే మైనారిటీ విద్యార్థుల కోసం ఉచిత శిక్షణ ఇవ్వేందుకు కూటమి ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.సోమవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో ఉచిత శిక్షణకు సంబంధించిన వివరాలను మంత్రి ఫరూక్ వెల్లడించారు. మైనారిటీ సంక్షేమ శాఖ నేతృత్వంలో, సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సీఈడీఎం) ద్వారా మైనారిటీ విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నీట్, ఈఏపీ సెట్ ల పోటీ పరీక్షల్లో ఉన్నతమైన మార్కులను సాధించి, మంచిర్యాంకులతో వైద్య, ఇంజనీరింగ్, వ్యవసాయ, ఫార్మా తదితర అండర్ గ్రాడ్యుయేషన్ ( యూజీ కోర్సులు) కోర్సుల్లో అడ్మిషన్ పొందేందుకు వీలుగా మైనారిటీ విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. ఉచిత శిక్షణను ఆన్ లైన్, ఆఫ్ లైన్ విధానాలలో 45 రోజుల పాటు అందించడం జరుగుతుందన్నారు.నీట్, ఈఏపీ సెట్ ల శిక్షణలో నిష్ణాతులైన అధ్యాపకుల చేత బోధనా తరగతులు నిర్వహించడం జరుగుతుందని మంత్రి ఫరూక్ తెలిపారు.ఈ అవకాశాన్ని మైనారిటీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు సీఈడీఎం వెబ్ సైట్.

తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మినేని మోహన్ అకాల మృతి

టీడీపీ నేతల ఘన నివాళి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి విశాఖపట్టంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మినేని మోహన్ మృతి చెందడం పట్ల తెలుగుదేశం పార్టీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సోమవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ఏపీ బయోడైవర్సిటీ చైర్మన్ నీలాయపాలెం విజయ్కుమార్, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాం ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, నేతలు బందారు వంశీ కృష్ణ, తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తమ్మినేని మోహన్ అకాల మరణం పట్ల నేతలు సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీ ఒక చురుకైన యువ నాయకుడిని కోల్పోయిందని వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా నేతలు భరోసా ఇచ్చారు.

# నియోజకవర్గాలకు ర్యాంకులు

● ఏ ప్లస్ గ్రేడ్ లో 21న నియోజక వర్గాలు ● ఏ గ్రేడ్ లో 153.. బి గ్రేడ్లో ఒకటి ● 93 శాతం మార్కులతో విజయవాడ పశ్చిమం రాష్ట్రంలోనే నెంబర్ 1 ● ఏ ప్లస్ లోనే కుప్పం,పిఠాపురం, మంగళగిరి నియోజక వర్గాలు




ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి రాష్ట్రంలో 175 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా.. వివిధ అంశాలను ప్రాతిపదికన తీసుకుని నియోజకవర్గాలకు ర్యాంకులు కేటాయించారు. ప్రతి నియోజకవర్గానికి మార్కులతో పాటుగా.. ఏ+, ఏ,బి గ్రేడులుగా అసెంబ్లీ నియోజకవర్గాలను విభజించారు. శాసనసభ్యుల పనితీరు, ప్రభుత్వ పథకాల అమలు, ఫైల్ క్లియరెన్స్, గతంతో పోలిస్తే ప్రస్తుత పరిస్థితులు ఇలాంటి అంశాలను ప్రాతిపదికగా తీసుకుని నియోజకవర్గాలలో క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించారు. ప్రధాన ఇండికేటర్లను దృష్టిలో పెట్టుకొని ఈ ర్యాంకులు ప్రకటించారు. కూటమి ఎమ్మెల్యేలు 164 అసెంబ్లీ నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అనేక కేటగిరీల వారీగా పలు అంశాల పైన నియోజకవర్గాల్లో పని తీరు ఆధారంగా ఈ ర్యాంకులను ఖరారు చేశారు. ర్యాంకులను అధికారుల సమక్షంలో వెల్లడించడం ద్వారా రానున్న రోజుల్లో తీసుకురావాల్సిన మార్పులు...చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి సీఎం చంద్రబాబు స్పష్టత ఇచ్చారు. మొత్తం 175 ఎమ్మెల్యే నియోజకవర్గాల్లో ఏ ప్లస్ గ్రేడ్ లో 21న నియోజక వర్గాలు ఉన్నాయి. కాగా, ఏ గ్రేడ్ లో 153.. బి గ్రేడ్ లో ఒక నియోజక వర్గం ఉన్నట్లు వెల్లడించారు. కాగా, 90 శాతానికి పైగా మార్కులు సాధించి ఏ ప్లస్ గ్రేడ్ దక్కించుకున్న 13 నియోజకవర్గాలు ఉన్నట్లు వివరించారు. 93 శాతం మార్కులు సాధించి రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో ఎన్టీఆర్ జిల్లాలోని సుజనా చౌదరి ప్రాతినిధ్యం వహిస్తున్న విజయవాడ పశ్చిమ నియోజక వర్గం నిలిచింది. 92 మార్కులు సాధించి రెండో ర్యాంకు విశాఖ పట్టంలోని గాజువాక సాధించింది. కుప్పం, పిఠాపురం (పవన్ కళ్యాణ్ నియోజకవర్గం) రెండూ అత్యుత్తమ స్థానాల్లో నిలిచాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం 91.5 శాతం మార్కులతో ఏ ప్లస్ గ్రేడ్ సాధించింది. అభివృద్ధి పనులు, సాగునీటి ప్రాజెక్టుల వేగవంతమైన అమలు మరియు వినూత్న విద్యా కార్యక్రమాల కారణంగా ఈ నియోజకవర్గం టాప్ 10 లోపు స్థానాన్ని దక్కించుకుంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గం 90.8 శాతం మార్కులతో ఏ ప్లస్ గ్రేడ్ దక్కించుకుంది. గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ పనుల పర్యవేక్షణ మరియు పిఠాపురాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన ప్రత్యేక చర్యల (ఉదాహరణకు రూ.211 కోట్ల అభివృద్ధి పనులు) వల్ల ఈ ర్యాంక్ లభించింది. రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గం కూడా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. మంగళగిరి నియోజకవర్గం ఏ ప్లస్ గ్రేడ్ (90 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించిన విభాగం) లో నిలిచింది. లోకేశ్ తన నియోజకవర్గంలో వ్యక్తిగత శ్రద్ధతో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పర్యవేక్షణ మరియు ప్రజా సమస్యల పరిష్కారంలో చూపిస్తున్న చొరవ ఈ మెరుగైన ర్యాంకుకు కారణమయ్యాయి. ఇక.. 3వ స్థా ర్యాంకు కాకినాడ నగర నియోజక వర్గం కు దక్కింది. 4వ ర్యాంకు విజయవాడ తూర్పు నియోజక వర్గం కు వచ్చినట్లు ప్రకటించారు. ఇదే సమయంలో అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాల పైన అప్రమత్తం చేసారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో నూతన సంస్కరణలు తీసుకువస్తున్నారు. ప్రభుత్వ పాలనలో సాంకేతిక వినియోగానికి పెద్దపీట వేస్తున్న చంద్రబాబు.. అటే టెక్నాలజీ సాయంతో క్షేత్రస్థాయిలో ఏం జరుగుతోందనే దానిపై ఎప్పటికప్పుడు వివరాలు తెప్పించుకుంటున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతో పాటుగా సంక్షేమ పథకాల లబ్ధి ప్రజలకు ఏ మేరకు చేరుతోంది.. ప్రజలలో సంతృప్త స్థాయి ఎంతమేరకు ఉందనే దానిపై చంద్రబాబు ఎప్పటికప్పుడు వివరాలు తెప్పించుకుంటూ ఉంటారు. అలాగే ఎమ్మెల్యేల పనితీరుపైనా.. నియోజకవర్గంలో ప్రజలకు, కార్యకర్తలకు ఎంత మేరకు అందుబాటులో ఉంటున్నారనే దానిపైనా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంటుంది. పర్యవేక్షణ మాత్రమే కాదు.. వెనుకబడిన ఎమ్మెల్యేలకు సూచనలు, మందలింపులు కూడా ఉంటాయి. ఇటీవలే ఎమ్మెల్యేలతో ముఖాముఖి సమావేశాలు కూడా నిర్వహించారు చంద్రబాబు.. ఎమ్మెల్యేలుగా గెలుపొందిన వారిలో ఎక్కువమంది తొలిసారిగా శాసనసభ్యులైన వారే 'ఉంగా.. వారికి ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందిస్తూ వస్తున్నారు.

# అంబటి రాంబాబుకు బెయిల్

● అయినా జైల్లోనే మరికొన్నాళ్లు
● చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యల కేసులో బెయిలిచ్చిన స్పెషల్ మొబైల్ కోర్టు.. ● ఈ కేసులో రాజమండ్రి జైలులో రిమాండ్‌లో ఉన్న అంబటి.. ● కానీ పోలీసు విధులకు ఆటంకం కలిగించిన కేసులో 14 రోజు రిమాండ్



విజయవాడ: వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు బెయిల్ మంజూరు చేసింది కోర్టు.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో బెయిల్ మంజూరు అయ్యింది. అంబటికి ఈ బెయిల్ను గుంటూరు స్పెషల్ మొబైల్ కోర్టు మంజూరు చేసింది.. అయితే, ఇదే కేసులో రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్లో ఉన్నారు అంబటి రాంబాబు..

మరోవైపు.. పోలీసులు అంబటిని మరోసారి కస్టడీకి తీసుకోవాలని పిటిషన్ చేసినా, మొబైల్ కోర్టు ఈ పిటిషన్ను తిరస్కరించింది. దీంతో అంబటి బెయిల్పై విడుదలయ్యే అవకాశం వచ్చినా.. మరో కేసులో రిమాండ్ ఉండటంతో.. ఆయన జైలులోనే ఉండాల్సిన పరిస్థితి. ఇక, గతేడాది నవంబర్ 12న పట్టాభిపురం పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులో పోలీసులతో దురుసుగా ప్రవర్తించారని ఆరోపణలపై అంబటి రాంబాబుకి రిమాండ్ విధించారు. ఈ కేసు కూడా ప్రస్తుతం ఈ నెల 22 వరకు రిమాండ్ కొనసాగుతోంది. అంటే.. మెడికల్ కాలేజీని పీపీపీ విధానంలో నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన ఆందోళనకు సంబంధించిన కేసులో అంబటి రాంబాబుకు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ కేసులో వాదనలు విన్న అనంతరం స్పెషల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఈ నెల 22వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు పోలీసులు కస్టడీ పిటిషన్, అంబటి రాంబాబు బెయిల్ పిటిషన్లపైనా కోర్టులో విచారణ జరగనుంది అనంతరం రాజమహేంద్రవరం జైలుకు తరలించారు.

మరోవైపు.. అంబటి రాంబాబు పై 35 క్వాష్ పిటిషన్ల విచారణ ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు.. కీలక ప్రశ్నలు లేవనెత్తింది.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసు నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 35 కేసులు నమోదయ్యాయి. అయితే, అంబటి రాంబాబు వీటిని క్వాష్ చేయాలని హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులపై విచారణ జరుగుతుండగా, హైకోర్టు పోలీసులకు కీలక సూచనలు చేసింది. విచారణలో బీఎన్ఎస్ 35(3) ప్రొసీజర్ పాటించాలని, తుది నిర్ణయం వెలువడే వరకు తొందరపాటు చర్యలు తీసుకోకూడదని హైకోర్టు ఆదేశించింది. అయితే, ఒకే విషయంపై 35 ఎఫ్ ఐఆర్ లు నమోదు చేయడం ఏంటి? అని ప్రశ్నించింది హైకోర్టు.. అంబటి రాంబాబు తరఫున హాజరైన లాయర్ కోర్టుకు చెప్పిన వివరాల్లో, ఒకే అంశంపై 35 ఎఫ్ ఐఆర్ లు నమోదు చేయడం అన్యాయమని పేర్కొన్నారు. దీనిపై న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. కానీ, ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించిన వారిలో, వేర్వేరు ప్రాంతాల నుంచి ఫిర్యాదులు వచ్చాయని ఈ ఎఫ్ ఐఆర్ లు అందుకున్నట్లు కోర్టుకు తెలియజేశారు. దీంతో కోర్టు ఆ అంశాన్ని పరిశీలిస్తోంది.. ఈ కేసులపై తదుపరి విచారణను ఏపీ హైకోర్టు మార్చి 2వ తేదీకి వాయిదా వేసింది.

పెద్ద శేష వాహనంపై వైకుంఠ నారాయణుడి అలంకారంలో

## శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి కటాక్షం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిశ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు ఆదివారం రాత్రి 7 గంటలకు పెద్దశేష వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు పరమపద వైకుంఠ నారాయణుడి అలంకారంలో కటాక్షించారు.అశ్వాలు, వృషభాలు, గజాలు ముందు కదులుతుండగా మంగళ వాయిద్యాలు, భక్తుల కోలాటాలు, చెక్కభజనల నడుమ స్వామి అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. అడుగడుగునా భక్తులు కొబ్బరికాయలు, కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని సేవించుకున్నారు.శేషుడు స్వామివారికి మంచం, పరుపు, ఛత్రం మొదలైన సేవలు చేస్తున్నారు. శేషున్ని దర్శించే భక్తుల్ని కాపాడుతానని, మీరందరూ శేషుని వలె నాకు నిత్యసేవకులుగా ఉండి సత్ఫలితాలు పొందాలని ఈ వాహనసేవ ద్వారా స్వామివారు బోధిస్తున్నారు.వాహనసేవలో టీటీడీ జేఈవో శ్రీ వి.వీరబ్రహ్మం, ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, ఏఈవో శ్రీ గోపినాథ్, కంకణభట్టార్ శ్రీ బాలాజీ రంగాచార్యులు, సూపరింటెండెంట్ శ్రీ రమేష్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీ మునికుమార్, శ్రీ ధనశేఖర్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మేఘాలయ ఎన్‌హెచ్ఎం బృందం పర్యటన

ఎనీమియా ముక్త్ భారత్ అమలు తీరుపై పరిశీలన




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఎనీమియా ముక్త భారత్ కార్యక్రమం కింద రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అవలంబిస్తున్న విధానాలను మేఘాలయ జాతీయ ఆరోగ్య మిషన్ అధికారుల బృందం సమీక్షిస్తోంది. ఏ నీమియా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలుచేస్తున్న రాష్ట్రాల్లో ఏపీ ఒకటిగా ఉంది. మేఘాలయ ఎన్. హెచ్ ఎం. సీనియర్ అధికారులు డాక్టర్ నోవెనా మరక్, బాడోండర్ షిల్లా, ఇతరులు సోమవారం మంగళగిరిలో నియోజకవర్గంలోని ఉన్నత పాఠశాల, పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. మంగళవారం అంగన్వాడీ, పీ హెచ్ సి లను అధికారుల బృందం సందర్శించనుంది.ప్రోగ్రాం ఆఫీసర్లతో భేటీ మేఘాలయ అధికారుల బృందం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు పథకాల అమలు పర్యవేక్షణ అధికారుల (ఎన్ హెచ్ ఎం)తో ప్రత్యేకంగా సమావేశమై వారి నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఏ నీమియా కింద గర్భిణులు, బాలింతలు, బాలికలు, విద్యార్థుల్లో రక్త హీనత తగ్గించేందుకు అందిస్తున్న సిరప్, మాత్రల పంపిణీ, ఇతర చర్యల గురించి అధికారుల బృందం ఆసక్తిగా అడిగి తెలుసుకుంది.

# పీఎఫ్ డబ్బులు ఇక యూపీఐతోనే..

● యూపీఐ ద్వారా పీఎఫ్ డబ్బులు విత్డ్రా చేసుకునేందుకు కొత్త మొబైల్ యాప్ ● ఈ ఏడాది ఏప్రిల్ నాటికి ఈ సేవలను అందుబాటులోకి తేనున్న ఈపీఎఫ్ఓ ● కొత్త విధానంలో మూడు రోజుల్లోనే క్లెయిమ్ల పరిష్కారం, ఖాతాలోకి నగదు జమ ● ఒక్కో లావాదేవీకి గరిష్ఠంగా రూ.25,000 విత్డ్రా చేసుకునే అవకాశం ● ప్రస్తుతం 100 డమ్మీ ఖాతాలతో ట్రయల్ రన్స్ నిర్వహిస్తున్న కార్మిక శాఖ



హైదరాబాద్: ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) తన సేవలను మరింత వేగవంతం, సులభతరం చేసే దిశగా ఒక విప్లవాత్మక అడుగు వేస్తోంది. దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 8 కోట్ల మంది పీఎఫ్ ఖాతాదారులకు ప్రయోజనం చేకూర్చేలా సరికొత్త మొబైల్ అప్లికేషన్ను తీసుకురానుంది. ఈ ఏడాది ఏప్రిల్ నాటికి అందుబాటులోకి రానున్న ఈ యాప్ ద్వారా, సభ్యులు తమ పీఎఫ్ ఖాతాలోని అర్హతగల మొత్తాన్ని యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యూపీఐ) ద్వారా తక్షణమే విత్డ్రా చేసుకునే సౌకర్యం కలగనుంది."ఈపీఎఫ్ఓ 3.0" అప్గ్రేడ్ భాగంగా ఈ కొత్త డిజిటల్ వ్యవస్థను ప్రవేశపెడుతున్నారు. ప్రస్తుతం పీఎఫ్ డబ్బుల కోసం ఆన్లైన్ దరఖాస్తు చేసుకుంటే, ప్రక్రియ పూర్తి కావడానికి కొన్ని రోజులు పడుతోంది. కాగా, కొత్త ఆటో-సెటిల్మెంట్ విధానంలో ఎలాంటి మానవ ప్రమేయం లేకుండా మూడు రోజుల్లోనే క్లెయిమ్లు పరిష్కారమై, డబ్బు నేరుగా బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. ఇప్పటికే ఈపీఎఫ్ఓ, ఆటో-సెటిల్మెంట్ పరిమితిని రూ.1 లక్ష నుంచి రూ.5 లక్షలకు పెంచింది. ఏటా 5 కోట్లకు పైగా క్లెయిమ్లను పరిష్కరించే ఈపీఎఫ్ఓపై భారాన్ని తగ్గించి, బ్యాంకుల తరహాలో వేగవంతమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

కొత్త యాప్ ఫీచర్లు ఇవే..ఈ కొత్త యూపీఐ విత్డ్రా వ్యవస్థలో పలు కీలక ఫీచర్లు ఉండనున్నాయి. సభ్యులు తమ యూపీఐ పిన్ ఉపయోగించి, అర్హత ఉన్న నిధులను దాదాపు తక్షణమే తమ బ్యాంక్ ఖాతాకు బదిలీ చేసుకోవచ్చు. వివాహం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం వంటి అత్యవసరాలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రాథమికంగా ఒక్కో లావాదేవీకి గరిష్ఠంగా రూ.25,000 వరకు విత్డ్రా చేసుకునే పరిమితిని ప్రతిపాదించారు. యాప్లో విత్డ్రాకు అందుబాటులో ఉన్న "అర్హతగల బ్యాలెన్స్" స్పష్టంగా కనిపిస్తుంది. అయితే, పదవీ విరమణ భద్రత కోసం మొత్తం బ్యాలెన్స్లో కనీసం 25 శాతం లాక్ చేసి ఉంచుతారు ట్రయల్ రన్స్ నిర్వహిస్తోంది. ఏదైనా అందుబాటులోకి తీసుకురానున్నారు.



# పురపోరులో గెలుపెవరది?

**ముగిసిన పోల్ ప్రచారం**

**తాయిలాల పంపకంలో నేతలు బిజీ బిజీ**

**విజయం తమదేనంటూ పార్టీల ధీమా**

**పురపోరు ఫలితాలెలా ఉండబోతున్నాయన్న ఉత్కంఠ సర్వత్రా రేగుతోంది. రాజకీయ ఉద్దండపిండాలు సైతం ఈ మున్సిపల్ వార్‌లో పైచేయి సాధించేందుకు హోరాహోరి తలపడ్డారు. అధికార పార్టీ తరపున మంత్రులు , శాసనసభ్యుల తోపాటు నియోజకవర్గ ఇంఛార్జులు కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేయగా, సిఎం సైతం తమ పార్టీకి పట్టం కట్టాలంటూ ప్రచార పథంలో దిగి హోరెత్తించారు. ఇటు మాజీ సీఎం కేసీఆర్ మార్గదర్శనంలో పురఎన్నికల్లో పట్టు నిలుపుకునేందుకు హరీశ్‌రావు, కేటీఆర్ తో సహా పలువురు నేతలు శ్రమించారు. మరోవైపు బిజేపీ సైతం అభ్యర్ధుల గెలుపు కోసం క్షేత్రస్థాయిలో ఎంపీ లు, శాసనసభ్యులతో పార్టీ ఇన్ చార్జీలు, ఎమ్మెల్సీలను రంగంలోకి దించింది. పలు చోట్ల కీలకంగా పార్టీ మారే అవకాశం ఉన్నందున ఈ ఎన్నికలరె కమలనాధులు ప్రతిష్ఠగా తీసుకున్నారు. రాష్ట్ర బిజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు సైతం కనోత్సహాన్ని రగలించి కార్యకర్తలలో నిబద్ధతని పెంచేందుకు కృషి చేసారనే చెప్పాలి. దీంతో రాష్ట్రంలోని మెజార్టీ మున్సిపాల్టీలు తమకు దక్కుతాయన్న ధీమాలో ఆయా పార్టీలెన్నయన్నది నిస్సందేహం. మరింత లోతుగా వివరాలలోకి వెళితే....**

మున్సిపాలిటీలో ఇరు పార్టీల మధ్య నువ్వానేనా అనే రీతిలో ఈ పోరు సాగుతోంది. నాలుగైదు వార్డుల్లో బీజేపీ కూడా తన సత్తా చాటేందుకు యత్నిస్తోంది. కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం ఎమ్మెల్యే లు కష్టపడు తున్నారు. మహిళా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరై కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ప్రచార రథాలు, వాహనాలకు మైకులు పెట్టి అభ్యర్థుల ఫ్లెక్సీలు కట్టి హోరెత్తిస్తున్నారు.

**తయిలాలు :**
డబ్బుతోనే ఎన్నికలు ముడిపడిపోయాయి. జనాలు వచ్చేందుకు రూ.300 నుంచి 500 వరకు ఇచ్చి జెండాలను చేత పట్టిస్తూ ప్రచారం చేయిస్తున్నారు. గల్లీగలీ, వీధివీధి డప్పు వాయిద్యాలు, సౌండ్ రికార్డులతో మార్మోగుతున్నాయి. ప్రచారంలో ప్రధాన పార్టీలు డబ్బులకు వెనుకడగుకు వేయడంలేదు. సోషల్ మీడియాలో ప్రచారం జోరుగా సాగుతోంది. ఎక్కడ చూసిన మద్యం పంపిణీ జోరుగా సాగుతోంది. సాయంత్రం అయిందంటే ఆయా అభ్యర్థుల అనుచరులు, మద్దతుదారులు ఇళ్లకు మందును పంపిణీ చేస్తున్నారు. అంతేగాక మటన్, చికెన్‌లను కూడా ఆదివారం పంపిణీ చేయడం గమనార్హం. తిన్నోడికి తినంత.. తాగినోడికి తాగినంత అన్నట్లు ఉంది.జనిత్యం తమ చుట్టూ ఉండే వాళ్లకు రోజు లెక్క ఒక పక్క డబ్బులిస్తుంటే.. గంపగుత్తుగా ఆయా సంఘాలకు ఇస్తున్నారు. రూ.వేయి నుంచి రూ.రెండు వేల వరకు పంచడం షురూవైంది. చీరలు, ఆహార వస్తువుల కిట్లు పంపిణీ, మహిళా సంఘాలతో రహస్య సమావేశాలు కొనసాగుతున్నాయి. ఎన్నికలకు ముందు రోజు ఓటుకు ఇంత అని చెల్లించేందుకు అభ్యర్థులు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. సోమవారం సాయంత్రం 5 గంటలకు ఎన్నికల ప్రచారం సమాప్తం కానుంది. 11న పోలింగ్, 13న ఫలితాల వెల్లడి కానుంది

**కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా నిధులు :**
నల్గొండతో సహా పలు మున్సిపాలిటీలకు కార్పొరేషన్ హోదా లభించడం వల్ల పరిపాలనలో సమూల మార్పులు రానున్నాయి.మున్సిపాలిటీగా ఉన్నప్పుడు నిధుల కోసం రాష్ట్ర ప్రభుత్వంపైనే ఎక్కువగా ఆధారపడాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు కార్పొరేషన్ కావడం వల్ల కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా నిధులు



పొందే అవకాశం లభిస్తుంది. నల్గొండ నగరాన్ని హైదరాబాద్ స్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు ప్రాజెక్టులను ప్రకటించింది. రూ. 700 కోట్ల వ్యయంతో నల్గొండ చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. ధర్వేశిపురం వరకు 6 వరుసల రహదారి పనులు త్వరలోనే ప్రారంభంకానున్నాయి. ఏఎమ్ఆర్‌పీ కాలువల లైనింగ్ పనుల కోసం ప్రభుత్వం రూ. 450 కోట్ల కేటాయించింది. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును నిర్ణీత గడువులోగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నల్గొండ కార్పొరేషన్‌గా మారడంతో అభివృద్ధి పరుగులు పెడుతుందని స్థానికులు భావిస్తున్నారు. సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ, డబుల్ రోడ్ల నిర్మాణం, ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాధాన్యత కలిగిన బ్రహ్మంగారి గుట్ట, లతీఫ్ సాబ్ దర్గా గుట్టలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని కోరుతున్నారు. నల్గొండ కార్పొరేషన్‌ను కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో కాంగ్రెస్ దూసుకెళ్తుండగా దీటుగా పోటీ ఇవ్వాలనే భావనతో బీఆర్ఎస్, బీజేపీ చాపకింద నీరులా పని చేసుకుంటుపోతున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజల దృష్టి ఇప్పుడూ నీలగిరి నగరపాలక సంస్థపైనే ఉంది.

**మున్సిపల్లో గెలిచి మళ్లీ గాడిన పడేందుకు బీఆర్ఎస్ పార్టీ వ్యూహాలు**
ఆయా పట్టణ ప్రాంతాల్లో ఎన్నికల సన్నద్ధతను సమీక్షించి హరీష్, కేసీఆర్, కేటీఆర్ తమ నేతలకు దిశానిర్దేశం చేశారు.ఎన్నికల్లో గెలుపు ఆవశ్యకత గురించి వారికి పూర్తిస్థాయిలో వివరించారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు పంచాయతీ ఎన్నికలే నిదర్శనంగా బీఆర్ఎస్ అభివర్ణిస్తోంది. మున్సిపల్ ఎన్నికల్లో పరిస్థితి మరింత ఆశాజనకంగా ఉంటుందని సద్వినియోగం చేసుకుని పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని భావిస్తోంది. మున్సిపల్ ఎన్నికల వేళ చేరికలపై కూడా గులాబీ పార్టీ దృష్టి సారించింది. స్థానికంగా మంచి పేరు, రాజకీయంగా బలం ఉన్న నేతలను పార్టీలో చేర్చుకున్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్టీని వీడి బీజేపీలో చేరిన నేతలను బిఆర్ ఎస్ మళ్లీ సొంతగూటికి చేర్చుకుని బలం పెంచుకునేందుకు ప్రయత్నించింది. బీఆర్ఎస్ అభ్యర్థి ప్రతి ఒక్క వార్డులోనూ బరిలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లోనూ అధికార పార్టీ ఒక్క వార్డును కూడా ఏకగ్రీవం చేసుకోకుండా చూడాలని అధిష్టానం సూచ,నలతో బిఆర్ ఎస్ శ్రేణులు అందుతు తగిన ఫలితం చూపించారు. వీలున్న ప్రతిచోటా నామినేషన్ వేసి ఉప సంహరణ సమయంలోనూ ధీటుగా నిలబడటంతో ఏకగ్రీవాలను తగ్గించి పోటీ జరిగేలా చూసారనిపిస్తోంది.

**బుజ్జగింపులు బోలెడు**
పైగా అన్ని పార్టీలలో అభ్యర్థిత్వాల ఎంపిక విషయంలోనూ పూర్తి జాగ్రత్తగా ఉండాలని గెలుపే ప్రాతిపదికన ఖరారు చేయాలని చేసిన దిశానిర్దేశం కొంత ఫలితాన్ని ఇచ్చిందనే చెప్పాలి. . ఒకరి కంటే ఎక్కువ సంఖ్యలో ఆశావహులు



## ఆగిన ప్రచార రథాలు..

**మూగబోయిన మైకుల హోరు..**



స్వతంత్ర అభ్యర్థులతో పాటు పార్టీల అభ్యర్థులు తమ తమ గుర్తులతో కూడిన ఫ్లెక్సీలు, ప్రచార వాహనాలను సిద్ధం చేసుకున్నారు. ప్రధాన పార్టీల ప్రచార రథాలు మైకులతో ఊరువాడను చుట్టేసారు. కనీసం రెండు మూడు సార్లు అయినా ప్రతి వార్డును చుట్టేయాలని అభ్యర్థులు తమ ప్రచార వాహన దారులకు నిర్దేశించడంతో పాటు వీలున్నంత వరకు తమ అనుచర గణంతో కలిసి ఉదయం నుంచి రాత్రి వరకు విరామం లేకుండా ప్రచారం సాగించారు. తాజాగా ప్రచారం ముగియటంతో సోమవారం సాయంత్రానికి ప్రచార రథాలు పక్కకు చేరాయి. ఎన్నికల సంఘం ఆదేశాలతొ ఇన్నాళ్లూ ప్రచార హోరులో తమ గొంతు సవరించుకున్న మైకుల పీకలకు పీటముడి పడటంతో మూగబోయి మూలపడ్డాయనే చెప్పాలి.

ఉన్నచోట అవకాశం రాని వారిని బుజ్జగించి, రెబెల్స్కు ఆస్కారం లేకుండా చూసేందుకు ప్రణాళికలు వేసుకోవటం స్థనిక నేతలతో సర్ధబాటు కాకుంటే, జిల్లా నేతలు అపై అవసరమైతే రాష్ట్ర నేతలు రంగంలోకి దిగి రెబల్స్‌ని చాలా వరకు నిలువరించగలిగారు. అయితే రెబల్స్‌లో పూర్తి స్థాయి సంతృప్తి చాలా చోట్ల జరగనేలేదన్నది వాస్తవం. తమ పార్టీ నేతలతో ఉదయం కలుస్తునే రాత్రి వేళల్లో తమ కేడర్, పత్యర్ధులతో ఎలా కలసిపోవాలన్ని విషయం నిర్ధేశాలు చేసినట్టు కథనాలు చాలా చోట్ల వినిపించడం గమనార్హం. దీంతో రెబల్స్‌ని బుజ్జగించినా వారి చేతిలో ఉన్నోట్లు ఎవరికి పడబోతున్నాయో, తమ తల రాతలను ఎలా మార్చబోతున్నాయన్న ఆందోళన అన్ని పార్టీల అభ్యర్థులలో కనిపిస్తోంది.

**చివరిగా**
ముక్కోణపు పోటీ నెలకొన్న ఈ పురపోరులో ఓటరు నాడి ఎటువైపు ఉందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. కొన్ని వార్డుల్లో ఇండిపెండెంట్ లు ప్రభావం చూపే అవకాశాలు కూడా లేకపోలేదు .పార్టీల బలాబలాలు ఒకవైపు, అభ్యర్థుల వ్యక్తిగత పలుకుబడి మరోవైపు ప్రభావం చూపుతున్నాయి. ఎవరికి వారు తామే గెలుస్తామన్న ధీమా వ్యక్తం చేస్తున్నప్పటికీ, ఓటరు మాత్రం మౌనంగా అభ్యర్థుల గుణగణాలను బేరీజు వేసుకుంటున్నారు. ఐదు రోజుల ఈ ఆఖరి పోరాటంలో ఎవరు ఓటర్లను మెప్పి స్తారో, ఎవరు పురపీఠాన్ని అధిరోహిస్తారో వేచి చూడాలి.

**సత్యగోపాల్, హైదరాబాద్**

## పురపోరులో అతివలే అధికం

**- పోటీలో 6,508 మంది మహిళలు, 6,436 పురుషులు**



తెలంగాణలో 11వ తేదీన జరగనున్న ఏడు నగర పాలక సంస్థలు, 116 పురపాలక సంఘాల ఎన్నికల్లో మొత్తం 12,944(ఏకగ్రీవాలతో కలిపి) మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. పురపాలక ఎన్నికల్లో పురుష అభ్యర్థుల కంటే మహిళలే అధికంగా ఉన్నారు. మొత్తం పోటీదారుల్లో 6,508 మంది (50.27శాతం) మహిళా అభ్యర్థులు ఉన్నారు. పురుష అభ్యర్థులు 6,436 (49.73 శాతం) మంది. నగరపాలికల్లో అత్యధికంగా కరీంనగర్‌లో 66 డివిజన్లకు 398 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు.పురపాలికల్లో ఆదిలాబాద్‌లో అత్యధికంగా 49 వార్డులకు 314 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అత్యల్పంగా కొడంగల్ మున్సిపాలిటీలో 12 వార్డులకు 34 మంది మాత్రమే ఎన్నికల బరిలో నిలిచారు. నగరపాలికల పరంగా పరిశీలిస్తే మహబూబ్‌నగర్‌లో అత్యధికంగా 127 మంది ఇండిపెండెంట్ అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. పురపాలికల్లో ఆదిలాబాద్‌లో 93 మంది పోటీలో నిలిచారు. ఈ మేరకు అభ్యర్థుల జాబితాను బుధవారం తెలంగాణ ఎన్నికల సంఘం విడుదల చేసింది.

**పార్టీల వారీగా పోటీ చేసే స్థానాలు :** రాష్ట్రవ్యాప్తంగా ఏ పార్టీ ఎన్ని స్థానాల్లో పోటీ చేస్తోందనే వివరాలను కాంగ్రెస్ పార్టీ విడుదల చేసింది. 2,948 (98.3 శాతం) స్థానాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ పోటీచేస్తోంది. భారత రాష్ట్రసమితి 2,878 స్థానాల్లో (96 శాతం), బీజేపీ 2,634 (87.3 శాతం), ఇండిపెండెంట్ అభ్యర్థులు 2,786 (94 శాతం), జనసేన పార్టీ 332 స్థానాల్లో (11.1 శాతం), మజ్లిస్ 282 (9.4శాతం), ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ 288 (11.1శాతం), బీఎస్పీ 213 (7.1శాతం), సీపీఐ 168 (5.6 శాతం), సీపీఎం 108 ( 4.2శాతం), ఆప్ 38 (1.2 శాతం), ఐయూఎంఎల్ 9 (0.3శాతం) స్థానాలకు పోటీ చేస్తున్నాయి.

కార్పొరేషన్లు, పురపాలికలవారీగా : ఏడు కార్పొరేషన్ల పరిధిలో 414 డివిజన్లు ఉన్నాయి. వీటి పరిధిలో 2,225 మంది ఎన్నికల బరిలో ఉన్నారు. పురపాలికల వారీగా చూస్తే 116లో 10,719 మంది పోటీ చేస్తున్నారు.

| విద్యార్హత | సంఖ్య |
|---|---|
| పోస్టు గ్రాడ్యుయేట్లు | 775 |
| గ్రాడ్యుయేట్లు | 2,903 |
| అండర్ గ్రాడ్యుయేట్లు | 7,917 |
| నిరక్షరాస్యులు | 1,291 |

అభ్యర్థుల విద్యార్హతలు : నగర, పురపాలక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే వారిలో కొంతమంది నిరక్షరాస్యులున్నారు.

14 చోట్ల ఏకగ్రీవం : నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీల ఎన్నికల్లో 14 మంది ఏకగ్రీవమైనట్లుగా ఎస్ఈసీ( రాష్ట్ర ఎన్నికల సంఘం) ప్రకటించింది. ఇందులో ఇద్దరు నగరపాలికల పరిధిలోని వారు కాగా 12 మంది పురపాలికల్లోని అభ్యర్థులు. మొత్తం 14లో 12 మంది అధికార కాంగ్రెస్ అభ్యర్థులు కాగా ఇద్దరు బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారని ఎస్ఈసీ పేర్కొంది.

**కార్పొరేషన్‌లలో :** హస్తం పార్టీకి రెండు డివిజన్లు ఏకగ్రీవమయ్యాయి. మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌లోని 58వ డివిజన్‌లో రమాదేవి, రామగుండం కార్పొరేషన్‌లోని ఒకటో డివిజన్‌లో మాడిపల్లి విజయలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**పురపాలికల్లో :** పలుచోట్ల పురపాలికల్లో అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ వివరాలను రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ తరఫున చౌటుప్పల్‌లో చింత ఉమామహేశ్వరి అనే అభ్యర్థి (17వవార్డు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హాలియాలో పిల్లి చంద్రకళ(10), ఎదులాపురంలో తమ్మినేని మంగతాయి(15), హుజూర్‌నగర్‌లో నాగలక్ష్మి(3), కోదాడలో దేవరపల్లి మల్లేశ్వరి (11), వై.కుసుమకుమారి(31), కట్టెబోయిన జ్యోతి(21), మెదక్‌లో గొడల మానస (32), వికారాబాద్‌లో అనంతరెడ్డి(1), యాదగిరిగుట్టలో గుండిపల్లి వాణి (10)లు ఎన్నిక ఏకగ్రీవమైంది. బీఆర్ఎస్ తరఫున అలంపూర్‌లో విక్రం(10), వికారాబాద్‌లో విజయలక్ష్మి (15వ వార్డు) ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ఎస్ఈసీ వెల్లడించింది.

## ఎన్నికల్లో వేసే ఓటు 5 రకాలు



రాష్ట్రంలో ఇటీవల పంచాయతీ ఎన్నికలు జరగగా, మరికొన్ని గంటల్లో పురపాలక ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. అయితే ఎలక్షన్స్ ఏవైనా ఓటు మాత్రం ఒక్కటే. కానీ మీరు ఓటు వినియోగించుకొనే పద్ధతులను అనుసరించి అవి ఐదు రకాలు ఉంటాయి. అవి ఏంటంటే?ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ముందుగానే వేసే ఓటును పోస్టల్ బ్యాలెట్‌గా పిలుస్తారు.పోలింగ్ రోజు వేసే ఓటును సాధారణ ఓటు అంటారు.నగరానికి దూరంగా ఉండి, పోలింగ్ రోజున రాలేకపోయిన సైనికులు తదితరులు వేసే ఓటును సర్వీస్ ఓటు అంటారు.ప్రత్యక్షంగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటేయలేని సిబ్బంది స్పెషల్ పర్మిషన్ తీసుకుని, తమకు బదులుగా వేరొకరితో ఓటు వేయించడాన్ని ప్రాక్సీ ఓటు అంటారు.ఓటరును పోలింగ్ ఏజెంట్ సవాల్ చేసిన సమయంలో ఓటరు ఓటు వేయడానికి ముందు నిర్ధారించి వేసే దాన్ని ఛాలెంజ్ ఓటు అంటారు.మీరు పోలింగ్ కేంద్రానికి చేరుకునే సమయానికి వేరొకరు మీ ఓటును అప్పటికే వేసి ఉంటే, మీరు మళ్లీ వేసే ఓటును టెండర్ ఓటు అంటారు. దీనిని బ్యాలెట్ పెట్టెలో వేయకుండా, ఎన్నికల అధికారి వద్ద ఒక ప్రత్యేక కవరులో ఉంచుతారు. ఈ ఓటును ఓట్ల లెక్కింపు రోజున పరిగణనలోకి తీసుకుంటారు.పురపాలికల్లో రూ.లక్ష, నగరపాలికల్లో రూ.1.5 లక్షలు : నగర మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రచారం కోసం అభ్యర్థులు చేసే ఖర్చులకు ఎన్నికల సంఘం ఓ రేటును నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాల పాలనాధికారులు మున్సిపల్, పట్టణ పాలక కమిషనర్లకు వివరాలు పంపించారు. వీటిని అభ్యర్థులకు సరఫరా చేసి ధరల పట్టిక ప్రకారంగానే ఎన్నికల ఖర్చు వివరాలు సమర్పించాల్సి ఉంటుంది. ప్రచారంలో ఉపయోగించే 63 అంశాలతో ప్రతిదానికో ధరను నిర్ణయించారు. వాటి సైజు, విస్తీర్ణం ప్రకారంగా రేట్లను నిర్ణయించారు. ఒక్కో అభ్యర్థి పురపాలికల్లో రూ.లక్ష, నగరపాలికల్లో రూ.1.5 లక్షల్లోపు ఖర్చు చేయాల్సి ఉంటుంది.చికెన్ బిర్యానీ రూ.100, మటన్ బిర్యానీ రూ.120 : వస్త్ర బ్యానర్లు 100 నుంచి 10,000 విస్తీర్ణం వరకు రూ.6 వేల నుంచి రూ.4 లక్షల వరకు ఉంటుంది. సైకిల్ రిక్షా నుంచి ఇన్నోవా వరకు రూ.400 నుంచి రూ.3,500, హోటల్ గదుల అద్దె రూ.1500 నుంచి రూ.2 వేలు, హోర్డింగ్లు రూ.7 వేల నుంచి రూ.10 వేలు, వాహన డ్రైవర్ (రోజుకు) బొలెరోకు రూ.3 వేలు, కార్యకర్తకు రూ.500, వీఐపీ కుర్చీకి రూ.1000, సోఫాకు రూ.1500, ప్లాస్టిక్ కుర్చీకి రూ.20, టేబుల్కు రూ.500. జెండాకు రూ.30, ప్రచార తోరణం 100 ఎస్.ఎఫ్.టి రూ.10 వేలు, శాఖాహార భోజనం రూ.80, మాంసాహారం రూ.150, చికెన్ బిర్యానీ రూ.100, మటన్ బిర్యానీ రూ.120, లెమన్ రైస్ 80, వైట్ టెంట్ రూ.3 వేలు, షామియానా రూ.1500, వేడుక మందిరం అద్దె రూ.20 వేలు, ద్విచక్ర వాహనం పెట్రోల్ ఛార్జీలు రూ.200, టీ–షర్టు రూ.100, జెండా రూ.30, టోపీ రూ.40, వాటర్ బాటిల్ రూ.20, వాటర్ ప్యాకెట్ రూ.1, వాటర్ క్యాన్ 20 లీటర్లు రూ.10, పార్టీ గుర్తుతో మాస్కులు రూ.8, వేదికపైన పూలతో అలంకరణ రూ.2 వేలు, లౌడ్ స్పీకర్లు రూ.2500 నుంచి రూ.3500, మల్టీకలర్ పోస్టర్లు 1,000 నుంచి 10 వేల వరకు రూ.5 వేల నుంచి రూ. 3.6 లక్షలు, వీడియో, కెమెరా ఛార్జీలు రూ.3 వేలు, డప్పులు ఒక్కొక్కరికీ రూ.700, కళా బృందాలు ఒక్కొక్కరికి రూ.1000, టీ రూ.10, టపాకాయాలు 1 కిలోకు రూ.800, గజమాల రూ.1000, పవర్ జనరేటర్ రూ.5 వేల నుంచి రూ.7 వేలు.45 రోజుల్లో సమర్పించాలి : జిల్లా పాలనాధికారులు పేర్కొన్న ధరల ప్రకారం అభ్యర్థులు ఖర్చుల వివరాలను ఎన్నికల సంఘానికి సమర్పించాల్సి ఉంటుంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రత్యేక బృందాలు వాడవాడలా తిరుగుతూ ప్రచారాలను వీడియోల్లో చిత్రీకరించి ఖర్చులను అభ్యర్థుల ఎన్నికల ఖర్చు జాబితాలో చేర్చనున్నారు. అభ్యర్థులు లెక్కలు తక్కువగా చూపింపినా, ఎన్నికల అధికారులు తీయించిన వీడియోల ప్రకారం వ్యయం నిర్ధారించనున్నారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థులు గెలిచినా, ఓడినా ఎన్నికల ఫలితాలు వెలువడినప్పటి నుంచి 45 రోజుల్లో పూర్తిస్థాయిలో ఖర్చు వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. లేదంటే గెలుపొందిన అభ్యర్థి ఎన్నికను రద్దు చేస్తారు. ఓడిన అభ్యర్థులు రానున్న మూడేళ్ల పాటు ఎలాంటి ఎన్నికల్లోనైనా పోటీకి అనర్హులుగా ఎన్నికల సంఘం ప్రకటిస్తుంది.

## టీ20 వరల్డ్ కప్‌లో యూఎస్ఏకు ట్రంప్ మద్దతు!



అనునిత్యం వివాదాస్పద నిర్ణయాలతో వార్తల్లో నిలిచే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, తాజాగా క్రికెట్ ప్రపంచంలోకి కూడా ఎంటరయ్యాడు. భారత్, శ్రీలంక వేదికగా జరుగుతున్న టీ20 ప్రపంచకప్‌లో పాల్గొంటున్న తమ జట్టుకు (యూఎస్ఏ) ట్రంప్ మద్దతు ప్రకటించాడు. సోషల్ ట్రూత్‌లో ఓ ప్రత్యేక సందేశం పోస్ట్ చేస్తూ.. టీమ్ యూఎస్ఏ చాలా బలమైంది. అమెరికా మొత్తం మీ వెనుకే ఉంది అని పేర్కొన్నాడు. ట్రంప్ ఇచ్చిన మద్దతు యూఎస్ఏ జట్టులో కొత్త ఉత్సాహం నింపింది. రేపు (ఫిబ్రవరి 10) పాకిస్తాన్‌తో జరుగబోయే కీలక మ్యాచ్‌కు ముందు ట్రంప్ సందేశం యూఎస్ఏ ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. ట్రంప్ మద్దతు అమెరికాలో క్రికెట్ ఎదుగుదలకు కొత్త ఊపునిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. వాస్తవానికి ట్రంప్‌కు క్రికెట్‌పై పెద్దగా అవగాహన లేదు. గోల్ఫ్, అమెరికన్ ఫుట్‌బాల్ వంటి క్రీడలపై అతనికి ప్రత్యేక ఆసక్తి ఉంది. అయితే ట్రంప్‌కు 2020లో అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ స్టేడియం (ప్రస్తుతం నరేంద్ర మోడి స్టేడియం) ప్రారంభోత్సవంలో పాల్గొన్న అనుభవం ఉంది. భారత్‌తో వాణిజ్యపరమైన సంబంధాలు ఇప్పుడిప్పుడే బలపడుతున్న వేల, ట్రంప్ ప్రకటన భారతీయుల్లోనూ ఆసక్తి కలిగిస్తుంది. ట్రంప్ మద్దతు ఉంటే క్రికెట్ కూడా విశ్వక్రీడగా మారిపోయే అవకాశం ఉంది. అమెరికాలో క్రికెట్ అభివృద్ధి 2023లో ప్రారంభమైన మేజర్ లీగ్ క్రికెట్‌తో మొదలైంది. ఆ టోర్నీలో భారత్ తప్ప, ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్టార్ క్రికెటర్లందరూ పాల్గొంటారు. 2024 టీ20 ప్రపంచకప్‌కు సహ–ఆతిథ్యం ఇవ్వడంతో అమెరికా ప్రజలకు క్రికెట్ మరింత చేరువైంది. యూఎస్ఏలో ఇప్పటికే 150 మిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేశారు. ఇదిలా ఉంటే, యూఎస్ఏ జట్టు గత ఎడిషన్ టీ20 ప్రపంచకప్‌లో పాకిస్తాన్‌ను చిత్తు చేసి పెను సంచలనం సృష్టించింది. ప్రస్తుత ఎడిషన్‌లోనూ ఆ జట్టు మరో సంచలనం సాధించే అవకాశం ఉంది. టోర్నీ ఓపెనర్‌లో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో యూఎస్ఏ ఆటగాళు అద్భుతమైన పోరాటపటిమ కనబర్చారు. ఈ మ్యాచ్‌లో వారి పోరాటానికి క్రికెట్ అభిమానులంతా ముగ్ధులయ్యారు. టీమిండియా ఆ మ్యాచ్‌ను మాత్రమే గెలిచింది కానీ, యూఎస్ఏ జట్టు మాత్రం క్రికెట్ ప్రపంచాన్నంతా గెలిచింది.

#### భారత క్రికెట్ చరిత్రలోనే తొలిసారి..

## ఒక్క రన్‌తో ట్రిపుల్ సెంచరీ మిస్!



ప్రతిష్టాత్మక రంజీ క్రికెట్‌లో బెంగాల్ బ్యాటర్ సుదీప్ కుమార్ ఘరామి(596 బంతుల్లో 31 ఫోర్లు, 6 సిక్స్‌లతో 299) తృటిలో ట్రిపుల్ సెంచరీ చేజార్చుకున్నాడు. ఆంధ్రప్రదేశ్‌తో జరుగుతున్న క్వార్టర్ ఫైనల్లో ఈ బెంగాల్ బ్యాటర్ ఒక్క పరుగుతో ట్రిపుల్ సెంచరీ ఘనతకు దూరమయ్యాడు. ఆంధ్ర పార్ట్ టైమ్ బౌలర్ షేక్ రషీద్ బౌలింగ్‌లో సుదీప్ కుమార్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. నిరాశగా పెవిలియన్ బాట పట్టిన సుదీప్ కుమార్‌ను ఆంధ్ర ఆటగాళ్లు ఓదార్చారు. ప్రేక్షకులతో పాటు ఇరు జట్ల సపోర్ట్ స్టాఫ్ సుదీప్ కుమార్‌కు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. భారత క్రికెట్ చరిత్రలోనే ఓ బ్యాటర్ ఒక్క పరుగుతో ట్రిపుల్ సెంచరీ చేజార్చుకోవడం ఇదే తొలిసారి. ఈ దురదృష్టకర ఘనతను సుదీప్ కుమార్ అందుకున్నాడు. ఓవరాల్‌గా మూడో బ్యాటర్‌గా నిలిచాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో న్యూజిలాండ్‌కు చెందిన మార్టిన్ క్రోవ్.. 1991లో శ్రీలంకతో టెస్ట్ మ్యాచ్‌లో 299 పరుగుల వద్ద ఔటయ్యాడు. గ్లామోర్గాన్‌కు చెందిన మైకేల్ పావెల్ కూడా 2006లో గ్లౌసెస్టర్‌షైర్‌పై 299 పరుగుల వద్ద వెనుదిరిగాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆంధ్ర జట్టు 295 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ రికీ భుయ్(174 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 83) హాఫ్ సెంచరీతో రాణించగా.. శ్రీఖర్ భరత్(47), షేక్ రషీద్(46) హాఫ్ సెంచరీలు చేజార్చుకున్నారు. బెంగాల్ బౌలర్లలో ముఖేష్ కుమార్(5/66) ఐదు వికెట్లతో సత్తా చాటగా.. ఆకాష్ దీప్(4/79) నాలుగు వికెట్లు పడగొట్టాడు. మహమ్మద్ షమీ(1/38) ఒక వికెట్ దక్కింది. అనంతరం బెంగాల్ 199.1 ఓవర్లలో 629 పరుగులకు ఆలౌటైంది. సుదీప్ కుమార్‌తో పాటు హబీబ్ గాంధీ(229 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 95), సుమంత గుప్తా(167 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 95), మహమ్మద్ షమీ(33 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 53) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఆంధ్ర బౌలర్లలో నితీష్ కుమార్ రెడ్డి, త్రిపురణ విజయ్ చెరో వికెట్ తీయగా.. శశికాంత్(2/59), సౌరభ్ కుమార్(2/124) రెండేసి వికెట్లు పడగొట్టారు. షేక్ రషీద్(4/63) నాలుగు వికెట్లు తీసాడు.

## డేవిస్ కప్‌లో నెదర్లాండ్స్‌పై భారత్ సంచలన విజయం!




బెంగళూరు: దేశం కోసం ఆడే సమయంలో భారత టెన్నిస్ ఆటగాళ్ల ర్యాంక్‌లను పట్టించుకోవద్దని మరోసారి నిరూపితమైంది. దక్షిణేశ్వర్ సురేశ్... ప్రపంచ సింగిల్స్‌లో 465వ ర్యాంక్... భారత్‌లో నాలుగో ర్యాంక్... ప్రపంచ డబుల్స్‌లో 457వ ర్యాంక్... అయినా సొంతగడ్డపై ఈ ఆజానుబాహుడు అద్భుత ఆటతీరు ప్రదర్శించాడు. నెదర్లాండ్స్ లాంటి పటిష్ట జట్టుతో జరిగిన వరల్డ్ గ్రూప్ తొలి రౌండ్‌లో అన్నీతానై ఈ తమిళనాడు ప్లేయర్ భారత్‌కు 32తో సంచలన విజయాన్ని కట్టబెట్టాడు. ఫలితంగా డేవిస్‌కప్ పురుషుల ప్రపంచ టీమ్ టెన్నిస్ టోర్నమెంట్‌లో టీమిండియా వరల్డ్ గ్రూప్ క్వాలిఫయర్స్ రెండో రౌండ్‌కు అర్హత సాధించింది. 2004లో జపాన్ జట్టుపై లియాండర్ పేస్ తర్వాత భారత్ నుంచి ఒక ప్లేయర్ రెండు సింగిల్స్‌లో, ఒక డబుల్స్‌లో ఆడి గెలవడం ఇదే ప్రథమం. 6 అడుగుల 5 అంగుళాల ఎత్తు, 78 కేజీల బరువున్న దక్షిణేశ్వర్ ఆదివారం ముందుగా డబుల్స్ మ్యాచ్‌లో భారత డబుల్స్ నంబర్‌వన్, ప్రపంచ 20వ ర్యాంకర్ యూకీ బాంబ్రీతో జతకట్టి బరిలోకి దిగాడు. 3 గంటలపాటు హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో దక్షిణేశ్వర్‌యూకీ ద్వయం 76 (7/0), 36, 76 (7/1)తో సాండెర్ అరెండ్స్‌డేవిడ్ పెల్ జోడీని ఓడించింది. దాంతో భారత్ 21తో ఆధిక్యంలోకి వెళ్లింది. అనంతరం రివర్స్ సింగిల్స్ తొలి మ్యాచ్‌లో భారత నంబర్‌వన్ సుమిత్ నగాల్ 75, 16, 46తో ప్రపంచ 73వ ర్యాంకర్ జెస్పెర్ డి జాంగ్ చేతిలో ఓడిపోయాడు. దాంతో స్కోరు 22తో సమమైంది. నిర్ణాయక ఐదో మ్యాచ్‌గా జరిగిన రివర్స్ సింగిల్స్ రెండో మ్యాచ్‌లో దక్షిణేశ్వర్ బరిలోకి దిగాడు. సాధికారిక ఆటతీరును ప్రదర్శించి 99 నిమిషాల్లో 64, 76 (7/4)తో ప్రపంచ 160వ ర్యాంకర్ గయ్ డెన్ ఉడెన్‌ను ఓడించి భారత్‌కు 32తో చిరస్మరణీయ విజయాన్ని అందించాడు.

## సౌత్ ఏషియా సెపక్ టక్రా చాంపియన్‌షిప్

#### భారత్‌కు ఐదు గోల్డ్ మెడల్స్ : పెరిక సురేష్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కొలంబోలో జరిగిన సౌత్ ఏషియా సెపక్ టక్రా చాంపియన్‌షిప్‌లో భారత మహిళలు, పురుషుల జట్లు చరిత్ర సృష్టించాయి. ఐదు బంగారు పతకాలు సాధించి అద్భుత విజయాలను నమోదు చేశాయి. సెపక్ టక్రా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రటరీ పెరిక సురేష్ వివరాలను వెల్లడించారు. సెపక్ టక్రా మేనేజ్‌మెంట్ కమిటీ నాయకత్వంలో ఈ లెగ్ వాలీబాల్ వేగంగా ప్రాచూర్యం పొందుతోందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ 'ఖేలో ఇండియా ఖేలో' ఉద్యమ స్ఫూర్తిని సాకారం చేస్తూ భారత ఆటగాళ్లు చారిత్రక విజయం సాధించారని పేర్కొన్నారు. ఈస్పోర్ట్ ఇండియాలో మరింత జనాదరణ పొంది, రికార్డుల సృష్టిస్తుందని, యువతలో క్రీడాభిమానం, స్పోర్ట్స్‌మాన్‌షిప్ భావనను వ్యాప్తి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల టోక్యోలో జరిగిన 2026 ఏషియన్ గేమ్స్ టెస్ట్ ఈవెంట్‌లోనూ భారత పురుషుల సెపక్ టక్రా జట్టు గోల్డ్ మెడల్ సాధించి దేశానికి గౌరవం తెచ్చింది. ఈ అనూహ్య విజయంపై సౌత్ ఏషియా సెపక్ టక్రా ఆర్గనైజేషన్ అధ్యక్షుడు ఎస్.ఆర్. ప్రేమ్ రాజ్, సెపక్ టక్రా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు శ్రీనివాసులు, ఉమ్మడి కార్యదర్శి పెరిక సురేష్, జనరల్ సెక్రటరీ నరేష్ కుమార్ లు ఆటగాళ్లు, కోచ్‌లు, మేనేజ్‌మెంట్, ఫెడరేషన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ చారిత్రక విజయం సెపక్ టక్రా క్రీడకు బలమైన గుర్తింపు తెచ్చిపెడుతుందని, యువ ఆటగాళ్లకు ప్రేరణగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

#### టీ20 వరల్డ్ కప్‌లో

# ఇండియా - పాక్ మ్యాచ్‌కు గ్రీన్ సిగ్నల్?




టీ20 వరల్డ్‌కప్‌లో భారత్– పాకిస్థాన్ మధ్య మ్యాచ్ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈమేరకు ఐసీసీ డిప్యూటీ ఛైర్మన్ ఇమ్రాన్ ఖవాజా రంగంలోకి దిగి పాకిస్థాన్, బంగ్లాదేశ్ బోర్డుల ఛైర్మన్లతో చర్చలు జరిపారు. దీంతో ప్రపంచకప్‌లో చిరకాల ప్రత్యర్థుల మధ్య పోరు ఉండే అవకాశాలు మెరుగయ్యాయని పాక్ మీడియా కథనాలు పేర్కొంది. దీనిపై సోమవారమే అధికారిక ప్రకటన వచ్చే ఛాన్స్ ఉంది. ఐసీసీ డిప్యూటీ ఛైర్మన్ ఖవాజా ఆదివారం పాకిస్థాన్ చేరుకున్నారు. లాహోర్ వేదికగా తాజాగా పీసీబీ ఛైర్మన్ నక్వీ, బీసీబీ ప్రెసిడెంట్ అమినుల్ ఇస్లామ్‌తో ఖవాజా కీలక చర్చలు జరిపారు. ఈ చర్చల అనంతరం పరస్పర సంప్రదింపుల ద్వారా 24 గంటల్లోనే ఈ వివాదానికి ముగింపు పడుతుంది అని పాకిస్థాన్ మీడియా నివేదించింది. దీంతో ఇండోపాక్ మ్యాచ్‌కు మార్గం సుగమమైందని వార్తలు వస్తున్నాయి.

**షెహబాజ్‌ను కలువనున్న నక్వీ!**

కాగా, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను సోమవారం పీసీబీ ఛైర్మన్ నక్వీ కలువనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితులను ఆయను వివరించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే భారత్‌తో మ్యాచ్ ఆడాలని పీసీబీ భావిస్తుందని ఆయనకు నక్వీ చెప్పనున్నారట. ఆ తర్వాత దీనిపై తుది ప్రకటన వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే అంతకుముందు భారత్‌తో తాము మ్యాచ్ ఆడాలంటే మూడు కండీషన్లను ఐసీసీ ముందుకు పీసీబీ తీసుకొచ్చినట్లు వార్తలు వచ్చాయి. తమ షరతులు ఐసీసీ అంగీకరించాలని డిమాండ్ చేస్తుందని తెలిసింది. మరి ఆ మూడు కండీషన్లు ఏంటంటే?

**బంగ్లాదేశ్‌కు పరిహారం పెంచడం**

ఐసీసీ నుంచి అధిక ఆర్థిక వాటాను బంగ్లాదేశ్ కోరుతోంది. మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి, ఆటగాళ్ల ప్రతిభను ప్రోత్సహించడం, జాతీయ జట్టు పోటీ ప్రమాణాలను పెంచడానికి ఇది ఈ ఫండింగ్ అవసరమని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు పేర్కొంది.

**పార్టిసిపేషన్ ఫీజు చెల్లించడం**

పలు కారణాల వల్ల బంగ్లాదేశ్ టోర్నీ నుంచి ఇప్పటికే తప్పుకుంది. దీంతో ఐసీసీ నుంచి పార్టిసిపేషన్ కింద రావాల్సిన ఫీజు బీసీబీకి అందదు. అయితే టోర్నీ నుంచి నిష్క్రమించినప్పటికీ, పార్టిసిపేషన్ ఫీజును మంజూరు చేయాలని బీసీబీ కోరుతోంది. టోర్నమెంట్‌లో ప్రదర్శనతో సంబంధం లేకుండా బలమైన జట్టు తయారు చేసుకోవడం కోసం బోర్డులు భారీగా ఖర్చు చేస్తాయని, అందుకే ప్రాథమికంగా ఆర్థిక భద్రతకు తాము అర్హులమేనని బంగ్లా చెబుతోంది.

**ఈవెంట్‌కు తేతిథ్య హక్కులు :** బంగ్లాదేశ్ తన క్రికెట్ ఆర్థిక వ్యవస్థను పెంచుకునేందుకు రాబోయే ఐసీసీ టోర్నమెంట్‌కు ఆతిథ్య హక్కులు ఇవ్వాలని అడుగుతోంది. ఇంటర్నేషనల్ లెవెల్‌లో క్రికెట్ ఈవెంట్‌ను హోస్ట్ చేసేందుకు తమ దేశంలో మౌలిక సౌకర్యాలు, అభిమానుల మద్దతు ఉందని బోర్డు విశ్వసిస్తోంది.

# ఇటలీపై స్కాట్లాండ్ ఘన విజయం

**భారీ తేడాతో ఇటలీపై స్కాట్లాండ్ గ్రాండ్ విక్టరీ - ఆడిన రెండో మ్యాచ్‌లోనే అరుదైన ఘనత**

టీ20 వరల్డ్‌కప్‌లో అనూహ్యంగా అవకాశం దక్కించుకున్న పసికూన స్కాట్లాండ్ చరిత్ర సృష్టించింది. సోమవారం ఇటలీతో జరిగిన మ్యాచ్‌లో స్కాట్లాండ్ 207 పరుగులు చేసింది. దీంతో టీ20 వరల్డ్‌కప్ చరిత్రలో అరుదైన ఘనత సాధించింది. అదీనూ తాము ఈ టోర్నీలో ఆడిన రెండో మ్యాచ్‌లోనే ఈ రికార్డు కొట్టడం విశేషం.

**మరి తే రికార్డ్ ఏంటంటే?**

ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ బ్యాటర్లు ధనాధన్ ఇన్నింగ్స్తో రెచ్చిపోయారు. ఓపెనర్ జార్జ్ మున్సీ (84 పరుగులు), బ్రెండన్ మెక్‌ముల్లెన్ (41 పరుగులు, 18 బంతుల్లోనే), మైకెల్ లీస్క్ (22 పరుగులు, 5 బంతుల్లోనే) రఫ్ఫాడించారు. మిచెల్ జోన్స్ (37 పరుగులు) రాణించాడు. స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. దీంతో టీ20 వరల్డ్‌కప్‌లో 200+ పరుగులు చేసిన తొలి అసోసియేట్ టీమ్ (టెస్టు హోదా లేని జట్టు)గా రికార్డు సృష్టించింది. ఈ క్రమంలోనే యూఎస్ఏ (197–3) రికార్డ్‌ను బ్రేక్ చేసింది. 2024లో కెనడాపై యూఎస్ఏ 197–3 స్కోర్ చేసింది. ఈ మ్యాచ్‌కు ముందు ఇదే టీ20 వరల్డ్‌కప్‌లో అసోసియేట్ టీమ్ చేసిన అత్యధిక స్కోర్‌గా ఉంది. తాజాగా ఆ రికార్డ్‌ను స్కాట్లాండ్ బ్రేక్ చేసింది.

ఇక మ్యాచ్ విషయానికొస్తే, స్కాట్లాండ్ 73 పరుగుల భారీ తేడాతో నెగ్గి ఈ టోర్నీలో బోణీ కొట్టింది. 208 పరుగుల ఛేదనలో ఇటలీ 16.4 ఓవర్లలో 134 పరుగులు చేసింది. ఛేదనలో తొలి బంతికే ఓపెనర్ జస్టిన్ మోస్కా (0) లీస్క్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. బెన్ మానేటి (52 పరుగులు) హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. హర్రీ మానేటి (37 పరుగులు), జేజే సమ్స్ (22 పరుగులు) రాణించినా మాత్రమే రాణించారు.

అయితే 12 ఓవర్లు ముగిసేసరికి ఇటలీ 114–3తో పటిష్ఠంగానే నిలిచింది. కానీ, ఆ తర్వాతే అసలు ఆట మొదలైంది. స్కాట్లాండ్ బౌలర్లు పట్టుబిగించి వరుసగా వికెట్లు కూల్చారు. వరుసగా 14 ఓవర్లో ఒకటి, 15వ ఓవర్లో రెండు, 16 ఓవర్లో ఒకటి, 17వ ఓవర్లో రెండు వికెట్లు పడ్డాయి. అంటే చివరి 7 వికెట్లను ఇటలీ జట్టు కేవలం 21 పరుగుల వ్యవధిలో కోల్పోయింది. దీంతో స్కాట్లాండ్ భారీ విజయం ఖాతాలో వేసుకుంది. మైకెల్ లీస్క్ 4, మార్క్ వాట్ 2, బ్రాడ్, బ్రాడ్ వీల్, డావిసన్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. అటు బ్యాటు, ఇటు బంతితో రాణించిన మైకెల్ లీస్క్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.




**20 ప్రపంచ కప్‌లలో అసోసియేట్ జట్టు సాధించిన అతిపెద్ద విజయం (పరుగుల పరంగా)**

80 పరుగులు – నేపాల్ వర్సెస్ హాంకాంగ్– చిట్టగాంగ్, 2014
73 పరుగులు – స్కాట్లాండ్ వర్సెస్ ఇటలీ– కోల్‌కతా, 2026
59 పరుగులు – ఆఫ్ఘనిస్తాన్ వర్సెస్ జింబాబ్వే– నాగ్‌పూర్, 2016
55 పరుగులు – నమీబియా వర్సెస్ శ్రీలంక– గీలాంగ్, 2022

**టీ20 ప్రపంచ కప్‌లలో అసోసియేట్ జట్లు చేసిన అత్యధిక స్కోర్లు**

207/4 – స్కాట్లాండ్ వర్సెస్ ఇటలీ – కోల్‌కతా, 2026 (తొలి ఇన్నింగ్స్)
197/3 – యూఎస్ఏ వర్సెస్ కెనడా – డల్లాస్, 2024 (రెండో ఇన్నింగ్స్)
194/5 – కెనడా వర్సెస్ యూఎస్ఏ – డల్లాస్, 2024 (తొలి ఇన్నింగ్స్)
193/4 – నెదర్లాండ్స్ వర్సెస్ ఐర్లాండ్ – సిల్హెట్, 2014 (రెండో ఇన్నింగ్స్)
189/4 – ఐర్లాండ్ వర్సెస్ నెదర్లాండ్స్ – సిల్హెట్, 2014 (తొలి ఇన్నింగ్స్)

#### ఒమన్‌పై జింబాబ్వే

# 8 వికెట్ల ఘన విజయం!







టీ20 వరల్డ్ కప్ 2026లో భాగంగా శ్రీలంకలోని కొలంబో వేదికగా సోమవారం జరిగిన జింబాబ్వేఒమన్ మ్యాచ్‌లో జింబాబ్వే జట్టు అద్భుత ప్రదర్శనతో ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. బౌలింగ్‌లో కట్టుదిట్టమైన ప్రదర్శన, బ్యాటింగ్‌లో ధాటైన ఆటతో ప్రత్యర్థిని చిత్తుగా ఓడించి కీలక పాయింట్లు దక్కించుకుంది.

**టాప్ తేర్డర్ బ్యాటర్లు పెద్దగా రాణించలేక**

టాస్ గెలిచిన జింబాబ్వే కెప్టెన్ ముందుగా బౌలింగ్ ఎంచుకోవడంతో ఒమన్ జట్టు తొలుత బ్యాటింగ్‌కు దిగింది. అయితే ప్రారంభం నుంచే జింబాబ్వే బౌలర్లు ఒత్తిడి పెంచడంతో ఒమన్ బ్యాటింగ్ పూర్తిగా కుదేలైంది. పవర్‌ప్లేలోనే వికెట్లు వరుసగా పడిపోవడంతో స్కోరు బోర్డు నెమ్మదించింది. టాప్ ఆర్డర్ బ్యాటర్లు పెద్దగా రాణించలేక సింగిల్ డిజిట్ స్కోర్లకే వెనుదిరగడంతో జట్టు కష్టాల్లో పడింది. వారు తప్ప మిగతా అంతా ఫెయిల్ అమీర్ ఖలీమ్ (5), జతీందర్ సింగ్ (5), హమ్మద్ మీర్జా (0), కరణ్ సోనావాలే (0), వసీమ్ అలీ (3) వరుసగా ఔటవడంతో ఒమన్ 30 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో వినాయక్ శుక్లా మాత్రం ఓ వైపు నిలబడి జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. అతడు 28 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. సుఫ్యాన్ మెహమూద్ 25 పరుగులు, నదీమ్ ఖాన్ 20 పరుగులు చేయడంతో కొంతమేర స్కోరు పెరిగింది. వినాయక్ శుక్లా సుఫ్యాన్ మెహమూద్ జంట ఆరో వికెట్‌కు విలువైన భాగస్వామ్యం నెలకొల్పినా, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. దీంతో ఒమన్ జట్టు 19.5 ఓవర్లలో 103 పరుగులకే ఆలౌటైంది.

**జింబాబ్వే తీరంభం నుంచే దూకుడు**

జింబాబ్వే బౌలింగ్ విభాగంలో రిచర్డ్ నగరవ, బ్లెస్సింగ్ ముజరబానీ, బ్రాడ్ ఎవాన్స్ అద్భుతంగా బౌలింగ్ చేసి తలో మూడు వికెట్లు పడగొట్టారు. సికందర్ రజా ఒక వికెట్ సాధించాడు. కట్టుదిట్టమైన లైన్ అండ్ లెంగ్త్‌తో ఒమన్ బ్యాటర్లను పూర్తిగా అదుపులో ఉంచారు. 104 పరుగుల స్వల్ప లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే ఆరంభం నుంచే దూకుడు ప్రదర్శించింది. ఓపెనర్లు వేగంగా పరుగులు రాబట్టి ఒమన్ బౌలర్లపై ఒత్తిడి తెచ్చారు. తక్కువ లక్ష్యం కావడంతో ఎలాంటి రిస్క్ లేకుండా ప్లాన్ ప్రకారం బ్యాటింగ్ చేశారు.

**వేగవంతమైన ఛేజ్‌తో నెట్ రన్‌రేట్ కూడా**

బ్రియాన్ బెన్నెట్ చక్కటి టైమింగ్‌తో షాట్లు ఆడుతూ స్కోరు వేగాన్ని పెంచాడు. అతడు 48 పరుగులతో నాటౌట్‌గా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చాడు. మరోవైపు బ్రెండన్ టేలర్ 31 పరుగులతో మంచి సహకారం అందించాడు. మధ్యలో రెండు వికెట్లు కోల్పోయినా మ్యాచ్‌పై ఎక్కడా ఒత్తిడి కనిపించలేదు. కేవలం 13.3 ఓవర్లలోనే 2 వికెట్ల నష్టానికి 106 పరుగులు చేసి జింబాబ్వే విజయం సాధించింది. వేగవంతమైన ఛేజ్‌తో నెట్ రన్ రేట్ కూడా మెరుగుపరుచుకుంది.

**అన్నింటా సత్తా చాటి!**

మొత్తంగా ఈ మ్యాచ్‌లో జింబాబ్వే అన్ని విభాగాల్లో ఆధిపత్యం చాటింది. బౌలర్లు కట్టుదిట్టంగా ఆడి ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే పరిమితం చేయగా, బ్యాటర్లు ఎలాంటి తడబాటు లేకుండా లక్ష్యాన్ని ఛేదించారు. ఈ విజయంతో టోర్నీలో జింబాబ్వే హోప్స్ మరింత పెరిగాయి. మరోవైపు ఒమన్ జట్టు బ్యాటింగ్ వైఫల్యం కారణంగా నిరాశలో మిగిలింది. తదుపరి మ్యాచ్‌లలో ఒమన్ పుంజుకోవాల్సిన అవసరం ఉండగా, ఇదే జోరును కొనసాగించాలని జింబాబ్వే లక్ష్యంగా పెట్టుకుంది.

#### 44 ఏళ్ల కలీమ్

## వరల్డ్ కప్ రికార్డు!




టీ20 ప్రపంచకప్ చరిత్రలో సరికొత్త అధ్యాయం లిఖించబడింది. ఒమన్ ఆటగాడు ఆమిర్ కలీమ్ 44 ఏళ్ల 81 రోజుల వయసులో పొట్టి ప్రపంచకప్ మ్యాచ్ ఆడి, టోర్నీ చరిత్రలో అత్యధిక వయసు కలిగిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. ఒమన్ ఇవాళ (ఫిబ్రవరి 9) కొలంబో వేదికగా జింబాబ్వేతో తలపడుతుం ది. ఈ మ్యాచ్‌లో బరిలోకి దిగడంతో కలీమ్ ఈ ఘనత సాధించాడు. గతంలో ఈ రికార్డు హాంగ్‌కాంగ్‌కు చెందిన ర్యాన్ క్యాంప్‌బెల్ పేరిట ఉండేది. క్యాంప్‌బెల్ 2016 ప్రపంచకప్‌లో 44 ఏళ్ల 30 రోజుల వయసులో బరిలోకి దిగాడు. ప్రస్తుత వరల్డ్‌కప్‌లో 40లు దాటిన వారు చాలామంది ఉన్నారు. ఒమన్‌కే చెందిన మొహమ్మద్ నదీమ్ 43 వయసులో ప్రస్తుత ప్రపంచకప్‌లో పాల్గొంటున్నాడు. ఇటలీ కెప్టెన్ వేన్ మ్యాడ్‌సన్ 42, ఆఫ్ఘనిస్తాన్ ఆల్‌రౌండర్ మొహమ్మద్ నబీ, నెదర్లాండ్స్ ఆటగాడు వాన్‌డర్ మెర్వ్ 41 ఏళ్ల వయసులో ప్రస్తుత ప్రపంచకప్ బరిలో ఉన్నారు. కలీమ్ విషయానికొస్తే.. ఇతను పాకిస్తాన్‌లోని కరాచీలో జన్మించి క్రికెట్ కెరీర్ కోసం ఒమన్‌కు వలస వెళ్లాడు. ఈ జట్టు తరపున అతను 2010లో అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకు అతను 15 వన్డేలు, 54 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఎడమ చేతి వాటం స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ అయిన కలీమ్.. ఫిబ్రవరి 3న శ్రీలంక–ఏతో జరిగిన ప్రపంచకప్ వార్మప్ మ్యాచ్‌లో అద్భుతంగా రాణించాడు. ఆ మ్యాచ్‌లో అతను 47 బంతుల్లో 80 పరుగులు చేసి, తన జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ప్రస్తుతం జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో కలీమ్ (5) తేలిపోయాడు. అతనితో పాటు జట్టు మొత్తం విఫలం కావడంతో తొలుత బ్యాటింగ్ చేసిన ఒమన్ 19.5 ఓవర్లలో 103 పరుగులకే కుప్పకూలింది. ఒమన్ ఇన్నింగ్స్‌లో కేవలం ముగ్గురే రెండంకెల స్కోర్లు చేశారు. సుఫ్యాన్ మెహమూద్ 25, వినాయక్ శుక్లా 28, నదీద్ ఖాన్ 20 పరుగులు చేయడంతో ఒమన్ అతికష్టం మీద 100 పరుగుల మార్కును తాకింది. జింబాబ్వే బౌలర్లలో రిచర్డ్ నగరవ (4–1–17–3), బ్లెస్సింగ్ ముజరబానీ (4–1–16–3), బ్రాడ్ ఈవాన్స్ (3.5–0–18–3), సికందర్ రజా (4–0–17–1) అద్భుతంగా బౌలింగ్ చేశారు. వీరి ధాటికి ఒమన్ జట్టు విలవిలలాడింది. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనలో జింబాబ్వే గెలుపు దిశగా సాగుతోంది. 7.3 ఓవర్ల అనంతరం ఆ జట్టు 2 వికెట్ల నష్టానికి 53 పరుగులు చేసి, లక్ష్యానికి 75 పరుగుల దూరంలో మాత్రమే ఉంది.

సూర్య www.suryaa.com సినిమా

## ఫిబ్రవరి 11న స్వయంభు టీజర్

పాన్-ఇండియా బ్లాక్‌బస్టర్ కార్తికేయ 2తో దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందిన నిఖిల్, ఇప్పుడు తన ప్రతిష్టాత్మక 20వ చిత్రం స్వయంభుతో ప్రేక్షకులను అలరించబోతున్నారు. భారీ స్థాయిలో నిర్మించబడిన ఈ హిస్టారికల్ యాక్షన్ ఎపిక్ కి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహించారు. సంయుక్త, నభా నటేష్ హీరోయిన్స్. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్ పై



భువన్, శ్రీకర్ నిర్మిం చారు. ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. టాప్ క్లాస్ నిర్మాణ విలువలు, పవర్ ఫుల్ పాన్-ఇం డియా విజన్‌తో వస్తున్న స్వయంభు నిఖిల్ అత్యంత ప్రతిష్టాత్మక వెం చర్లలో ఒకటిగా నిలు స్తుంది. తాజాగా మేకర్స్ బిగ్ అప్డేట్ ఇచ్చారు. ఎంతగానో ఎదురు చూ స్తున్న స్వయంభు టీజర్ ఫిబ్రవరి 11న రిలీజ్ కానుంది. టీజర్ అనౌ న్స్మెంట్ పోస్టర్ లో నిఖిల్ యాక్షన్ లుక్ అదిరిపో యింది. ఇప్పటివరకు రిలీజ్ చేసిన ప్రమోషన్ కంటెంట్ అద్భుతమైన రెస్పాన్స్ తో సినిమా మీద భారీ అంచనాలను పెం చింది. స్వయంభు నిఖిల్ కెరియర్‌లో హైయెస్ట్ బడ్జెట్ సినిమా. కార్తికేయ 2 తర్వాత పాన్ ఇండియా స్థాయిలో హ్యూజ్ బజ్ వున్న సినిమా. ఇందులో తన పాత్ర కోసం నిఖిల్ పూర్తిగా ఫిజికల్ ట్రాన్స్ ఫర్మేషన్ అవ్వడంతో పాటు ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు.

## ఫృథ్వీకి షాకిచ్చిన మహేష్, ప్రియాంక

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా టాలీవుడ్ జక్కన్న రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న వారణాసి సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు మెల్ల మెల్లగా జరుగుతున్నాయి. ఒక వైపు సినిమాకు సంబంధించిన మేకింగ్ జరుగుతూ ఉండగా, మరో వైపు ప్రమోషన్, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ సైతం నడుస్తోంది. ఇటీవల ప్రముఖ స్క్రీన్ రాంట్ ప్లస్ అనే మీడియా సంస్థకు వారణాసి టీం ఇచ్చిన ఇంటర్వ్యూ వైరల్ అయింది. రాజమౌళితో పాటు మహేష్ బాబు, ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఆ ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను షేర్ చేసుకున్నారు. సినిమాకు సంబంధించిన విషయాలు మాత్రమే కాకుండా పలు ఆసక్తికర విషయాలను ఈ ఇంటర్వ్యూలో షేర్ చేసుకోవడం ద్వారా ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఆ ఇంటర్వ్యూ గురించి ప్రముఖుల నుంచి అన్ని వర్గాల వారు చర్చిం చుకుంటున్నారు. కలరి విద్యపై మహేష్ బాబుకు పట్టు..ముఖ్యంగా ఈ ఇంటర్వ్యూలో మహేష్‌బాబు కేరళ గురించి మాట్లాడుతూ తనకు కలరి విద్య పై ఉన్న పట్టు గురించి చెప్పుకొచ్చాడు. అంతే కాకుండా కేరళలో అత్యధికంగా ఉండే కలరి విద్య ను నేర్చుకోవడం వల్ల తాను పలు ప్రయోజనాలు పొందినట్లుగా కూడా చెప్పుకొచ్చాడు. కలరి అనేది బాడీ ని చాలా ఫిట్ గా ఉంచడంతో పాటు, శరీరం లోని పలు పార్ట్ స్ట్రాంగ్‌గా మారుతాయని, అలాగే పలు రకాల అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండే వీలు ఉంటుందని అన్నట్లుగా చెప్పుకొచ్చారు. ఒక సినిమా కోసం తాను కలరి విద్య ను ఆరు నెలల పాటు నేర్చుకున్నట్లుగా మహేష్ బాబు చెప్పిన సమయంలో పక్కనే ఉన్న పృథ్వీ రాజ్ సుకు మారన్ షాక్ అయ్యాడు. మహేష్‌బాబుకి కలరి విద్య పై ఉన్న పట్టు గురించి తెలిసి పృథ్వీరాజ్ సుకు మారన్‌తో పాటు అక్కడ ఉన్న వారు అంతా కూడా ఆశ్చర్యపోయారు. ఆయన అంత ఫిట్ గా ఉండ టంకు కలరి ఒక కారణం అన్నట్లుగా చర్చ జరుగుతోంది. ప్రియాంక చోప్రా అమ్మమ్మ కేరళ... ఇక ప్రియాంక చోప్రా సైతం ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను చర్చించింది. ముఖ్యంగా తన అమ్మమ్మ కేరళకు చెందినట్లుగా పేర్కొంది. తద్వార తనకూ కేరళతో సంబంధం ఉందని, కేరళ లో ఉండే కలరి విద్య గురించి తనకు కూడా మంచి అవగాహణ ఉన్నట్లుగా ప్రియాంక చోప్రా వెల్లడిం చింది. తన అమ్మమ్మ కేరళకు చెందిన వ్యక్తి అని చెప్పడంతో పక్కన ఉన్న పృథ్వీ రాజ్ సుకుమారన్ షాక్ అయ్యి చూస్తూ ఉండి పోయాడు. అవునా అన్నట్లుగా షాకింగ్ గా ప్రశ్నించాడు. మొత్తానికి సినిమా యూనిట్ మొత్తం తనకు కేరళ తో ఉన్న అనుబంధం గురించి, అక్కడ ప్రత్యేకతల గురించి ఇంటర్వ్యూలో చక్కగా చెప్పడంతో ప్రస్తుతం ఆ వీడియో బైట్స్ సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. ముఖ్యంగా కేరళకు చెందిన సినీ ప్రేమికులు, రాజమౌళి, మహేష్ బాబు, పీసీ అభి మానులు వీడియోలను తెగ షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు.



## ఉర్రూతలూగించేలా 'ఫంకీ' మాస్ గీతం 'యమ యమ్మ'

మాస్ కా దాస్ విశ్వక్ సేన్, దర్శకుడు కె.వి. అనుదీప్ కలయికలో వస్తున్న 'ఫంకీ' చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, 'ధీరే ధీరే', 'రట్టాటటావ్' పాటలకు అద్భుతమైన స్పందన లభిం చింది. తాజాగా ఈ చిత్రం నుంచి మూడవ గీతం 'యమ యమ్మ' విడుదలైంది. తిరుపతిలో ఈ గీతావిష్కరణ వేడుక ఘనంగా జరిగింది.



శ్రోతలను ఉర్రూతలూగించేలా భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన ఈ మాస్ గీతం, విన్న వెంటనే ఆకట్టుకునేలా ఉంది. అందరూ కాలు కదిపేలా భీమ్స్ అందించిన ఉత్సాహభరిత సంగీతం, ఈ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. దేవ్ పవార్ అందించిన సాహిత్యం, మాస్ పాటకు తగ్గట్టుగా మళ్ళీ మళ్ళీ పాడుకునేలా ఉంది. గాయని రోహిణి సోరట్ తో కలిసి సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో ఈ పాటను ఆలపించడం విశేషం. తమ ఉత్సాహభరితమైన గాత్రంతో పాటను మరో స్థాయికి తీసుకె ళ్లారు. నాయకానాయికలు విశ్వక్ సేన్, కయాదు లోహర్ పై చిత్రీకరించిన ఈ పాట.. అదిరిపోయే మాస్ బీట్ లు, ఆట సందీప్ మాస్టర్ అద్భుతమైన నృత్యరీతులతో మాస్ పాటల అభిమానులకు విందు భోజనంలా మారింది. గీతావిష్కరణ కార్యక్రమంలో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. ఒక మంచి సినిమా అందించాలనే ఉద్దేశంతోనే సంవత్సరం విరామం తీసుకొని ఫంకీ సినిమా చేశాను. ఈ చిత్రం మీ అందరినీ మెప్పిస్తుంది. ఇదొక క్లీన్ ఎంటర్టైనర్. మీ కుటుంబంతో కలిసి థియేటర్ కి రండి. రెండు గంటల పది నిమిషాల పాటు అన్నీ మర్చిపోయి కడుపుబ్బా నవ్వుకుంటారు. ఫిబ్రవరి 13న థియేటర్లలో కలుద్దాం. మిమ్మల్ని ఈ సినిమా అసలు నిరాశపరచదు అన్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతానికి శ్రోతలలో ఉండే ఆదరణ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరంలేదు.

## క్లైమాక్స్ షూటింగ్‌లో ఆకాశంలో ఒక తార

వరుస బ్లాక్‌బస్టర్‌లు, పాన్-ఇండియా స్టార్‌డమ్‌తో దూసుకుపోతున్న వెర్సటైల్ హీరో దుల్కర్ సల్మాన్, ఇప్పుడు మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ ఆకాశంలో ఒక తారతో అలరించబోతున్నారు. విలక్షణ కథలతో ఆకట్టుకునే పవన్ సాదినేని ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా సమర్పణలో, ఈ చిత్రాన్ని సందీప్ గున్నం, రమ్య గున్నం నిర్మిస్తున్నారు. దుల్కర్ సరసన కొత్త హీరోయిన్ సాత్విక వీర వల్లి కథానాయికగా నటిస్తోంది. ఇంతకు ముందు విడుదలైన ప్రోమోలు సినిమాపై అంచనాలను పెంచాయి. ఈ సినిమా క్లైమాక్స్ షూటింగు రేప ట్నుంచి రాజమండ్రిలో ప్రారంభం కానుంది. హీరో హీరోయిన్ పై క్లైమా క్స్ షూట్ చేయబోతు న్నారు. డైరెక్టర్ పవన్ సాదినేని ఈ సినిమా కోసం అద్భుతమైన స్క్రిప్ట్ ని రెడీ చేశారు. బలమైన కథ, పర్ఫార్మెన్స్‌లు ఉన్న క్రేజీ ప్రాజెక్టు ఇది. శృతి హాసన్ ఈ చిత్రంలో ఒక కీలక పాత్ర చేస్తున్నారు. ఆమె ఫస్ట్ లుక్‌కి అద్భు తమైన రెస్పాన్స్ వచ్చింది.



## 'నేను బరిలోకి కొత్తగా వచ్చాను.. ఆటకు కాదు'

హేమంత్ కుమార్, అయానా, గోపిక సురేష్ ప్రధాన పాత్రల్లో విజయ్ ఎన్ తెరకెక్కిం చిన చిత్రం 'ఆల్ఫా'. ఉప శీర్షిక మెన్ లవ్ వెంజన్స్. ఈ సినిమాని హేమంత్ కుమార్, ఆనంద్ కుమార్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 20న రిలీజ్ చేయబోతో



న్నారు. ఈ మూవీని తెలుగులో రవిశంకర్, మంజునాథ్ డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. ఈ క్రమంలో ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకుడు సముద్ర ముఖ్య అతిథిగా విచ్చే శారు. 'అంతా ఆ దేవుడి అనుగ్రహంతో జరుగు తుంది అంటే.. మరి ఆ రాక్షసులు' అనే డైలాగ్‌తో ట్రైలర్‌ను ఓపెన్ చేశారు. ఇక వెంటవెంటనే చూపించిన యాక్షన్ సీక్వెన్స్, రౌడీ గ్యాంగ్, మాఫియా సీన్లు అన్నీ అదిరిపోయాయి. 'నేను బరిలోకి కొత్తగా వచ్చాను.. ఆటకు కాదు' అనే హీరో డైలాగ్ మాసీగా ఉంది. మధ్యలో హీరో, హీరోయిన్ ట్రాక్.. రొమాంటిక్ సీన్లు కూడా ఆకట్టు కునేలా ఉన్నాయి. 'నాకు పాస్ట్, ప్రజెంట్, ఫ్యూచర్ అంతా మా నాన్నే' అనే డైలాగ్‌తో ఇందులో ఫాదర్ సెంటిమెంట్, ఫ్యామిలీ ఎమోషన్స్ ఎలా ఉండబో తోన్నాయో చెప్పేశారు. ఇక చివర్లో షర్ట్ లెస్ సీన్, సిక్స్ ప్యాక్ చూపించిన తీరు మాస్ ఆడియెన్స్‌కి నచ్చేలా ఉన్నాయి. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టు కునేలా అన్ని రకాల అంశాలను జోడించి ఈ మూవీని తీసినట్టుగా ట్రైలర్ చెబుతోంది. ట్రైలర్ రిలీజ్ చేసిన అనంతరం ఈ కార్యక్రమంలో... హీరో హేమంత్ కుమార్ మాట్లాడుతూ... 'నాకు తెలుగు సినిమాలంటే చాలా ఇష్టం.

## ది ప్యారడైజ్ నెవర్-బిఫోర్-సీన్ 'ఆయా షేర్'

నేచురల్ స్టార్ నాని ప్రతిష్టాత్మక చిత్రం ది ప్యారడైజ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా, షూటింగ్ ఫ్లోర్ నుంచి తాజా అప్‌డేట్‌తో భారీ హైప్‌ను సృష్టిస్తోంది. వందలాది మంది డ్యాన్సర్స్ కూడిన భారీ సెట్‌లో నాని బ్లాస్టింగ్ ఇంట్రో సాంగ్ ఆయా షేర్ షూటింగ్‌ని టీం ప్రారం భించింది. రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ గ్రిట్, హై-అడ్రినలిన్ వైబ్‌లతో నిండిన ఎలక్ట్రిఫైయింగ్ మాస్ బ్యాంగర్ అందించారు. రా ఎనర్జీతో నాని డ్యాన్స్ స్టైల్‌కు ఇది పర్ఫెక్ట్ సాంగ్. విజయ్ జన నాయగన్‌కు పని చేసిన కొరియోగ్రాఫర్ సుధన్ మాస్టర్, షార్ప్ మూవ్స్, పవర్‌ఫుల్ ఫార్మేషన్స్‌తో ఈ పాటను గూస్‌బంప్స్ కలి గించే విజువల్ స్పెక్టకిల్‌గా మలుస్తున్నారు. నాని ట్రేడ్‌మార్క్ మాడ్ నెస్, ఎనర్జిటిక్ డ్యాన్స్ మూవ్స్‌తో ఈ పాట అద్భుతంగా వుంటుంది.



## గాయపడ్డ సింహంకు ఆడియన్స్ ఫిదా అవుతారు

డిఫరెంట్ ఎంటర్‌టైనర్స్‌తో అలరిస్తున్న తరుణ్ భాస్కర్, రైటర్-డైరెక్టర్ కశ్యప్ శ్రీనివాస్‌తో కలిసి మరో యూనిక్ మూవీతో రావో తున్నారు. గాయపడ్డ సింహం అనే టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ



చిత్రాన్ని సప్తస్వ మీడియా వర్క్స్, పిఓవి స్టోరీస్, జీ స్టూడియోస్ బ్యానర్లపై కళ్యాణ చక్రవర్తి మంథిన, భాను కిరణ్ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేష్ బన్సల్ నిర్మించారు. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ నటిస్తున్న ఆకాశంలో ఒక తార చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న పవన్ సాదినేని ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఆసక్తికర మైన టైటిల్ పోస్టర్‌తో బజ్‌ను సృష్టించిన ఈ టీం, ఇప్పుడు ఫన్ ఫిల్డ్ ట్రైజర్‌ను విడుదల చేశారు. చిన్నప్పటి నుండి అమెరికాకు వెళ్లాలని కలలు కనే ఒక యువకుడి కథ ఇది. అతని కోరిక చివరికి నెరవేరు తుంది, ఎన్నో ఆశలతో అమెరికాకు వెళ్తాడు. కానీ అతని ఆనందం ఎక్కువ కాలం నిలవదు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అకస్మాత్తుగా అమెరికా చరిత్రలోనే అతిపెద్ద డిపోర్టేషన్ ఆపరేషన్‌ను ప్రకటిస్తాడు.

## ప్రతి సంవత్సరం ఒక మంచి పని

అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ () ఆధ్వర్యంలో, రెండు తెలుగు రాష్ట్రాల కమిటీ సభ్యులతో హైదరాబాద్‌లో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశం దాదాపు 45 గంటల పాటు కొనసాగింది. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శివ శంకర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అంజి యాదవ్ అధ్యక్షత



వహించారు. రాబోయే రోజుల్లో రెండు రాష్ట్రాల్లో జిల్లా, మండల, టౌన్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడానికి సంబంధించి సన్నాహక ప్రణాళికలను ఈ సందర్భంగా ప్రారంభించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో, ఎంపికైన ప్రతినిధులకు వారి పాత్రలు, బాధ్యతలను స్పష్టంగా వివరించారు. ఫ్యాన్స్ అసోసియేషన్ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు స్టేట్ లెవల్ కమిటీతో పాటు డిస్ట్రిక్ట్, టౌన్ లెవల్ కమిటీల ఏర్పాటుపై విస్తృతంగా చర్చ జరిగింది. భవిష్యత్తులో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ కార్యక్రమాలను మరింత సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడంలో ఈ కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని అసోసియేషన్ నాయకులు తెలిపారు.

## 'విప్లవ వీరుడు' షూటింగ్ ప్రారంభం

భారత స్వాతంత్ర్య సంగ్రామంలో సామాన్యులే వీరులై పోరాడిన చరిత్రను తెరకెక్కిస్తున్న మూవీ 'విప్లవ వీరుడు'. ప్రముఖ నటి



ఇంద్రజ కీలక పాత్రలో జైశ్వర్- సోనాలి జంటగా ఎస్ నాగరాజ్ రావు దర్శకత్వంలో ఏవీ జయరాం నిర్మిస్తున్న ఈ సినిమా ఫిలింనగర్ దైవ సన్నిధానంలో పూజా కార్యక్రమాలతో షూటింగ్ ప్రారంభించు కుంది. ముహూర్తం షాట్‌కు ప్రముఖ రచయిత పరుచూరి గోపాల కృష్ణ ఇంద్రజపై క్లాప్ కొట్టి సినిమా షూటింగ్‌ను ప్రారంభించారు. ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్న ఇంద్రజ మాట్లాడుతూ... "స్వాతంత్ర కాలం నాటి కథను చాలా సహజంగా తెరకెక్కిస్తున్నారు. సామాన్య ప్రజలు కూడా స్వాతంత్ర పోరాటంలో ఎలా పాల్గొన్నారు అనే అంశాన్ని ఈ సినిమాలో చూపించబోతున్నాం. ఒక సామాన్యుడు విప్లవ వీరుడిగా మారి స్వతంత్ర ఉద్యమంలో వీరోచితంగా పోరాడే కథ ఇది. ఈ చిత్రంలో నేను రాణి భవానిదేవి పాత్రలో కనిపించబోతున్నాను అని అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044